ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం : fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
31-5-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 120, పేజీలు : 10+4 వెల : 6.50

హిమాచల్ సిజెగా జస్టిస్ రామచంద్రరావు
5లో
మణిపూర్ పరిస్థితిపై రాష్ట్రపతి జోక్యం కోరిన కాంగ్రెస్



## ఈదురు గాలులు..
# భారీ వర్షాలు

### రాష్ట్రంలోని పలు ప్రాంతాలు జలమయం
### విరిగిన చెట్లు, ఒరిగిన విద్యుత్ స్తంభాలు
### స్తంభించిన జనజీవనం

**విజయవాడ,మే30,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో మంగళవారం ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురిసాయి.దీంతో పలు ప్రాంతాలకు తీవ్ర నష్టం వాటిల్లింది.అత్యంత వేగంగా ఈదురు గాలులు వీయడంతో చెట్లు విరిగి పడ్డాయి,. విద్యుత్తు స్తంభాలు ఒరిగాయి. దాంతో విద్యుత్తు సరఫరాకు తీవ్ర అంతరాయం కలిగింది. బాపట్ల జిల్లాలో ఈదురుగాలులకు విద్యుత్తు సర ఫరా నిలిచిపోయింది.ఈ ≫2

# సంక్షేమమే సర్కార్ లక్ష్యం

## కుల, ప్రాంత, పార్టీ రహితంగా అభివృద్ధి
## ప్రజల సహకారంతో మరిన్ని కార్యక్రమాలు
## 95 శాతంపైగా హామీల అమలు పూర్తి: సిఎం జగన్



**విజయవాడ,మే30,ప్రభాతవార్తప్రతినిధి:** సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు నడుస్తోందని సిఎం వైఎస్ జగన్ స్పష్టం చేసారు రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంలోను. అంతకు ముందు ఎన్నికల ప్రణాళికలోను చేసిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేసామన్నారు. అందరికి మంచి జరగాలన్నదే తన లక్ష్యమన్నారు. ప్రతి ఒక్కరికి కచ్చితంగా సంక్షేమాన్ని అందిస్తామన్నారు.ఎన్ని సందర్భంలో ఇచ్చిన హామీలన్నింటిని దాదాపు పూర్తి చేసానన్నారు. మెనిఫెస్టోలో చెప్పకుండానే అనేక పథకాలను అమలు చేసామన్నారు. కులం, పార్టీ,ప్రాంతం చూడమన్నారు. గాంధీ కలలుగన్న స్థానిక పాలనను సచివాలయ వ్యవస్థ రూపంలో తెచ్చి ప్రభుత్వ సర్వీసులను ప్రజల గడప వద్దకు చేర్చి చరిత్ర సృష్టించామన్నారు.

సంక్షేమ పథకాలతో సహా ప్రభుత్వంతో ఏ పని అయినా అర్హత ఉన్న ఎవరైనా రైట్ రాయల్‌గా వెళ్ళి తమ పనిచేయమని కోరవచ్చున్నారు. వైకాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగు ఏళ్లు పూర్తయిన సందర్భంగా సిఎం జగన్ ట్విటరు వేదికగా చేసిన ట్వీట్‌లోను, సిఎంవో ద్వారా విడుదలైన ప్రకటనల్లో సిఎం జగన్ తన నాలుగేళ్ల పాలనకు ఎంతగానో సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో అఖండ మెజార్టీతో విజయం సాధించి, సంక్షేమ పాలన పూర్తి చేయడం వెనుక నిరంతరం మీ అండ ఉండటం సంతోషంగా ఉందన్నారు.మీరు చూపిన ప్రేమ,మీరు అందించిన ఆశీస్సులతో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి నాలుగేళ్లు అవుతోందన్నారు. మీరు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గడిచిన నాలుగేళ్లలో 95 శాతానికిపైగా హామీలు అమలు చేసామన్నారు. ఎన్నో మంచి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. రాబోయే రోజుల్లో మీకు మరింతగా సేవ చేస్తానన్నారు. మీ ప్రేమాభిమానాలు నాపై ఎప్పటికీ ఇలాగే ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు.మీకు సేవ చేసే భాగ్యాన్ని నాకు కల్పించినందుకు మరొక్కసారి అందరికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని ట్వీట్‌లో స్పష్టం చేసారు. ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి చేరేలా కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు.ఈ నాలుగేళ్లలో పజల ఖాతాల్లోకి నేరుగా రూ.రెండులక్షలకోట్లు వరకు ,పరోక్షంగా సుమారు రూ.1లక్షకోట్లు వరకు జమ చేసామన్నారు.రాష్ట్రంలోని 98శాతం ఇళ్ళకు ఏదో ఒక విధంగా ప్రభుత్వ పథకాలు అందాయని సిఎం జగన్ వివరించారు. ప్రజలకు ఏ కష్ట మెచ్చినా ప్రభుత్వం అండగా ఉంటుందన్న ≫2

మైసూరు వద్ద ఘోర ప్రమాదం...
# 9 మంది దుర్మరణం
### మృతులంతా సంగనకల్‌వాసులే..

**బళ్లారి, మే30, ప్రభాతవార్త ;** వారంతా ఒకే కుటుంబ సభ్యులు. చిన్న వ్యాపారం చేసుకొని జీవనం సాగించే మధ్య తరగతి మనుషులే.... పిల్లలకు స్కూళ్ల సెలవులు ఉన్నందున విహార యాత్రకు తాలూకాలోని సంగనకల్ నుంచి మైసూరుకు వెళ్లారు. తిరిగొస్తుండగా సోమవారం టి.నర్సీపుర వద్ద వారు ప్రయాణిస్తున్న ఇన్నోవా కారు ఎదురుగా వస్తున్న ఓ ప్రయివేట్ బస్సును ఢీకొనడంతో తొమ్మిది మంది దుర్మరణం చెందిన ఘటన జరిగింది. ఘటనా సమాచారం తెలియగానే సంగనకల్ గ్రామంలో మృతుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో పాటు స్థానిక ప్రజలు ఒక్కసారిగా చలించిపోయారు. కుటుంబ సభ్యుల ఆర్తనాదాలు మిన్నంటాయి. ప్రమాదంలో వారు ప్రయాణిస్తున్న ఇన్నోవా కారు చిధ్రం కాగా, ప్రయాణిస్తున్న మంజునాథ్(35), పూర్ణిమ(30), సందీప్(24), సుజాత(40), కొట్రేష్(45), గాయత్రీ(35), పిల్లలు శ్రేయ(03), పవన్(10), కార్తీక్(08) అక్కడికక్కడే మృతిచెందారు. ఈ ప్రమాదంతో ఘటనా స్థలంలోని రోడ్డు మార్గం రక్తసిక్తమయ్యింది. పోలీసులు హుటా హుటిన చేరుకొని పోలీసులు ≫2

# ఊర్లుగా జగనన్న కాలనీలు
## ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి
### గూడు లేని పేదలందరికి పక్కాగా గృహాలు: మంత్రి జోగి రమేష్



మంగళవారం తిరుపతిలో జరిగిన సమీక్షలో మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం నారాయణస్వామి

**తిరుపతిరూరల్, మే30 ప్రభాతవార్త:** రాష్ట్రంలో గూడు లేని పేదలందరికి పక్కా ఇళ్లు అందించే బృహత్తర కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహాన్‌రెడ్డి శ్రీకారం చుట్టారని ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్‌లు అన్నారు. నవరత్నాలు సంక్షేమ పథకాలు ద్వారా పేదలందరికి ఇళ్లు అందించి, మెరుగైన జీవితం అందించుటకు కృషి చేస్తున్నారన్నారు. మంగళవారం స్థానిక మహిళా విశ్వవిద్యాలయం ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో గృహ నిర్మాణ ప్రగతిపై గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, ఎండి లక్ష్మీషా, చిత్తూరు, తిరుపతి జిల్లాల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. జిల్లా మంత్రి, ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి అమలు చేస్తున్న గొప్ప కార్యక్రమం 'నవతర్నాలు-పేదలందరికి ఇళ్లు' కార్యక్రమమని తెలిపారు.

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎంతో మంచి కార్యక్రమం అని, ప్రజల ముంగిటకు ప్రజా ప్రతినిధులు, అధికారులు వెళ్లి, సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకోగలుగుతున్నామని తెలిపారు. గ్రామస్థాయి సచివాలయం ద్వారా పరిపాలన ఏర్పాటుతో మంచి సేవలు ప్రజలకు అందిస్తున్నామన్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నారని కొనియాడారు. గృహ నిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల పాలనాను దిగ్విజయంగా పూర్తి చేసి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహాన్‌రెడ్డి ఆదర్శ వంతంగా నిలిచారని పేర్కొన్నారు. ≫2



మంగళవారం జమ్మలమడుగు బహిరంగసభలో నారా లోకేష్

# భయం నా బయోడేటాలో లేదు
## సహకరిస్తే పాదయాత్ర.. అడ్డుకుంటే దండయాత్రే..
### జమ్మలమడుగు బహిరంగ సభలో నారా లోకేష్

**జమ్మలమడుగు, మే 30, ప్రభాతవార్త:** టిడిపి నాయకుల్ని, కార్యకర్తల్నివేధించారు, కొంతమందిని దారుణంగా చంపారు, ఇబ్బంది పెట్టిన వారు కడపలో ఉన్నా కంటోడియా పారిపోయినా వదిలిపెట్టను, పట్టుకొచ్చి లోపలేస్తా అని జమ్మలమడుగు బహిరంగ సభలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ధ్వజమెత్తారు. భయం నా బయోడేటాలో లేదని, సహకరిస్తే పాదయాత్ర లేకుంటే దండయాత్రే అని నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మలమడుగు నియోజకవర్గంలో పాదయాత్ర చేసినప్పుడు జగన్ అనేక హామీలు ఇచ్చాడు. గండికోట రిజర్వాయర్ బాధితులకు రూ.10లక్షలు పరిహారం ఇస్తామని హామీ ఇచ్చారు. మౌలిక వసతులు కల్పిస్తామని చెప్పి మోసం చేశారన్నారు. తెదేపా ప్రభుత్వం రాగానే పునరావాస కాలనీల్లో ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ పక్కాగా అమలు చేస్తాం, సిసి రోడ్లు, గుడి, బడి, తాగునీరు, కుటిర పరిశ్రమలు, పాడి పరిశ్రమలు ఇలా అన్ని వసతులు కల్పిస్తామన్నారు. జమ్మలమడుగులో పుట్టా, మా నాన్న ఇక్కడే డాక్టర్‌గా పని చేశారు. పులివెందులకు ధీటుగా జమ్మలమడుగు అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చిన సిఎం గుండు సున్నా చేశారన్నారు.

పులివెందులలో బస్‌స్టాండ్ కట్టలేని వాడు జమ్మలమడుగుని ఏం అభివృద్ధి చేస్తాడని విమర్శించారు. మేము అధికారంలోకి వచ్చినవెంటనే శనగ రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. క్వింటాకు రూ.6500 ఇచ్చి ప్రతి గింజా ≫2

# సిఎం జగన్‌తో జవహార్‌రెడ్డి భేటీ

**విజయవాడ, మే30,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం జగన్‌ను ఆయన మజిలీ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహరరెడ్డి మంగళవారం కలుసుకున్నారు. ముఖ్యమంత్రిగా నాలుగేళ్ల కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసినందుకు జగన్‌ను జవహర్‌రెడ్డి అభినందించారు. అధికార యంత్రాంగం పట్ల నిర్మాణాత్మకంగా, ప్రోత్సహ దిశలో అందిస్తున్న సహకారం వలనే పలు అభివృద్ధి పనులను అన్ని స్థాయిల ఉద్యోగులు చేయగలుగుతున్నారని సిఎస్ సిఎం జగన్‌ను అభినందించారు.నిర్దేశిత అభివృద్ధి పనులను సత్వరం పూర్తి చేస్తామన్నారు. సిఎంను సీఎస్ జగన్ కలుసుకున్న తరువాత సీఎంవోలోని సిఎం జగన్ కీలక కార్యదర్శులు పూనం మాలకొండయ్య, కె.ధనుంజయ్‌రెడ్డి,రేవు ముత్యాలరాజు, అదనపు కార్యదర్శి డాక్టర్ నారాయణ భరత్‌గుప్తా కూడా ఉన్నారు.

సిఎం జగన్ నాలుగేళ్ల పదవి కాలాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు మంత్రులు బొత్స, ఆదిమూలపు,జోగి రమేష్, మెరుగు నాగార్జున, ప్రభుత్వవిప్ సామినేని ఉదయ భాను, ఉపముఖ్యమంత్రులు కొట్టు సత్య నారాయణ, బూడి ముత్యాలనాయుడు, నారాయణ స్వామి.మంత్రి గుడివాడ అమర్నాధ్, తదితరుల అభినందించారు. సిఎం జగన్ 2024 ఎన్నిక తరువాత 175కి 175 స్థానాలతో అధికారంలోకి వస్తారని తెలిపారు.



ఏలూరులోని బిజెపి కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పాకా సత్యనారాయణ, గారపాటి చౌదరి

# అజేయ ఆర్థిక శక్తిగా భారత్
### గత తొమ్మిదేళ్లలో దేశ బడ్జెట్‌ను 50 లక్షల కోట్లకు పెంచిన బిజెపి
### ప్రధాని మోడీ తొమ్మిదేళ్ల పాలన పూర్తి సందర్భంగా క్రమశిక్షణ సంఘం చైర్మన్ పాకా

**ప్రభాతవార్త-ఏలూరు:** భారత దేశంలో సమర్ధవంతమైన పరిపాలన అందించడమే ప్రధానమంత్రి నరేంద్రమోడీ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రమ శిక్షణా సంఘం చైర్మన్ పాకా సత్యనారాయణ అన్నారు. అంతేకాకుండా బిజెపి హయాంలోనే భారత్ ఆర్థిక శక్తిగా ఎదిగిందన్నారు. ప్రస్తుతం భారత్ అభివృద్ధి చూసి ప్రపంచ దేశాలు భారత్ అస్తిత్వాన్ని కోరుకుంటున్నాయని చెప్పారు. గత 9 ఏళ్ళ పాలనలో దేశ ఆర్థిక బడ్జెట్‌ను రూ.50 లక్షల కోట్లకు పెంచగలిగిన ఘనత బిజెపి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. బిజెపి ప్రభుత్వ హయాంలో నరేంద్రమోడీ పాలన చేపట్టి 9 ఏళ్లు పూర్తయిన సందర్భంగా మంగళవారం ఏలూరులోని జిల్లా బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏలూరు పార్లమెంట్ కన్వీనర్ గారపాటి సీతారామాంజనేయ చౌదరితో కలిసి సత్యనారాయణ మాట్లాడారు. భారత దేశాన్ని ప్రపంచంలోనే 3వ ఆర్థిక వ్యవస్థగా స్థిరపరిచేందుకు మోడీ కృషి చేస్తున్నారని, ఇందులో భాగంగానే అనేక ఆర్థిక సంస్కరణలు అమలు చేస్తున్నారన్నారు.

మోడీ అమలు చేసిన సంస్కరణల వల్ల ఏడు దశాబ్దాల చరిత్ర కలిగిన బ్రిటన్ దేశాన్ని వెనక్కి నెట్టి భారత్‌ను 5వ స్థానంలోకి నిలిపారన్నారు. 2014వ సంవత్సరంలో అప్పటికాంగ్రెస్ ప్రభుత్వం రూ.14 లక్షల 25 వేల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టగా ప్రస్తుతం 2023వ సంవత్సరంలో దేశ ఆర్థిక బడ్జెట్‌ను మోడీ ఆధ్వర్యంలో రూ.50 ≫2

# పతకాలు 'గంగ' పాలు!

- ఢిల్లీ పోలీసుల వైఖరికి నిరసనగా పతకాలు గంగానదిలో కలిపేస్తామన్న రెజ్లర్లు
- మళ్లీ అడ్డుకున్న పోలీసులు
- ఆమరణ దీక్షకు సిద్ధమన్న ఆందోళనకారులు



మంగళవారం హరిద్వార్ జిల్లాలోని హర్‌కి పౌరి వద్ద రెజ్లర్లు

**న్యూఢిల్లీ, మే 30:** రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు, బిజెపి ఎంపి బ్రిజ్‌భూషణ్ శరన్‌సింగ్‌కు వ్యతిరేకంగా రెజ్లర్లు తమ పోరాటాన్ని మరింత ముమ్మరంచేశారు. కొత్త పార్లమెంటు ప్రారంభోత్సం సందర్భంగా అక్కడికి వెళ్లేందుకు యత్నించిన రెజ్లర్లను అడ్డుకున్న పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. తర్వాత వారు ఆందోళన చేస్తున్న జంతర్‌మంతర్‌వద్ద గుడారాలను తొలగించి ధర్నాకు అనుమతి ఇవ్వబోమని ఢిల్లీ పోలీసులు తేల్చి చెప్పారు. ఈ నేపథ్యంలోనే భవిష్యత్ కార్యాచరణపై రెజ్లర్లు కీలక ప్రకటన చేశారు. ఇన్నేళ్లు తాము కష్టపడి సాధించిన పతకాలను ఎటువంటి అర్థం లేకుడా పోయిందని రెజ్లర్లు ఆందోళన వ్యక్తం చేశారు. అందుకోసమే తాము గెలుచుకున్న పతకాలను హరిద్వార్‌లోని గంగానదిలో కలిపేస్తామని ప్రకటించారు. ఆ తర్వాత ఇండియాగేట్ వద్ద ఆమరణ నిరాహార దీక్షకు దిగుతామని తెలిపారు. మహిళా క్రీడాకారులుగా తమకు ≫2



# పద్మశ్రీలు, ఖేల్‌రత్నలు వెనక్కి!
### మణిపూర్‌లో శాంతి కోసం అమిత్‌షాతో క్రీడాకారులు

**ఇంపాల్, మే 30:** మణిపూర్‌కు చెందిన జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులు తమ రాష్ట్ర ప్రాదేశిక సమగ్రతను పరిరక్షించి శాంతిస్థాపన జరక్కపోతే తాము సాధించిన పతకాలను వాపసుచేస్తామని హెచ్చరించారు. మణిపూర్‌కు చెందిన 11 మంది విజేతలుగా వచ్చిన క్రీడాకారులు కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు రాష్ట్రంలో జరుగుతున్న హింసాకాండపై ఆందోళన ≫2

## మాస్కోపై డ్రోన్ల దాడి, ఉక్రెయిన్ పనే అంటున్న రష్యా
5లో



మంగళవారం రాష్ట్రపతి భవన్‌వద్ద కాంబోడియా రాజు నోరోడోమ్ సిహామోనికి రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ ప్రభృతులు స్వాగతం పలికిన దృశ్యం

# ఊర్లుగా జగనన్న కాలనీలు

పాదయాత్రలో గూడు లేని పేదల బాధ చూసి, పక్కా ఇళ్ళ నిర్మాణం కోసం 24లక్షల మందికి ఇండ్ల స్థలాలు ఇచ్చి సుమారు 22లక్షల ఇళ్ళ కట్టిస్తున్నారని తెలిపారు. జగనన్న కాలనీలు ఊర్లుగా మారబోతున్నాయన్నారు. రానున్న జూలై నెలలో దేశంలో ఎక్కడా లేని విధంగా 5లక్షల ఇళ్లలో సామూహిక గృహ ప్రవేశాలు చేపట్టడం జరుగుతుందన్నారు. చిత్తూరు, తిరుపతి జిల్లాల కలెక్టర్ల పనితీరు బాగా ఉందన్నారు. ప్రతి శనివారం హౌసింగ్ డే మనం తప్పనిసరిగా తక్కువ పురోగతి ఉన్న ప్రాంతాలను సందర్శించి, వారిని మోటివేట్ చేసి ఇళ్ళ నిర్మాణంలో పురోగతి ఉండేలా చూడాలన్నారు. తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన సామూహిక గృహ ప్రవేశ లక్ష్యంగా రాష్ట్రంలో 5,10,570 ఇళ్ళ నిర్మాణం కాగా తిరుపతి లక్ష్యం 23,663గా నిర్దేశించారన్నారు. ఇప్పటికే 15,512 పూర్తిస్థాయిలో ఇళ్ళ నిర్మాణం జరిగిందని, జూలై నాటికి జిల్లా లక్ష్యం చేరుకుంటామన్నారు. లబ్దిదారులకు 35వేల ఋణ సదుపాయం అందించే కార్యక్రమాన్ని పొదుపు సంఘాలు, బ్యాంకుల ద్వారా మెప్మా, డిఆర్డీఏ ద్వారా చర్యలు చేపట్టామని తెలిపారు. జిల్లాలో రోజుకు 150 స్టేజీ కన్వర్షన్‌లు జరిగేలా చర్యలు చేపట్టామని, వీటిని 300 స్టేజి కన్వర్షన్‌లు ప్రతిరోజు జరిగేలా ప్రణాళిక బద్ధంగా పని చేయడానికి అన్ని చర్యలు చేపట్టామని తెలిపారు. తిరుపతి జిల్లాలో పిఎంఏవై గ్రామీణ్ కేంద్ర పథకం కింద 5185 మంజూరు కాగా 2000 గ్రౌండింగ్ ఇంకా కావాలని, మిగిలినవి వివిధ దశలలో ఉన్నాయని, పురోగతికై చర్యలు చేపట్టామని తెలిపారు. ఏప్రిల్ నాటికి చిత్తూరు జిల్లాలో 29,670 పూర్తి చేసినట్లు కలెక్టర్ షన్మోహన్ తెలిపారు. స్పెషల్ సిఎస్ అజయ్ జైన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పేదలందరికి 21.20 లక్షల ఇళ్ల మంజూరు చేయడం జరిగిందని, హౌసింగ్ కోసం సుమారు 58000 కోట్లతో నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. కేంద్రం నుండి ఒక కోటి 20లక్షల ఇళ్లలు దేశంలో మంజూరు చేస్తే మనకు 18శాతం ఇళ్లలు కేటాయింపు జరిగిందన్నారు. కేటగిరి 3కింద ఉన్న ఇళ్లకు పనిపనిష బ్యాంకు అకౌంట్‌లు కాంట్రాక్టర్లతో అగ్రిమెంట్ ఏర్పాటులో లబ్ధిదారులకు ఒపెన్ చేయించాలన్నారు. వంద ఇళ్లలు వున్న కాలనీలకు స్వాగత ఆర్చి, ఇంకుడు గుంతలు, విద్యుత్ కనెక్షన్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి చైర్మెన్ గోవిందప్ప శ్రీనివాసులు, మేయర్లు శిరీష, ఆముద, ఎమ్మెల్యేలు బియ్యపు మధుసూదన్‌రెడ్డి,ఆదిమూలం, సంజీవయ్య, ఎమ్మెల్సీలు, తిరుపతి నగరపాలక కమీషనర్ హరిత, ఇన్‌చార్జి జెసి శ్రీనివాసరావు, చిత్తూరు జెసి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమమే సర్కార్ లక్ష్యం

భరోసా ఇవ్వగలిగామన్నారు.ఇంకా మంచి చేయడానికి మీ ముఖ్యమంత్రిగా,కుటుంబసభ్యుడిగా మరింత తాపత్రాయపడుతున్నాన్నారు.ప్రజా శ్రేయస్సు, రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా పరిపాలన అందిస్తాన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి తోడుగా నిలిచిన ప్రతి ఒక్కరికి సీఎం జగన్ ధన్యవాదాలు తెలియచేసారు.రైతుల సౌలభ్యం కోసం 10,641 రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసామన్నారు,రాష్ట్రాభివృద్ధికి ప్రభుత్వం సృష్టమైన అజెండాతో పనిచేస్తోందన్నారు.రైతుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చుకు వెనుకంజవేయదని స్పష్టం చేసారు.రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందన్నారు.ఆ ఉద్దేశంతోనే రైతుల ప్రయోజనాలకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు.పేద,బడుగు,బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు.ఇదే సందర్భంలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు..రాష్ట్ర వ్యాప్తంగా ఇల్లులేని వారి కోసం ఇళ్ల పట్టాల కార్యక్రమం ద్వారా 31లక్షల మందికి ఇళ్ళ పట్టాలు పంపిణీ చేశామన్నారు. రెండో దశలో పేదలకు ఇళ్లు అందించే కార్యక్రమాలు పూర్తి చేస్తామన్నారు.ప్రతి నెలా ఒకటో తేదీనే అర్హులందరికి పెన్షన్లు అందిస్తున్నామన్నారు. అమరావతిలో ఆర్-5 జోన్‌లో 51వేల మందికి ఇళ్ల పట్టాల స్థలాలను అందించామన్నారు.పేదలకు ఇళ్లకట్టడంలో భాగంగా రూ.28,084 కోట్లను ఇళ్ల నిర్మాణం కోసం వెచ్చించామన్నారు,రూ.25 కోట్ల విలువైన భూమిని పేదలకు అందించామన్నారు. టిడ్కో ఇళ్లను నిర్మించి లబ్దిదారులకు అందిస్తున్నామన్నారు. తమ పార్టీ ఎన్నికల ప్రణాళికను ఒక పవిత్ర గ్రంథంగా భావించిందన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు.అందుకు అనుగుణంగా రైతు భరోసా కేంద్రాలను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. విత్తనంగాని, ఎరువులుగాని, పురుగు మందులుగాని గవర్నమెంట్ టెస్ట్ చేసి,గ్యారంటీ ఇచ్చిన ఈ-క్వాలిటీ స్టాండర్డ్ మీద గవర్నమెంట్ స్టాంప్ వేసి,వాటిని గ్రామాల్లో రైతుల దగ్గర ఆర్డర్ ప్లేస్ చేసిన వెంటనే 48గంటల నుంచి 72 గంటల్లోపు పూర్తిగా అందుబాటులోకి తీసుకుని వచ్చి గ్రామాల్లోనే రైతులకు ఇచ్చే పరిస్థితి కన్పిస్తుందన్నారు. తద్వారా కల్తీలేని విత్తనాలు, పురుగుమందులు,ఎరువులు రైతులకు ఇవ్వాలనే తాపత్రయంతోనే అత్యంత పకడ్బందీగా రైతు భరోసా వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు వివరించారు.ఇప్పుడు ప్రతి గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలు కన్పిస్తున్నాయన్నారు.ఇదే ఆర్బీకేల్లోనే వ్యవసాయ సహాయకులు అందుబాటులో ఉంటున్నారన్నారు.ఈ- క్రాపింగ్ విధానం ఇక్కడ నుండే జరుగుతుందన్నారు.ఇదే కేంద్రాల పరిధిలోనే ఏ పంటలకు కనీస గిట్టుబాటు ధరలు మార్కెట్‌లో లభిస్తున్నాయనే అంశాన్ని ఆయాగాన లభిస్తోందన్నారు,సాగు నుంచి ఉత్పత్తి వరకు వ్యవసాయదారుని పెట్టుబడి ఖర్చును దృష్టిలో ఉంచుకుని గిట్టుబాటు ధర ఉంటుందన్నారు. ఇందుకు అనుగుణంగా ప్రతి రైతు భరోసా కేంద్రంలో గిట్టుబాటు ధరలను వివరించే పోస్టర్ అందుబాటులో ఉంటుందన్నారు..ఎప్పుడైనా రైతు ఆ గ్రామంలో గిట్టుబాటు ధరలకు భిన్నంగా తక్కువ ధరకు పంటను అమ్ముకోవాల్సిన పరిస్థితి ఉంటే,మార్కెటింగ్ శాఖ జోక్యం చేసుకుని గిట్టుబాటు ధరను ఇప్పిస్తోందన్నారు.అలా కాని పక్షంలో గిట్టుబాటు ధరకు మార్కెటింగ్ శాఖ నేరుగా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు.ఇవంతా కుడా జాయింట్ కలెక్టరు ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. ఇవన్నీ కుడా రైతు భరోసా కేంద్రాల పరిధిలోకి తీసుకుని వచ్చే దిశలో చాలా అడుగులు ముందుకు వేస్తూ వస్తున్నామన్నారు.

# భయం నా బయోడేటాలో లేదు

కొంటామని చెప్పి మోసం చేశారన్నారు. 1500 టిడ్కో ఇళ్లను కడితే మిగిలిన 10 శాతం పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు ఇవ్వలేని దద్దమ్మ ప్రభుత్వం జగన్‌దన్నారు. టిడిపి గెలిచిన వెంటనే టిడ్కో ఇళ్లు పూర్తి లబ్ధిదారులకు ఇస్తామన్నారు. గండికోటను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసింది టిడిపి అని కొండాపురం మండలంలోని గండికోట పునరావాస కాలనీల్లో మౌలిక వసతులు కల్పించిందీ టిడిపి అని గుర్తు చేశారు. ఎర్రగుంట్లలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం టిడిపి హయాంలో రూ.109 కోట్లు మంజూరు చేస్తే ఆ పనులు నిలిపివేసింది వైసీపీ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. చేనేతపై జీఎస్‌టీ భారం లేకుండా చేస్తాం, మగ్గం ఉన్న ప్రతి చేనేత కుటుంబానికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్తును అందజేస్తామన్నారు. గతంలో ఉన్న అన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామని తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులు, పరిశ్రమలు తీసుకొచ్చి ఉమ్మడి కడప జిల్లాను అభివృద్ధి చేసింది టిడిపి, పులివెందులకు నీల్లు ఇచ్చిన దమ్మున్న నాయకుడు మన చంద్రన్న అని కొనియాడారు.



మంగళవారం హరిద్వార్‌లోని హర్‌కీపౌరి ఘాట్‌వద్ద గంగానదిలో పుణ్యస్నానాలు చేయడానికి భారీసంఖ్యలో చేరిన భక్తులు

# ఈదురు గాలులు..భారీ వర్షాలు

రోజు పలువురు మూత్ర పిండాల వ్యాధిగ్రస్తులు బాపట్ల ఆస్పత్రికి డయాలసిస్‌కు వచ్చారు.ఈదురుగాలులకు విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో డయాలసిస్ సేవలు నిలిచిపోయాయి.ఒంగోలు నగరంతో పాటు ఆ జిల్లాల్లో పలు ప్రాంతాలు ఇబుగాలులు,అటు జోరు వానతో ప్రజా జీవనం స్తంభించింది. ఎన్టీఆర్ విజయవాడ జిల్లా,కృష్ణాజిల్లా,ఏలూరు, పశ్చిమ గోదావరి,విశాఖ, శ్రీకాకుళం,పల్నాడు జిల్లాల్లో పలు ప్రాంతాల్లో ఈదురు గాలుల ప్రభావం కనిపించింది, చెట్లు,విద్యుత్ స్తంభాలు రోడ్లపైకి ఒరిగడంతో ఆయా ప్రాంతాల్లో కొద్ది సేపు రాకపోకలకు ఇబ్బంది కలిగింది.స్థానిక సంస్థలు స్పందించి అడ్డంకులు తొలిగించి. వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు.

**ఒంగోలులో ఉరుములు, మెరుపులతో కూడిన వాన**

**ఒంగోలు కార్పొరేషన్, మే 30, ప్రభాతవార్త:** ప్రకాశం జిల్లా ఒంగోలులో వాతావరణంలో ఏర్పడిన మార్పులు కారణంగా నేడు భీకర ఉరుములు, మెరుపులు ఈదురు గాలులతో కూడిన ఓ మోస్తరు వర్షం కురిసింది. ఈదురు గాలులు దాటికి పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు ఆటంకం ఏర్పడింది. ప్రకాశం జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఒంగోలులో ఒకేసారిగా వాతావరణంలో మార్పు వచ్చింది. అనుకోని విధంగా భారీ ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. పల్లపు ప్రాంతాల్లో నీరు చేరి నీటి మడుగులను తలపించాయి. నిన్నటి వరకు 45 డిగ్రీల ఉష్ణోగ్రతలతో వేసవి తాపం ఉక్క పూతలు ఎండ వేడిమితో ఇబ్బంది పడిన ప్రజలకు మంగళవారం ఉదయం నుంచి వాతావరణంలో వచ్చిన మార్పులతో వేడి నుంచి ఉపశమనం లభించింది.

# 9 మంది దుర్మరణం

గాయపడిన వారిని చికిత్సకై ఆస్పత్రిలో చేర్పించారు. మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. సమాచారం తెలుసుకుని ఘటనా స్థలానికి హుటాహుటిన చేరుకున్న రూరల్ క్షేత్రం ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి బి.నాగేంద్ర చేరుకుని ప్రమాదానికి గల కారణాలను పోలీసులను అడిగి తెలుసుకున్నారు. మృతుల కుటుంబ సభ్యులు ఒక్కసారిగా మంత్రి నాగేంద్ర వద్దకు వచ్చి బోరున విలపించారు. వారిని సముదాయించిన మంత్రి నాగేంద్ర, విహార యాత్రకు వెళ్లి తిరిగిరాని లోకానికి చేరుకున్నారని విచారం వ్యక్తం చేశారు.

**మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు పరిహారం**

మృతిచెందిన వ్యక్తుల కుటుంబాల సభ్యులకు రూ.2 లక్షలు చొప్పున రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ప్రకటించాయి. ఈనెల 27వ తేదీన బళ్లారి నుంచి మైసూరుకు మంజునాథ్ కుటుంబం రైలులో వెళ్లింది. అక్కడ అద్దెకు కారు తీసుకొని చుట్టుపక్కల పర్యాటక కేంద్రాలను, దేవస్థానాలను సందర్శించి మలేమాదేశ్వర దేవస్థానం దర్శనం చేసుకొని తిరిగి రైలులో బళ్లారికి రావాల్సి ఉంది. అయితే మార్గమధ్యలో ఓ ప్రయివేట్ బస్సు రూపంలో మృత్యుశకటం వారిని బలి తీసుకోవడం క్షణాల్లో జరిగిపోయింది. ఘటనలో గాయపడిన పిల్లలు పునీత్(06), పవన్(07), జనార్ధన్(42) తీవ్రంగా గాయపడ్డారు. మైసూరు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిసింది.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:30/05/23

DAY - SINGAM SERIES Dr No:189
1st Prize Rs.100000/- 759341
2nd Prize Rs.7000/- 91093
3rd Prize Rs.3500/-
05625 11283 12735 26842 27660
38816 53804 55280 76572 89906
4th Prize Rs.200/-
0266 0696 1391 2244 2694 3712 4450
5180 5665 6776
5th Prize Rs.100/-
1571 2394 2449 2600 4196 4866 5549
6632 8668 9102
6th Prize Rs.50/-
0053 1037 2568 3911 5382 6885 9069
0140 1062 2578 4133 5502 6973 9096
0214 1327 2746 4538 5702 7163 9143
0308 1456 2836 4589 5892 7260 9312
0352 1465 2877 4652 5924 7426 9354
0483 1585 3145 4703 5949 7452 9389
0660 1776 3332 4710 5954 7465 9510
0712 1850 3356 4844 6118 7550 9603
0833 1972 3494 4873 6430 7674 9604
0894 2030 3527 4902 6514 8417 9671
0908 2133 3682 4935 6539 8430
0923 2305 3824 5103 6560 8499
0999 2310 3827 5134 6719 8530
1005 2423 3832 5186 6733 8582
1035 2495 3870 5292 6818 8799

DAY - KUIL SERIES Dr No:189
1st Prize Rs.100000/- 116279
2nd Prize Rs.7000/- 27920
3rd Prize Rs.3500/-
01588 12285 15242 23916 32755
44337 60389 75983 87348 96753
4th Prize Rs.200/-
0599 0927 1361 2140 4508 6351 6571
6733 7779 8687
5th Prize Rs.100/-
0220 0398 0633 2611 3077 5251 6250
6973 6989 8312
6th Prize Rs.50/-
0178 1170 2979 4506 6157 7762 9140
0230 1339 3003 4591 6215 8048 9262
0323 1446 3197 4872 6285 8265 9338
0499 1582 3401 4874 6312 8468 9539
0501 1596 3677 4932 6469 8474 9549
0605 1847 3712 4984 6812 8554 9559
0768 2031 3898 5110 6885 8563 9628
0903 2033 3999 5184 6970 8635 9664
0997 2041 4005 5326 6985 8719 9702
1041 2220 4041 5524 7011 8741 9959
1059 2277 4109 5615 7209 8749
1135 2286 4197 5618 7246 8834
1158 2294 4304 5638 7450 8982
1163 2359 4371 5907 7467 9101
1166 2625 4440 5909 7733 9117

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:30/05/23

DAY - ROSA SERIES Dr No:189
1st Prize Rs.100000/- 175567
2nd Prize Rs.7000/- 94308
3rd Prize Rs.3500/-
13698 15350 44999 49018 58624
64438 76282 78135 90071 94815
4th Prize Rs.200/-
1568 2173 4842 5171 5256 6083 6958
7182 7725 8237
5th Prize Rs.100/-
0231 0290 0756 2026 2029 6385 7338
7760 8426 8640
6th Prize Rs.50/-
0004 1378 3068 4995 6680 7978 9372
0061 1424 3214 5230 6734 8053 9394
0162 1446 3479 5265 7187 8261 9452
0224 1630 3673 5329 7194 8328 9481
0268 1655 3963 5375 7267 8383 9522
0273 1739 3964 5410 7273 8464 9816
0435 2043 3989 5424 7302 8496 9882
0541 2096 4126 5484 7365 8532 9957
0588 2187 4179 5749 7416 8726 9979
0624 2382 4498 5761 7442 8970 9995
0696 2514 4588 5974 7498 9049
0739 2850 4686 6032 7611 9073
0868 2916 4712 6386 7819 9219
0980 2948 4759 6528 7839 9268
1242 3049 4774 6562 7936 9315

DAY - DEAR SERIES Dr No:189
1st Prize Rs.100000/- 853723
2nd Prize Rs.7000/- 96453
3rd Prize Rs.3500/-
11896 35894 48611 53742 53754
56736 58055 79078 84111 91511
4th Prize Rs.200/-
0878 2601 4757 5888 5990 6616 8523
8671 9260 9987
5th Prize Rs.100/-
0902 0986 3957 5659 6598 7817 7828
8154 9370 9810
6th Prize Rs.50/-
0230 1785 3037 4217 5627 7427 8633
0336 1981 3141 4229 5738 7495 8902
0413 2066 3279 4416 5926 7567 9015
0521 2164 3633 4502 6049 7594 9040
0630 2200 3642 4650 6061 7738 9173
0669 2205 3696 4903 6253 7822 9318
0726 2279 3705 4956 6346 7949 9478
0836 2470 3761 5049 6974 7953 9567
0842 2640 3838 5068 7093 8048 9657
0927 2646 3887 5208 7103 8267 9955
1100 2684 3903 5220 7233 8329
1387 2701 3993 5242 7365 8391
1614 2926 4005 5300 7366 8416
1740 2964 4018 5305 7385 8478
1772 2977 4148 5307 7421 8551

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:30/05/23

DAY - THANGAM SERIES Dr No:189
1st Prize Rs.100000/- 464184
2nd Prize Rs.7000/- 82541
3rd Prize Rs.3500/-
07774 16767 25816 27315 68482
78950 79401 88403 91132 98427
4th Prize Rs.200/-
0370 2450 4087 4317 4973 7102 7919
8651 8990 9427
5th Prize Rs.100/-
0496 3782 3785 4515 4682 5568 5898
5992 6512 9490
6th Prize Rs.50/-
0236 1691 3447 5209 6390 7304 8825
0357 1866 3599 5264 6395 7329 8829
0532 1886 3619 5298 6401 7394 8975
0759 1934 3808 5464 6425 7525 9057
0831 2127 3872 5505 6436 7642 9204
1022 2243 3995 5928 6501 7746 9226
1077 2471 4038 5952 6690 7908 9228
1282 3020 4114 6027 6871 7949 9388
1365 3071 4513 6149 6959 8141 9653
1447 3121 4754 6173 6984 8376 9705
1474 3128 4783 6180 7064 8388
1528 3169 4903 6286 7067 8557
1600 3223 4959 6355 7167 8560
1606 3323 4982 6363 7220 8564
1644 3426 4990 6388 7232 8646

DAY - VAIRAM SERIES Dr No:48
1st Prize Rs.50000/- 157935
2nd Prize Rs.7000/- 70044
3rd Prize Rs.3500/-
00164 08809 16376 18014 24683
44224 73872 83644 83758 88707
4th Prize Rs.200/-
0193 0656 1103 2924 3624 4266 4455
4924 9331 9642
5th Prize Rs.100/-
1573 2747 3810 3973 4253 4303 5285
6176 7210 8925
6th Prize Rs.50/-
0173 2078 4057 5408 6726 8180 9271
0196 2119 4191 5534 6852 8225 9406
0342 2217 4245 5590 6959 8307 9480
0358 2295 4348 5729 7190 8462 9573
0403 2352 4404 5735 7217 8523 9629
0614 2488 4491 5747 7318 8547 9703
0659 2596 4628 5791 7467 8735 9736
0770 3081 4746 5826 7594 8787 9923
1019 3201 4777 6031 7603 8808 9932
1116 3251 5115 6145 7797 8874 9986
1386 3419 5131 6354 7956 8896
1481 3467 5216 6369 7957 9141
1689 3527 5290 6490 8003 9215
1928 3777 5298 6582 8097 9241
2065 3957 5362 6636 8140 9262

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:30/05/23

DAY - NALLANERAM SERIES Dr No:189
1st Prize Rs.50000/- 168343
2nd Prize Rs.7000/- 15993
3rd Prize Rs.3500/-
07974 23287 28451 32792 57855
67471 67858 68715 71822 89476
4th Prize Rs.200/-
0838 1922 2746 3557 6652 7689 8100
8490 8988 9037
5th Prize Rs.100/-
0191 1149 1272 2912 3547 5395 5539
7789 8424 8737
6th Prize Rs.50/-
0159 1176 3387 4968 6576 7984 9553
0396 1184 3556 4986 6743 8048 9569
0431 1434 4028 5000 6796 8266 9588
0471 1750 4169 5018 6910 8384 9647
0581 2162 4311 5038 7000 8416 9706
0680 2165 4473 5133 7042 8514 9805
0681 2189 4511 5600 7159 8556 9824
0764 2228 4584 5619 7168 8558 9844
0785 2259 4614 5713 7169 8678 9873
0798 2362 4661 5985 7227 8707 9992
0870 2708 4740 6021 7325 8817
0944 2721 4826 6213 7399 9013
1082 2748 4867 6459 7569 9029
1105 2752 4872 6526 7811 9076
1164 3134 4876 6548 7879 9162

DAY - MANI SERIES Dr No:48
1st Prize Rs.50000/- 482726
2nd Prize Rs.7000/- 86479
3rd Prize Rs.3500/-
14915 16164 19937 22126 38442
50064 56922 62986 66072 87413
4th Prize Rs.200/-
1930 3003 3806 4615 5633 6673 7471
7760 8841 9210
5th Prize Rs.100/-
1100 1186 2724 4616 5168 5477 6513
6824 8114 8845
6th Prize Rs.50/-
0061 1607 3128 5014 6460 8269 9260
0173 1658 3154 5189 6802 8417 9393
0213 1834 3456 5278 6871 8454 9402
0310 1862 3816 5671 6875 8487 9529
0312 1876 3844 5687 7022 8510 9619
0341 1901 3856 5690 7061 8585 9664
0546 1936 4091 5728 7345 8675 9729
0576 2208 4192 5730 7509 8859 9791
0674 2363 4224 5915 7734 9078 9819
0908 2418 4262 6068 7753 9083 9982
0945 2438 4371 6087 7772 9163
0980 2529 4533 6111 7938 9238
1033 2607 4583 6155 8001 9239
1069 2744 4803 6193 8107 9244
1269 2806 4806 6206 8118 9247

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:30/05/23

DAY - KUMARAN SERIES Dr No:189
1st Prize Rs.50000/- 149247
2nd Prize Rs.7000/- 35834
3rd Prize Rs.3500/-
14423 18181 36238 54039 62785
66373 73227 78817 93951 97586
4th Prize Rs.200/-
0932 3599 3641 3956 6098 6334 6638
8315 9504 9689
5th Prize Rs.100/-
2736 2841 3420 3567 4143 4467 4770
4909 5822 7999
6th Prize Rs.50/-
0000 1804 3112 3998 6554 8098 9056
0486 1813 3115 4056 6736 8108 9100
0489 1855 3217 4162 6926 8254 9174
0608 1917 3247 4317 6942 8270 9499
0753 1945 3346 4465 7089 8349 9526
0963 2388 3456 4508 7170 8433 9535
1027 2461 3480 4728 7209 8469 9632
1201 2603 3537 4744 7369 8566 9644
1219 2800 3553 4891 7551 8596 9944
1264 2812 3558 5167 7576 8611 9966
1377 2856 3590 5257 7588 8678
1483 2900 3596 5496 7632 8713
1571 2957 3597 5537 7687 8777
1601 3057 3764 5685 7805 8787
1719 3068 3884 5807 7953 8942

DAY - VISHNU SERIES Dr No:189
1st Prize Rs.50000/- 554932
2nd Prize Rs.7000/- 42643
3rd Prize Rs.3500/-
18194 19344 52823 57235 59238
63236 72418 84873 89978 91007
4th Prize Rs.200/-
0148 0931 3464 4820 4863 4957 5763
6121 7335 8368
5th Prize Rs.100/-
0429 0514 0596 0934 3313 4210 8209
8359 8632 8956
6th Prize Rs.50/-
0075 1934 3448 4733 5853 7380 8717
0122 1937 3502 4742 5985 7563 8829
0155 2264 3714 4765 5997 7585 9061
0241 2565 3769 4799 6017 7599 9259
0464 2583 3892 4901 6109 7721 9303
0680 2692 3921 4904 6118 7753 9485
0797 2791 4053 4920 6141 7942 9603
1091 2882 4128 5003 6217 7952 9695
1138 2949 4130 5292 6285 7982 9715
1153 2976 4297 5373 6477 8083 9909
1252 3018 4351 5383 6548 8306
1371 3052 4445 5689 6646 8477
1443 3083 4461 5781 6686 8634
1710 3162 4615 5812 7135 8680
1869 3259 4721 5831 7367 8697

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:30/05/23

SWARNALAXMI SERIES Dr No:189
1st Prize Rs.50000/- 843635
2nd Prize Rs.7000/- 65412
3rd Prize Rs.3500/-
19736 21640 32434 43242 54146
65952 76925 87484 87840 98316
4th Prize Rs.200/-
0154 0717 1163 2603 3074 3329 4601
7754 7841 8856
5th Prize Rs.100/-
1479 1927 4211 4838 5249 6452 6537
7529 7765 7872
6th Prize Rs.50/-
0019 1624 3192 5003 6749 7652 8725
0103 1977 3271 5253 6841 7661 8729
0518 2074 3404 5668 6929 7722 9008
0522 2100 3490 5832 7114 7766 9048
0692 2229 3550 5854 7119 7792 9193
0703 2272 3697 5871 7133 7858 9272
0738 2407 3705 5950 7262 7993 9417
1161 2521 3960 6081 7269 8050 9828
1362 2525 3985 6302 7306 8078 9842
1369 2653 4527 6304 7338 8091 9980
1387 2669 4706 6305 7382 8256
1423 2676 4717 6315 7415 8464
1424 2796 4723 6505 7466 8560
1430 3016 4901 6588 7537 8669
1449 3148 4947 6648 7648 8720

DAY - LION SERIES Dr No:48
1st Prize Rs.50000/- 153604
2nd Prize Rs.7000/- 31656
3rd Prize Rs.3500/-
18330 18930 29682 42358 64321
75236 75813 86342 86924 97338
4th Prize Rs.200/-
0010 0579 0730 2170 5025 5415 6848
6891 9137 9523
5th Prize Rs.100/-
0789 1646 4050 4760 5178 6064 7428
8603 8746 9872
6th Prize Rs.50/-
0151 2258 3799 5632 6597 7527 9370
0155 2410 3853 5660 6669 7614 9421
0158 2513 4046 5789 6773 7646 9447
0210 2601 4185 5794 6806 7680 9517
0261 2976 4228 5809 6842 7740 9542
0764 3183 4254 5857 6936 7840 9548
0925 3240 4366 6028 6991 7881 9616
0976 3451 4419 6103 7013 7889 9908
1366 3454 4543 6164 7021 8137 9970
1561 3501 4607 6210 7028 8651 9973
1733 3560 4749 6352 7130 8706
1809 3576 4949 6382 7212 8803
1818 3598 5286 6389 7307 8950
1855 3640 5302 6438 7350 9055
2012 3789 5461 6508 7463 9286

# పతకాలు 'గంగ' పాలు!

న్యాయం చేయాలని కోరడం తప్పా అని ప్రశ్నించారు. ప్రస్తుతం తమ పట్ల ప్రభుత్వం, పోలీసులు వ్యవహరిస్తున్న తీరుతో దేశం తరఫున పతకాలు ఎందుకు సాధించామా అని అనిపిస్తోందని వాపోయారు. ఇప్పుడు వాటికి ఎటువంటి అర్థం లేకుండా పోయిందని విలపించారు. పతకాలను తిరిగి ఇచ్చేయడం అనేది మరణంతో సమానమని బజరంగ్‌పూనియా ట్వీట్ చేశారు. కానీ ఆత్మాభిమానాన్ని చంపుకుని బతకడం కష్టమని పేర్కొన్నారు. తాము గెలుచుకున్న పతకాలను రాష్ట్రపతి, ప్రధానమంత్రికి తిరిగి ఇచ్చేద్దామన్నా మనసు ఒప్పుకోవడం లేదని అన్నారు. రాష్ట్రపతి, ప్రధానమంత్రి, ఇద్దరూ తమ సమస్యలను పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే హరిద్వార్ వద్ద పవిత్ర గంగానదిలో పతకాలను కలిపేస్తామని తెలిపారు. తాము సాధించిన పతకాలే తమ ప్రాణాలని తమ ఆత్మలని బజరంగ్ పూనియా ట్వీట్‌లో పేర్కొన్నాడు. పతకాలు కోల్పోయిన తరువాత తమ జీవితాలకు అర్థం ఉండదని అయినప్పటికీ ఆత్మగౌరవానికి భిన్నంగా రాజీ పడలేమని సాక్షిమాలిక్ బహిరంగ లేఖను విడుదల చేశారు. పతకాలు సాధించినపుడు అభినందించిన ప్రధాని ఇన్నిరోజులుగా ఆందోళన చేస్తుంటే ఒక్కసారి కూడా తమ గురించి ఆడగకపోవడం బాధాకరమన్నారు. తమను లైంగికంగా వేధించాడని బ్రిజ్‌భూషణ్‌పై ఆరోపణలు చేస్తే ఆయన మాత్రం తెల్లని దుస్తులతో కొత్త పార్లమెంటు భవన ప్రారంభోత్సవంలో పాల్గొన్నారని లేఖలో సాక్షి మాలిక్ ఆవేద వ్యక్తం చేశారు. పార్లమెంట్ భవనం ప్రారంభం సందర్భంగా జరిగిన పరిణామాలను దేశమంతా చూసిందని రెజ్లర్లు అన్నారు. శాంతియుతంగా నిరసన చేస్తున్న తమపై పోలీసులు దారుణంగా వ్యవహరించారని పైగా తమపైనే కేసులు పెట్టారని ఆరోపించారు.

# పద్మశ్రీలు, ఖేల్‌రత్నలు వెనక్కి!

వ్యక్తంచేస్తూ వినతిపత్రం అందచేసారు. ధ్యాన్‌చంద్ అవార్డుగ్రహీత అనితా చాను, అర్జున అవార్డు గ్రహీతలు ఎన్.కుంజరాణిదేవి, పద్మశ్రీ ఎల్ సరితాదేవి, సంధ్యారాణిదేవి (పద్మశ్రీ గ్రహీతలు)మీరాభాయ్‌చాను పద్మశ్రీ, రాజీవ్‌గాంధీ ఖేల్‌రత్న గ్రహీతలు వంటి వారు ఈ 11 మందిలో ఉన్నారు. శాంతిస్థాపన, మణిపూర్ సమగ్రతకు హోంమంత్రి అమిత్‌షా తమకు హామీ ఇవ్వనిపక్షంలో తామంతా కూడా భారత ప్రభుత్వం ఇచ్చిన అవార్డులు,పురస్కారాలను వెనక్కి ఇచ్చేస్తామని అనితా చాను వెల్లడించింది. తమ డిమాండ్ నెరవేరనిపక్షంలో భవిష్యత్తులో భారత్ తరపున ఎలాంటిక్రీడల్లోకూడాప్రాతినిధ్యం వహించబోమని వారు అన్నారు. ప్రధానికి రాసిన లేఖను కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు అందచేసారు. వినతిపత్రాన్ని మణిపూర్ సిఎం బీరేన్‌సింగ్‌కు కూడా ఇచ్చామని, అమిత్‌షాను కలిసేందుకు ఏర్పాట్లుచేస్తామని హామీ ఇచ్చారు. చురచంద్‌పూర్‌నుంచి కేంద్ర మంత్రి రాగానే ఈ మెమరాండంను ఆయనకు అందచేస్తామని మీరాబాయ్‌చాను తెలిపింది. రాష్ట్రంలోని అర్జున అవార్డీలుకూడా ఈ వినతపత్రంపై సంతకాలుచేసారు. అంతేకాకుండా కుకీ ఉగ్రవాదులు మణిపూర్‌సమగ్రత, సమైక్యతను దెబ్బతీస్తున్నారని వారు విమర్శించారు. నిరాయుధులైన పౌరులపై కుకీ మిలిటెంట్ల దాడులను వారు తీవ్రంగా వ్యతిరేకించారు. అలాగే రెండవనెంబరు జాతీయ రహదారిని పునరుద్ధరించాలని, దీనివల్ల నిత్యాసవర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకినట్లు ఆరోపించారు. అస్సాం, నాగాలాండ్, మణిపూర్; మిజోరమ్ రాష్ట్రాలమీదుగా ఈ జాతీయ రహదారి వెళుతోంది.

# అజేయ ఆర్థిక శక్తిగా భారత్

లక్షల కోట్లకు ప్రవేశపెట్టడం బట్టి భారత్ ఆర్థికాభివృద్ధి ఏ స్థాయిలో నిలదొక్కుకుందనేది తేటతెల్లం అవుతుందన్నారు. కరోనా సమయంలో ఐరోపా వంటి దేశాల్లోనే ఉద్యోగాలు కోల్పోయి తిండికి అల్లాడుతుంటే భారతదేశంలో 3 సంవత్సరాల పాటు రేషన్‌ను బిజెపి ప్రభుత్వం సరఫరా చేసిందన్నారు. జనాభాలో 60 శాతంగా వున్న బిసిలకు రాజ్యాంగ హక్కులు లేకపోతే వారి పరిరక్షణకు బిసి కమీషన్ ఏర్పాటు చేసి బిజెపి ప్రభుత్వం బిసిల ఆత్మగౌరవాన్ని పెంపుదల చేసిందన్నారు. అలాగే ఎస్సీలకు లీడ్ బ్యాంక్ ద్వారా రూ.60 లక్షల నుండి రూ.5 కోట్ల వరకు రుణాలు అందిస్తూ ఆర్థిక పరిపుష్టికి దోహదపడుతుందన్నారు. అదే విధంగా ఎస్టీలకు గిరిజన గ్రామాల్లో పోడు భూములపై హక్కులు కల్పించారని, ఇలా అన్ని వర్గాల వారికి ప్రయోజనం చేకూరే విధంగా బిజెపి దేశ వ్యాప్తంగా అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. పోలవరం ప్రాజెక్ట విషయంలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం రెవెన్యూ రికార్డులను కంప్యూటరైజేషన్ చేయలేదని, కేవలం మాన్యువెల్ బిల్లులను మాత్రమే కేంద్రానికి అందజేసేవారన్నారు. పోలవరం ప్రాజెక్ట తాము నిర్మించుకుంటామంటే కేంద్రం రాష్ట్రానికి అప్పగించిందని స్పష్టం చేశారు. అసంపూర్తి విధానాలతో కేంద్రానికి పోలవరంపై నివేదికలు సమర్పించారన్నారు. అంతేగాని ఆంధ్రప్రదేశ్ పట్ల బిజెపి ప్రభుత్వానికి ఎటువంటి వివక్షత లేదన్నారు. నాడు టిడిపి పార్టీ బిజెపిని అడ్డుపెట్టుకుని ఎదిగి బురదజల్లే ప్రయత్నం చేస్తే ప్రస్తుతం వైసిపి ప్రభుత్వం కూడా అదే పని చేస్తుందని విమర్శించారు. కొల్లేరు కాంటూరు విషయంలో స్పష్టతలేదని, కేవలం శాటిలైట్ సర్వేచేయడం వల్ల కాంటూరు హద్దులు మారుతున్నాయన్నారు. కొల్లేరు సర్వే మాన్యువెల్‌గా చేయాలని చెబుతుంటే రాష్ట్ర ప్రభుత్వం అలసత్వం వహిస్తుందని విమర్శించారు. ఏలూరు పార్లమెంట్ కన్వీనర్ గారపాటి సీతారామాంజనేయ చౌదరి మాట్లాడుతూ గత 9 ఏళ్ళుగా మోడీ అమలు చేసిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో ప్రచారం చేసేందుకు జూన్ 30వ తేదీ వరకు బూత్‌లెవెల్ స్థాయి నుండి కార్యక్రమాలు రూపొందించడం జరిగిందన్నారు. మోడీ పాలనపై ప్రజలకు విశ్వసనీయత వుందన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజల బిజెపివైపు వడివడిగా అడుగులు వేసేందుకు సిద్ధంగా వున్నారని చెప్పారు.

## వారం - వర్జ్యం

**31-5-2023 బుధవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, జ్యేష్ఠ మాసం, శుక్ల పక్షం, కార్తి రోహిణి

ఏకాదశి ఉ.10-40; చిత్త తె.04-43

వర్జ్యం ఉ.11-56 ల 01-36

రా.కా. మ.12-00 ల 1-30

యమగండం ఉ.7-30 ల 9-00 వ

దుర్మహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** వృథా ఖర్చులుంటాయి. ఆకస్మిక సంఘటనలు జరిగే అవకాశాలున్నాయి.

**వృషభం:** విలువైన వస్తువులు కొనుగోలు. కుటుంబ సమస్యలు తీరుతాయి.

**మిథునం:** వృత్తి వ్యవహారాలు సానుకూలం. విద్యార్థులకు విజయం.

**కర్కాటకం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఉద్యోగులకు ఆశించిన ఫలితాలుంటాయి.

**సింహం:** స్త్రీలకు శుభ యోగం. శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది.

**కన్య:** శారీరక శ్రమ అధికం. ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి.

**తుల:** క్రయ-విక్రయాలు సామాన్యం. ఉద్యోగులకు ప్రశంసలు లభిస్తాయి.

**వృశ్చికం:** వ్యాపారులకు యథాతథంగా ఉంటుంది. ధర్మ రక్షణకై పాటుపడతారు.

**ధనస్సు:** దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం. మిత్రులను కలుసుకుంటారు.

**మకరం:** మానసిక అశాంతికి లోనవుతారు. వివాదాలకు దూరంగా ఉండండి.

**కుంభం:** గృహ సౌఖ్యం. వాహన యోగం. వ్యాపారులకు యథాతథం.

**మీనం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. రుణాలు చేయాల్సి వస్తుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# ఎన్ని కష్టాలొచ్చినా నిరుపేదల పథకాలకు ప్రాధాన్యత



కేక్ కట్‌చేసి నాలుగు సంవత్సరాల సంబరాలు జరుపుకుంటున్న ఎంఎల్ఎ బియ్యపు మధుసూధనరెడ్డి

## శ్రీకాళహస్తిలో నాలుగేళ్ల సంబరాలు

## కేక్ కట్ చేసిన ఎంఎల్ఎ

**శ్రీకాళహస్తి,మే 30 ప్రభాతవార్త:** 'నాలుగేళ్లు ఎన్నో కష్టాలు,ఎన్నో నష్టాలు,ఎదురు దెబ్బలు, ప్రతిపక్షాల విమర్శలు ఎదురైనా వెన్ను చూపని ధీరుడు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు. మంగళవారం వైఎస్సార్సీ ప్రభుత్వం నాలుగేళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా స్థానిక వైఎస్సార్సీ కార్యాలయంలో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సంబరాలను ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి అభిమానులకు తినిపించారు. పార్టీ కార్యాలయాన్ని చక్కగా ముస్తాబు చేసారు. మహిళలు,మైనారిటి నాయకులు, దళిత,గిరిజన నాయకులకు ఎంఎల్ఎ కేక్ తినిపించారు.

**నిరుపేదల సంక్షేమ పథకాలకే ప్రాధాన్యత:** విభజన రాష్ట్రంలో నిరుపేదల సంక్షేమానికే ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రాధాన్యత ఇచ్చారని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి వివరించారు. ఆర్థిక ఇబ్బందులున్నా నిరుపేదలకు ఇచ్చిన హామీ మేరకు క్రమం తప్పకుండా నిధులు అందిస్తున్నారని వివరించారు.రాష్ట్ర ఖజానాను ఘనత వహించిన దేశం నాయకుడు నారాచంద్రబాబు నాయుడు ఖాళీ చేసి పోతే నిరుపేదల అభ్యున్నతి ఎలా సాధ్యమౌతుందని ప్రశ్నించారు. అయినా తిప్పలు పడి నిరుపేదలకు ఇచ్చిన వరాలను అమలుచేస్తున్న కనిపించే దేవుడు జగనన్న అన్నారు.
రైతులకు ఇచ్చిన వరాన్ని అమలు చేసారు. ఇక విద్యార్థులకు విద్యాదీవెన, ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలకు దీటుగా తీర్చి దిద్దుటకు కంకణం కట్టుకొని బాగు చేసారన్నారు. ఇక మైనారిటిలకు సకల సదుపాయాలు కల్పించారన్నారు. కరోనా కాలంలో నిరుపేదలను ఆదుకున్న ఒకే ఒక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. అన్ని వర్గాలోని నిరుపేదలను ఆదుకొనుటకు పథకాలు రూపొందించి వారి ఖాతాల్లో సరాసరి నిధులు అందిస్తున్న పారదర్శక ముఖ్యమంత్రి దేశంలో మరొకరు లేదన్నారు.ప్రభుత్వం అందించే పథకాల్లో దళారుల ప్రమేయం లేకుండా లబ్దిదారుల ఖాతాలకు సరాసరి నిధులు జమచేసిన జన నాయకుడు జగన్మోహన్‌రెడ్డి అన్నారు.ఇలా ఒకటేమిటి నాలుగు సంవత్సరాలుగా చెప్పుకోలేనన్ని పథకాలను నిరుపేదల కోసం రూపొందించి విన్నూత్నంగా అమలు చేసిన ఘనత జగన్మోహన్‌రెడ్డిదే అన్నారు.

**పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి:** నాలుగేళ్ల పాటు విన్నూత్న పథకాలతో ప్రజారంజకంగా పరిపాలిస్తున్న జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలు, నాయకులు, వాలంటీర్ల మీద ఉందని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు. ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు అందించారన్నారు. ఈ విషయం లబ్దిదారులను చైతన్య పరచాలని సూచించారు. మళ్లీ జగన్మోహన్‌రెడ్డికే అవకాశం కల్పించాలని నిరుపేదల జీవితాల రూపు రేఖలు మార్చేస్తారని వివరించాలన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి సభ్యుడు మున్నారాయల్, మైనారిటి నాయకుడు గోరా,వసంత కుమార్ గౌడ్ భారీ ఎత్తున మహిళలు పాల్గొన్నారు.



# ఘాట్‌లో ప్రమాదాల నివారణకు చర్యలు

## 'వార్త'కథనంపై కదిలిన పోలీస్, టిటిడి విజిలెన్స్

## అనంతపురం రేంజ్ డిఐజి ఆదేశాలతో ఇక కఠిన చర్యలు

## వేగనియంత్రణపై వాహనదారులకు అవగాహన

**తిరుమల,మే30ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనార్థమ్ తిరుమలకు వచ్చి తిరుగు ప్రయాణంలో తిరుపతికి దిగివెళ్లే మొదటిఘాట్‌లో పూర్తిస్థాయిలో ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టే దిశగా తిరుపతి జిల్లా పోలీసు యంత్రాంగం, టిటిడి విజిలెన్స్‌సెక్యూరిటీ విభాగం శ్రీకారం చుట్టింది. ఘాట్‌రోడ్లపై ప్రమాదాలు జరగకుండా చూడటమే లక్ష్యంగా రవాణావిభాగం సహకారం తీసుకోనున్నారు. దేశంలోనే అనేక ప్రాంతాల నుంచి సొంత వాహనాల్లో, ట్యాక్సీవాహనాల్లో తిరుమలకు వచ్చే యాత్రికులు వాహనడ్రైవర్ల అనుభవం, అవగాహన లేకపోవడంతోనే ప్రమాదాలు జరుగుతున్నాయనేది స్పష్టమవుతుంది. ఈ నేపథ్యంలో డ్రైవర్ల అనుభవంతో బాటు తిరుమల ఘాట్‌రోడ్లపై వాహనాలునడిపే విధానంపై అవగాహన కల్పించేందుకు తిరుమల పోలీసులు ఇప్పుడు సంసిద్ధమయ్యారు. ఇందుకోసం సంయుక్తంగా అనుసరించాల్సిన వ్యూహంపై మంగళవారం ఉదయం తిరుమలలోని ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో తిరుమల అదనపు ఎస్పీ మునిరామయ్య, ట్రాఫిక్ డిఎస్పీ కొండయ్య, ఎంవిఐ కుసుమ, ఏవిఎస్ఒలు సాయి గిరిధర్, శివయ్య మీడియా ప్రతినిధులతో సమావేశమయ్యారు. తిరుమల ఘాట్‌లో ప్రమాదాల నియంత్రణకు తీసుకోనున్న చర్యలపై వివరించారు. సోమవారం మధ్యాహ్నం తిరుమల మొదటిఘాట్‌లో కర్ణాటక రాష్ట్రం ముళబాగల్ శ్రీనివాసపురంకు చెందిన 13మంది భక్తుల టెంపోవాహనం అదుపుతప్పడం, ఇద్దరికి బలమైన గాయాలవడంతో ప్రమాదాలపై సంచలనం రేకెత్తించింది. దేవుని దయతో పెద్దప్రమాదం జరగనప్పటికీ వరుసగా మొదటి ఘాట్‌లో ప్రమాదాలు జరుగుతుండటంతో భక్తుల్లో ఆందోళన వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో మంగళవారం "వార్త" దినపత్రికలో "నియంత్రణ లేని వేగం-మలుపుల్లో అవగాహనలేక ప్రమాదాలు, తిరుమల మొదటి ఘాట్‌లో అదుపుతప్పుతున్న వాహనాలు"ప్రత్యేక కథనం ప్రచురితమైంది. ఈ కథనంపై అనంతపురం రేంజ్ డిఐజి ఆర్ఎన్ అమ్మిరెడ్డి, తిరుపతి జిల్లా ఎస్పి పి.పరమేశ్వరరెడ్డి తీవ్రంగా స్పందించారు. వెంటనే ఘాట్‌లో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలిచ్చారు. దేశంలోని అనేక రాష్ట్రాల నుంచి వస్తున్న యాత్రికులు తమతమ సొంతవాహనాల్లో రావడం, కొందరు ప్రైవేట్ ట్యాక్సీలపై ఆధారపడి తిరుమలకు వస్తున్నారు. ఈ డ్రైవర్లందరికీ తిరుమల ఘాట్‌లో వాహనాలను ఎలా నడపాలి, ఎంత వేగంతో వెళ్లాలి అనే విషయాలపై అవగాహన లేదు. పైగా కొందరు వాహనాల డ్రైవర్లు తమ ఇష్టారాజ్యంగా వాహనాలను నడుపుతున్నారు. ఇప్పుడు వరుస ప్రమాదాలతో టిటిడి అధికారులేగాక పోలీసుఅధికారులు కూడా ఒకింత అసహనం చెందుతున్నారు. దీనిపై టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. వార్త పత్రికలో కథనంపై మంగళవారం ఉదయం తిరుమలలో పోలీసు, విజిలెన్స్,రవాణా విభాగం అధికారులు సంయుక్తంగా సమావేశం నిర్వహించి అలిపిరి తనిఖీ కేంద్రంలో, తిరుమలలో జిఎన్‌సి టోల్‌గేట్ వద్ద డ్రైవర్ లైసెన్స్, వాహనం కండిషన్ తదితరాలు తనిఖీ చేసిన తరువాత ఘాట్‌లో వాహనాలను అనుమతించేలా చూడనున్నారు.
వాహనాలను నడిపే సమయంలో సెల్‌ఫోన్ డ్రైవింగ్, వేగంగా నడపడం, లోయలను వీక్షిస్తూ నడపడం వంటివి జరుగుతున్నాయి. మొదటి ఘాట్‌లో మోకాలిపర్వతం దాటిన తరువాత వరుసగా ఆకస్మిక తనిఖీలు చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఎక్కడైనా, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి వాహనాలను నడిపినట్లు గుర్తిస్తే ఆ వాహనాలను ఎప్పటికీ తిరుమలకు నో ఎంట్రీ చేయాలని నిర్ణయించారు. ఇవన్నీ కఠినంగా అమలు చేస్తే తిరుమల ఘాట్‌లో ప్రమాదాలు జరగకుండా చూసే అవకాశం కలుగుతుంది.
మొత్తంమీద "వార్త"కథనంతో తిరుమల ఘాట్ రోడ్లపై ప్రమాదరహిత ప్రయాణం జరిగేలా చూడటం అభినందనీయం.



# గరుడవాహనంపై గోవిందరాజులు

**తిరుపతి,మే 30 ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుపతినగరంలోని గోవిందరాజస్వామి ఆలయంలో అత్యంత వేడుకగా జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఐదవరోజు మంగళవారం రాత్రి గోవిందరాజులు గరుడుని అధిరోహించి భక్తులకు అభయమిచ్చాడు. 108 దివ్యదేశాలలో గరుడ సేవకు ఎంతో ప్రాధాన్యత ఉంది. తనను శరణు జొచ్చిన భక్తులకు తానున్నానంటూ గరుడునిపై రావడం ముక్తిదాయకం. రాత్రి వేడుకగా గోవింద నామస్మరణలతో గోవిందాజుని గరుడసేవ జరిగింది. మంగళవారం ఉదయం స్వామివారి వాహనసేవలో భాగంగా మోహినీ అవతారంలో స్వామివారు ఆకర్షిభరితుడూగా భక్తులను కటాక్షించారు. ఆలయ మాఢవీధుల్లో ఊరేగగా భక్తుల గోవిందనామస్మరణలతో కర్పూరనీరాజనం పట్టారు. గజరాజులు ముందు నడుస్తుండగా భక్తజన బృందాలు చెక్కభజనలు,కోలాటాలతో, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి వాహన సేవ వైభవంగా జరిగింది.

# సిఎం జగన్ పాలనపట్ల ప్రజలు సంతృప్తి



సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి బొకేతో అభినందనలు తెలియజేసిన వైఎస్సార్సీ నేత, మాజీ మంత్రి శిద్ధా రాఘవరావు, శిద్ధా వీరవెంకట సుధీర్‌బాబు

## ప్రజలకు సంక్షేమ పాలన అందించడంలో రాజీ పడలేదు

## నాలుగేళ్లు పూర్తిచేసుకున్న సిఎంకు అభినందనలు

## వైఎస్సార్సీ నేత, మాజీ మంత్రి శిద్ధా రాఘవరావు

**ఒంగోలు, మే30, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో సిఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలు సంతృప్తిగా ఉన్నారని, వైఎస్సార్సీ నేత, మాజీ మంత్రి శిద్ధా రాఘవరావు పేర్కొన్నారు.. ప్రజలకు సంక్షేమ పాలన అందించటంలో ప్రభుత్వం ఎక్కడా రాజీపడలేదని, కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వటం జరిగిందన్నారు.. ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా చూశారని, సిఎం పాలన పట్ల ప్రజలు పూర్తిసంతృప్తితో ఉన్నారని శిద్ధా పేర్కొన్నారు. సిఎంగా నాలుగేళ్ల పూర్తిచేసుకున్న సందర్భంగా సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. 2019 ఎన్నికల ముందు ప్రకటించిన మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలను దాదాపుగా నాలుగేళ్ల పాలనాకాలంలో అమలు చేసిన జగన్ మోహన్‌రెడ్డి చరిత్ర సృష్టించారన్నారు.. ప్రజలకు ఇచ్చిన మాటను కచ్చితంగా అమలు చేస్తున్న సాహసం ఈ దేశంలో సిఎం జగన్ ఒక్కరికి మాత్రమే ఉందని పేర్కొన్నారు.. 17మంది ఎస్సీ, ఎస్టీ, బిసిలకు ఎమ్మెల్సీ పదవులు ఇచ్చారని, వారిలో కొందరు అట్టడుగు వర్గంలో ఉన్నవారుకూడ ఉన్నారని శిద్ధా తెలిపారు. ఇంకా 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ఆ పదవులు కూడ ఇచ్చారన్నారు. నాడు ప్రజలు జగన్‌పై పెట్టుకున్న నమ్మకాన్ని ఆయన నిలబెట్టుకున్నారని చెప్పారు.. పాదయాత్రలో వచ్చిన సమస్యలన్నీ విని మ్యానిఫెస్టోలో పెట్టారన్నారు.. పరిపాలనను గ్రామస్థాయిలోకి తీసుకెళ్లటం, రైతు లకు అవసరమైన పథకాలను పొలంగట్టుదాకా తీసుకెళ్లిన ఘనం సిఎం జగన్‌దే అన్నారు.. మాటలు చెప్పి కాలం గడిపే చంద్రబాబు లాంటి మనిషి జగన్ కాదని, ఆయన చేతల మనిషని కొనియాడారు.. ఎన్నడూ, ఎవరూ ఆలోచన చేయని విధంగా సిఎం జగన్ సంక్షేమ పథకాలను అందిస్తూ, సంక్షేమ పథకాల లబ్ధి ఎటువంటి దళారీ వ్యవస్థ లేకుండా, నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమ చేస్తున్నారని అన్నారు. అన్నివర్గాల సంక్షేమం, అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తూ ప్రజారంజక పాలనను అందిస్తున్నారని అన్నారు..సిఎం జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో రాష్ట్రం, దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందన్నారు. జగన్ సిఎంగా 4 సంవత్సరాల కాలంలో ఎన్నో అవాంతరాలను, ఒడిదుడుకులను ఎదుర్కొన్నా, ప్రజలకు సంక్షేమపాలన అందించటంలో రాజీ పడలేదన్నారు.. అన్నివర్గాలవారికి న్యాయంచేస్తూ ఇచ్చిన మ్యానిఫెస్టోని తూచాతప్పకుండా అమలు చేసిన ఘనత సిఎం జగన్‌మెహన్‌రెడ్డికే దక్కిందని అన్నారు.

## జూన్ 7న మహారాష్ట్రలో శ్రీవారి ఆలయానికి భూమిపూజ

**తిరుమల,మే 30ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి సేవలు, కైంకర్యాలను మహారాష్ట్ర ముంబైలోని భక్తులకు మరింత చేరువచేయడానికి వీలుగా అక్కడ ఆలయాన్ని నిర్మించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించింది. ఇందుకు 10 ఎకరాల స్థలాన్ని మహారాష్ట్ర ప్రభుత్వం టిటిడికి కేటాయించడం, 70కోట్ల రూపాయల అంచనాతో నిర్మించనున్న దేవదేవుని ఆలయానికి రేమాండ్స్ సంస్థ అదినేత సింఘానియా ముందుకు రావడం విదితమే.గతంలో ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేయాలని నిర్ణయించినా వాయిదాపడింది. ఎట్టకేలకు జూన్ 7వతేదీ ఆలయ నిర్మాణానికి భూమిపూజ ముహూర్తం ఖరారుచేశారు. తాజాగా మహారాష్ట్ర ముఖ్యమంత్రి పడ్నీవీస్‌ను టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆలయ నిర్మాణ భూమిపూజకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా తిరుమల స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. మహారాష్ట్ర నవీముంబైలోని ఉల్వేనోడ్ సెక్టార్ 12లో ఈ ఆలయాన్ని నిర్మించనున్నారు. టిటిడికి మహారాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన స్థలం సుమారు 500కోట్ల రూపాయలు ఉంటుందని అంచనా. దాతల సహకారంతో ఆలయాన్ని నిర్మించి మహారాష్ట్ర ప్రాంత భక్తులకు వేంకటేశ్వరస్వామివారి సేవలను మరింత చేరువచేయనున్నారు.



## త్రిసూర్‌లోని వైద్యరత్న ఆయుర్వేద సంస్థల సేవల పరిశీలన

**తిరుమల,మే 30ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానంకు అనుబంధంగా తిరుపతిలో నడుపబడుతున్న ఎస్వీ ఆయుర్వేద వైద్యకళాశాల, ఆస్పత్రి, ఫార్మశీలకు సంబంధించి మరింత మెరుగైన సేవలందించేందుకు వీలుగా టిటిడి అధికారుల బృందం కేరళ రాష్ట్రం త్రిసూర్‌లోని వైద్యరత్న ఆయుర్వేద సంస్థలలో అందించే సేవలను పరిశీలించారు.కేరళలో ఆయుర్వేద ఆస్పత్రులు, ఫార్మశీల సందర్శన, సేవల తీరు, రోగులకు అందించే ఆయుర్వేద వైద్యం తదితర వాటిని పరిశీలించనున్నారు. ఈ మేరకు మంగళవారం టిటిడి తిరుపతి జెఇఒ సదాభార్గవి, సిఎఒ శేషశైలేంద్ర, ఆయుర్వేద ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రేణుదీక్షిత్‌తో కలిసి సందర్శిస్తున్నారు. ఆస్పత్రి వైద్యసేవల వివరాలు తెలుసుకున్నారు.

# సుబ్రమణ్య స్వామికి విశేషాభిషేకాలు



షణ్ముఖ స్వామికి ప్రత్యేక అలంకారాలు

## విశేషాలంకారాలు, అభిషేకాలు, తన్మయత్వంలో భక్తులు

సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిటలాడుతున్నాయి.ఈ నేపథ్యంలో మంగళవారం శ్రీకాళహస్తి పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయం అలాగే శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం, శ్రీకాళహస్తీశ్వరాలయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి,ఆలయంలోని వల్లిదేవసేన సమేత చెంగల్వరాయస్వామి ఆలయంలో విశేషాభిషేకాలు నిర్వహించారు. ముఖ్యంగా తేరువీధిలో వెలసిన 'షణ్ముఖ స్వామి' ఆలయంలో స్వామికి షోడశాభిషేకాలు నిర్వహించారు. వందలాది లీటర్ల పాలు, పెరుగు,తేనే,విభూది,గంధం, కుంకుమ, పసుపు, సకల సుగంధ ద్రవ్యాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు.చూపరులను ఇట్టు ఆకట్టుకునే రీతిలో అర్చకులు ప్రసాద్,మురళిలు తీర్చి దిద్దుతున్నారు.

**షణ్ముఖ స్వామి ఆలయానికి పోటెత్తున్న భక్తులు:** శ్రీకాళహస్తి పట్టణంలోనూ, ఆలయంలో పలు సుబ్రమణ్యం స్వామి ఆలయాలున్నాయి. అయితే తేరువీధిలో ఆలయప్రధానార్చకులు స్వర్గీయ బాబు గురుకుల్స్‌కు చెందిన ఆలయం షణ్ముఖ స్వామి ఆలయం. ఇక్కడ సుబ్రమణ్యం స్వామి ఆరు ముఖాలతో వెలసి దర్శనమిస్తున్నారు.ఈ ఆలయం పట్టణ నడిబొడ్డులో ఉండటంతో ఇక్కడకు పట్టణ నలు మూలల నుంచి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. భక్తులు ప్రతి ఒక్కరు పాలను, పెరుగును అందిస్తున్నారు. వాటితో అభిషేకాలు నిర్వహిస్తున్నారు.ఇక ఇక్కడ స్వాములు నిర్వహిస్తున్న అలంకారాలు ఇట్టే ఆకట్టుకుంటున్నాయి.ఇక భక్తులు వచ్చిన వారికి దాన ధర్మాలు చేస్తున్నారు. ఇక్కడ వెలసిన వినాయకుడు మహిమాన్వితుడని చెబుతారు.
ఉదయం సూర్యోదయం నుంచి రాత్రి 9గంటల వరకు ఈ ఆలయంలో విశేష పూజలు, అలంకారాలు నిర్వహిస్తున్నారు.కాగా ఆలయంలోని రంగుల గోపురం పక్కనే వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ముఖ్యంగా ఇక్కడి ఆలయాల్లో కణితలు వచ్చిన వారు స్వామికి బెల్లం ముద్దలను నైవేద్యంగా పెట్టి పట్టణ నడిబొడ్డులోని నారద పుష్కరణిలో వేస్తున్నారు. కొన్ని వారాలకు వారికి నయం అవుతుందనే నమ్మకం ఉంది.తేరువీధిలోని ఆలయంలో పూజలను పూజారులు ప్రసాద్, మురళిలు చక్కగా నిర్వహిస్తున్నారు.

# మోసపూరిత హామీలు ఇవ్వడం చంద్రబాబు నైజం?



మంగళవారం బొబ్బిలిలో బైక్‌ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

## ఎమ్మెల్యే శంబంగి

## చంద్రబాబు వ్యాఖ్యలకు నిరసనగా భారీ బైక్ ర్యాలీ

**బొబ్బిలి, మే30 (ప్రభాత వార్త) :** మోసపూరిత హామీలతో ప్రజలను మరోసారి మోసం చేయాలని టిడిపి ప్రయత్నిస్తుందని స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమరావతిలో పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడంపై చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మంగళవారం బొబ్బిలి నియోజకవర్గ వైఎస్ఆర్సీ శ్రేణులతో కలిస పెద్ద ఎత్తున భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. గతంలో చంద్రబాబు 600 హామీలు ఇచ్చి ఆరు హామీలను కూడా అమలు చేయకుండా మరోసారి ప్రజలను మోసం చేయాలనే దృక్పథంతో మహానాడులో మోసపూరిత మేనిఫెస్టోను విడుదల చేశారని ఆరోపించారు. రాష్ట్రప్రభుత్వం ప్రజలకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తే సమాది పూడ్చడానికి ఉపయోగపడుతుందని మాట్లాడడం చంద్రబాబు అహంకారానికి నిదర్శనమన్నారు. నోరు అదుపులో పెట్టుకోకపోతే 2024ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మున్సిపాలిటీ/మండలాలు చైర్మన్లు, వైస్ చైర్మన్లు, వార్డు కౌన్సిలర్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, జేసిఎస్ కన్వీనర్లు, వైయస్ఆర్‌సీపీ శ్రేణులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# రెండోఘాట్‌లో కొండను ఢీకొన్న కారు

**తిరుమల,మే 30ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి నుంచి తిరుమలకు వచ్చే రెండోఘాట్‌లో రెండవ మలుపువద్ద మంగళవారం రాత్రి యాత్రికుల కారు అదుపుతప్పి కొండను ఢీకొంది. ఈ ప్రమాదంలో కారునడుపుతున్న భక్తుడికి తీవ్రంగా గాయాలయ్యాయి. తెలంగాణాకు చెందిన నలుగురు భక్తులు మంగళవారం రాత్రి తిరుమలకు వస్తుండగా రెండో ఘాట్‌లో అదుపుతప్పి కొండగోడను ఢీకొంది. ఈ సంఘటనలో కారు ముందుభాగం ధ్వంసమైంది. ప్రమాదం జరిగిన వెంటనే విజిలెన్స్, రోడ్డు క్లియరెన్స్‌పార్టీ సిబ్బందిచేరుకుని కారును తిరుపతికి తరలించారు.

# మళ్లీ రాష్ట్రానికి సిఎంగా జగనన్ననే ఎన్నుకుంటారు



వైఎస్సార్సీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన నాలుగేళ్ల పూర్తయిన సందర్భంగా జరిగిన సంబరాల్లో మెరుగ నాగార్జున,సజ్జల, ఉమ్మారెడ్డి,లేళ్ల తదితరులు

**విజయవాడ,మే30,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రభుత్వం నాలుగేళ్లు పూర్తి చేసుకుంది. దీంతో వైకాంగ్రెస్ పార్టీ శ్రేణులు రాష్ట్ర వ్యాప్తంగా భారీగా సంబరాలునిర్వహించాయి.అన్నదానాలు,రక్తదానాలు చేసాయి. ఈ క్రమంలోనే వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో ప్రభుత్వం నాలుగేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా అత్యంత వైభవంగా పార్టీ కార్యకర్తలు నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వ సలహదారులు సజ్జల రామకృష్ణారెడ్డి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం ఆయనతో పాటుగా కార్యకర్తలు ఏర్పాటు చేసిన భారీకేక్‌ను మంత్రి మెరుగ నాగార్జున, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి,శాసన మండలిలో ప్రభుత్వ చీఫ్‌విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వరరావు,ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, నవరత్నాలు కమిటీ వైఎస్ ఛైర్మన్ నారాయణమూర్తి తదితరులుకోసారు. ఈసందర్భంగా మంత్రి మేరుగు నాగార్జున మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాలు వారికి న్యాయం చేస్తూ, ఇచ్చిన మేనిఫెస్టో తూచా తప్పకుండా అమలు చేసిన ఘనత సిఎం జగన్‌కే దక్కిందన్నారు. చంద్రబాబు మ్యానిఫెస్టోని అమలు చేయలేక చివరికి దాన్ని కనపడకుండా చేసారని విమర్శించారు.జన్మభూమి కమిటీల పేరుతో రాష్ట్రాన్ని ప్రజలను దోచుకున్నారన్నారు. పేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తున్నా అడ్డుకుంటున్నా రన్నారు. రైతు రుణమాఫీ, డ్వాక్రా రుణ మాఫీ,ఇంటికో ఉద్యోగం అంటూ మోసం చేసిన మనిషి చంద్రబాబు అన్నారు.ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ సిఎం జగన్ నాలుగేళ్లలో ఏం అభివృద్ధి చేసారో,ఎంత సంక్షేమం అందించారో లబ్ధిపొందిన ప్రతి కుటుంబానికి తెలుసునన్నారు, వైఎస్సాఆర్ పార్టీ కార్యకర్తలంతా జగన్ కుటుంబ సభ్యులు అన్నారు. చరిత్ర మనకి ఒక అవకాశం ఇచ్చిందన్నారు. మనం జనానికి ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నందునే మనం జనం ధైర్యంగా జనంలోకి వెళ్లగలుగుతుందన్నారు.చంద్రబాబు పొత్తులతో పాచికలు వేస్తుందన్నారు. ఎపి ప్రజలేకాదు, వైఎస్సార్సీ కార్యకర్తలుకూడా అప్రమత్తంగా ఉండాలినసమయం ఇదన్నారు. ఉమ్మారెడ్డి మాట్లాడుతూ మాటలు చెప్పి కాలం గడిపే నేత జగన్ కాదన్నారు.అందుకే ఆయన నాలుగేళ్ళలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసారన్నారు.ప్రజలు మళ్లీ, మళ్లీ సీఎంగా జగన్నే ఎన్నుకుంటారన్నారు.రైతులకు అవసరమైన పథకాలను పొలం గట్టు వరకు తీసుకుని వెళ్ళిన ఘనత జగన్‌దన్నారు.చంద్రబాబు బూటకపు వాగ్దానాలను ప్రజలు నమ్మరన్నారు. ఇక రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలోను మంత్రులు, ఎంఎల్ఏలు, స్దానిక సంస్దల నేతల ఆధ్వర్యంలో సీఎం జగన్ పాలన నాలుగేళ్లు ముగిసినందుకు భారీ స్థాయిలో ఉత్సవాలను,వేడుకలు నిర్వహిం చారు.పలు ప్రాంతాల్లో జగన్ చిత్రపటానికి పాలాభిషేకరం చేసారు.

# తిరుపతి-కొల్హాపూర్ ఎక్స్‌ప్రెస్ బెలగాం వరకే..

**గుంతకల్లు రైల్వే, మే 30 ప్రభాతవార్త:** రాయలసీమ జిల్లాల మీదుగా.. ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు అయిన తిరుపతి, కొల్లాపూర్‌ల మధ్య తిరిగే హరిప్రియ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను బెలగావి-కొల్హాపూర్‌ల మధ్య పాక్షికంగా రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. నైరుతి రైల్వే హుబ్లీ డివిజన్ పరిధిలోని ఉగర్ ఖుర్ద్-విజయనగర్‌ల మధ్య 18.5 కిలోమీటర్ల డబ్లింగ్ రైలు మార్గాన్ని రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధాన పరిచే ప్రీ-నాన్ ఇంటర్ లాకింగ్, ఇంటర్ లాకింగ్‌సాంకేతిక పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నందున ఈ మార్గంలో తిరుపతి నుంచి కొల్హాపూర్ వెళ్లే నెంబర్ 17415 హరిప్రియ ఎక్స్‌ప్రెస్ రైలును జూన్ 05 వరకు, అలాగే కొల్హాపూర్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 17416 హరిప్రియ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను 06 వరకు ఇరువైపులా తొమ్మిదేసి రోజులచొప్పున బెలగాని-కొల్హాపూర్-బెలగావిల మధ్య పాక్షికంగా రద్దు చేశారు.దీంతో తిరుపతి-కొల్హాపూర్-తిరుపతిలమధ్య తిరిగే హరిప్రియ ఎక్స్‌ప్రెస్ జూన్ 6 వరకు తిరుపతి-బెలగాంల మధ్య మాత్రమే తిరుగుతుంది.

వార్త

ప్రార్థనకు ముఖ్యమైంది
హృదయం కాని, కంఠం కాదు.

-గాంధీజీ

# ప్రజారోగ్యాన్ని పీల్చేస్తున్న పొగాకు!


'రో జామొక్కకు ముళ్లు, మొగ్గలుంటాయి. ముళ్లు గుచ్చుకున్నప్పుడు నొప్పి కలుగుతుంది. మొగ్గలు లభించినప్పుడు ముఖం వికసిస్తుంది. ఈ వికారవికాసాలు ఆయావ్యక్తుల మనోభావాలపై ఆధారపడి ఉంటాయి. ప్రజాసంక్షేమం కోసం అభ్యున్నతి కోసం ప్రభుత్వంచేసే చట్టాలు కొందరికి బాధ కలిగించవచ్చు. మరికొందరికి మరెంతో ఊరట చేకూర్చవచ్చు. పాలకులు ఇలాంటి విషయాల్లో సమగ్ర అధ్యయనం చేసి తాము చేసే చట్టాల వల్ల ఎవరికి ఉపయోగం? మరెవరికి నష్టం? నష్టపోయినవారిని ఎలా ఆదుకోవాలి? అమలులో సాధక బాధకాలు, సాధ్యాసాధ్యాలు, అసలు చట్టాన్ని అమలుచేసే సామర్థ్యం, అందుకు తగిన సిబ్బంది ఉందా? తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించి చట్టం చేయాలి. బహిరంగప్రదేశాల్లో పొగ తాగడాన్ని నిషేధిస్తూ కేంద్ర ప్రభుత్వం చేసిన చట్టం సమగ్ర అధ్యయనం అనంతరమే చేశారా? అనే అనుమానాలు కలుగకతప్పదు. దాదాపు రెండున్నర దశాబ్దాలు దాటినా నేటికీ ఆ చట్టం అమలు కావడంలేదు. అమలయ్యే అవకాశాలు కనుచూపు మేర కన్పించడంలేదు. కానీ ఈధూమపానం ప్రజారోగ్యంపై ఎంతటి తీవ్ర ప్రభావం చూపుతున్నదో, ఎన్నికోట్ల మంది రకరకాల వ్యాధుల బారినపడుతున్నారో, మరెందరు అసువులు బాస్తున్నారో. ధూమపానం, మద్యపానం రెండూ మానవజాతిని పట్టిపీడిస్తున్న భూతాలు. ఒకటి బ్రహ్మరాక్షసి అయితే మరొకటి పిశాచం. ఇందులో మరో వాదనకు తావులేదు. మద్యపానాన్ని పెంచిపోషిస్తూ, ఆదాయవనరుగా మలచుకుంటున్న పాలకులు ధూమపాన నియంత్రణ చర్యలకు శ్రీకారం చుట్టడంకొంతలో కొంత మేలని చెప్పొచ్చు. కానీ ప్రభుత్వం చేసిన చట్టాలు ఆచరణకు నోచుకోవడం లేదు. చుట్టా, బీడీ, సిగరెట్, హుక్కా, రూపురేఖవిలాసాల్లో వేరుగా కన్పించవచ్చునేమోకానీ అన్నింటికి మూలం పొగాకు. ప్రపంచవ్యాప్తంగా సంభవిస్తున్న మరణాలు అనారోగ్య కారణాల్లో ధూమపానం రెండోస్థానంలోకి ఎగబాకిందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. భారత్‌లో సగటున రోజూ ఐదువేల మందికిపైగా కొత్తగా ఈవ్యసనానికి బానిసలవుతున్నట్లు అనేక సర్వేలు వెల్లడిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా 130కోట్ల మందికి పైగా ధూమపానంలో మునిగి తేలుతుంటే భారతదేశంలో ఇరవైకోట్ల మంది పొగాకుకు అలవాటుపడ్డారు. ఇందులో బీడీలు తాగేవారే ఎక్కువమంది ఉన్నారు. బీడీలు సిగరెట్లు తాగడం సరదాగా ఆరంభమై తర్వాత అలవాటుగా మారిపోతున్నది. పదిహేనేళ్ల వయసులోనే ఇది ఆరంభంకావడం ఆందోళన కలిగించే అంశం. పొగ తాగేవారే కాదు వారు పీల్చివదిలిన పొగతో వారి చుట్టూ ఉన్న వారికి కూడా ప్రాణాంతక వ్యాధులు వ్యాపిస్తున్నాయి. పొగాకు ఉత్పత్తులను నియంత్రించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 2003లోనే చర్యలు ప్రారంభించాయి. ప్రత్యక్షంగా, పరోక్షంగా పొగాకు ఉత్పత్తుల ప్రకటనలకు ఫుల్‌స్టాప్ పెట్టించారు. సిగరెట్ పొగలో నాలుగువేల ఎనిమిదివందలకుపైగా విషవాయువులున్నాయని ఏనాడో గుర్తించారు. ఇవి అనేక రోగాలకు కారణాలవుతున్నాయి. ముఖ్యంగా కేన్సర్ విజృంభణకు పొగాకు కూడా ఒక కారణమనేది వెలుగుచూసింది. దేశవ్యాప్తంగా కేన్సర్ కేసుల్లో మూడోవంతు పొగాకువల్లనే వ్యాపిస్తున్నాయని వైద్య ఆరోగ్య నిపుణులే అంగీకరిస్తున్నారు. భారత్‌లో కేన్సర్ మరణాలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. 2020లోదాదాపు పద్నాలుగు లక్షల కేన్సర్ రోగులు నమోదు అయితే 2021 నాటికి పద్నాలుగు లక్షల ముప్పైవేలకుపైగా చేరుకున్నది. ఇదే పరిస్థితి కొనసాగితే 2026 నాటికి యేడాదికి ఇరవై లక్షల మంది కేన్సర్ వ్యాధినపడే అవకాశాలున్నాయని భారతీయ వైద్య పరిశోధనా మండలి అంచనా వేస్తున్నది. కేన్సర్ ఒక్కటే కాదు ఊపిరితిత్తులు, హృద్రోగాల్లాంటి ఎన్నో రోగాలకు ధూమపానం కేంద్రబిందువు అని వైద్య నిపుణుల అధ్యయనంలో తేలింది. పొగాకును పారద్రోలేందుకు పాలకులు కొంతశ్రద్ధ చూపుతున్నా కానీ అందువల్ల జీవనోపాధి కోల్పోతున్నవారి గురించి పట్టించుకోకపోవడం దురదృష్టకరం. బీడీకట్టల మీద భయంకొల్పే పుర్రెబొమ్మ, శవంబొమ్మ ముద్రించాలని ఇరవైఏళ్ల క్రితమే ఉత్తర్వులు ఇచ్చారు. దీంతో లక్షలాది మంది బీడీ కార్మికుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. జీవనోపాధి కోల్పోతున్నామని ఆందోళనకు దిగి రోడ్లపైకివచ్చారు. వాస్తవంగా బీడీ పరిశ్రమలు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో కోట్లాది మందికి బతుకుతెరువు ఇస్తున్నది. అడవుల్లో ఉన్న లక్షలాదిమంది గిరిపుత్రుల కుటుంబాలకు బీడీ ఆకుసేకరణ ప్రధాన ఆదాయ వనరుల్లో ఒకటి. కొన్ని శతాబ్దాలుగా అదొకకుటీర పరిశ్రమగా వర్ధిల్లుతున్నది. ఈ వాస్తవాలను పట్టించుకోకుండా బీడీ వినియోగం తగ్గించేందుకు ప్రయత్నం చేయడం అవివేకమే అనిపిస్తుంది. దీంతో వారంతా సంఘటితమైఆనాడు ఎదురుతిరగడంతో దీనికి రాజకీయ ఒత్తిడులు తోడుకావడంతో విరమించుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇక బహిరంగ ప్రదేశాల్లో ధూమపానాన్ని నిషేధిస్తూ చేసిన చట్టంలో ఎన్నో లొసుగులున్నాయి. అమలు చేసేందుకు అవసరమైన యంత్రాంగంలేదు. అసలు ఒక వ్యవస్థే లేదని చెప్పొచ్చు. మరొకపక్క లక్షలాది మంది రైతులు పొగాకు సాగుపై ఆధారపడి ఉన్నారు. ఆ కుటుంబాలు వీధిపాలు కాకుండాచూడాల్సిన బాధ్యత పాలకులపైఉంది. వారికి ముందుగా ప్రత్యామ్నాయం చూపించాలి. అప్పుడే దీనికి పరిష్కారం దొరుకుతుంది. అంతేకానీ అమలు చేయలేని, ఆచరణసాధ్యం కానీ చట్టాలు చేస్తే పాలకులు నవ్వుల పాలుకాక తప్పదు. పొగాకు విషకోరలనుంచి దేశ ప్రజలను విముక్తి చేసేందుకు జాతీయస్థాయిలో సమగ్ర వ్యూహాన్ని రూపొందించాలి. పొగాకు ఉత్పత్తులను, అమ్మకాలను, వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలి.

శత్రువులోని మంచిని, మిత్రుడిలోని చెడును సమదృష్టితో చూడగలవాడు మహాత్ముడు.



కన్ఫ్యూషియస్

మన జీవితాలను ప్రకాశవంతం చేసుకోవచ్చని మహాత్ముల జీవితాలు గుర్తు చేస్తాయి.



లాంగ్‌ఫెలో

## ప్రజావాక్కు



### గురివిందలు!

చంద్రబాబు పేరు చెబితే ఒక్క పథకమైనా గుర్తుకు వస్తుందా అనిమంత్రి బొత్స సత్యనారాయణ మరోసారి ఓ వెకిలి వ్యాఖ్య చేశారు. నిజానికి బొత్స చంద్రబాబుని విమర్శించిన ప్రతి సందర్భంలోనూ వోక్స్‌వాగన్ వాహన కర్మాగారం గుర్తుకువస్తుంది. ఆయన ఎంతో పట్టుదలతో, శ్రమించి వోక్స్‌వాగన్ కర్మాగార యజమానులను ఒప్పించి ఉత్తరాంధ్రకు ఆ పరిశ్రమను తీసుకువస్తే బొత్స నిర్వాకంతో వాళ్లువచ్చినదారినే పలాయనం చిత్తగించారు. అలాంటి ఘన చరిత్ర బొత్స గారిది. చంద్రబాబు పేరే అభివృద్ధికి చిరునామా! బొత్స బృందం వినాశనానికి బ్రాండ్ అంబాసిడర్లు. మీరాజకీయ చరిత్రలోమీరు, మీ కుటుంబం తప్పితే ఎవరికైనా మేలు జరిగిందా? మీరు నిర్వహిస్తున్న విద్యాశాఖలో ఖాళీలు ఎన్ని ఉన్నాయో చెప్పలేని అసమర్థులు మీరు! మీకు చంద్రబాబును విమర్శించే అర్హత లేదు.

-ఉప్పలపాటిరాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

### కృత్రిమ మేధస్సును ఆహ్వానిద్దాం

కృత్రిమ మేధ గురించి ప్రపంచవ్యాప్తంగా చర్చ జరుగుతుంది. దీనివలన విద్య, వైద్యం, ఆరోగ్యం, ఆటోమేషన్, పరిశోధన, రోబోటిక్ సర్జరీ, అంతరిక్షరంగంలో మానవ తప్పిదాలు తగ్గించడం వంటి లాభాలున్నాయి. ఇందులో ఇది రూపొందించడానికి అధిక ఖర్చు, సృజనాత్మక లోపం, ఒక్కోసారి తప్పుడు నిర్ణయాలు తీసుకోవడం, నిరుద్యోగం పెరగడం, మనిషిని సోమరిగా తయారు చేయడం, నీతి నియమాలు లోపించడం వంటి నష్టాలు కూడా ఉన్నాయి. కొత్తలో నష్టాలు చూసి బెదిరిపోవడం ఏ రంగంలోనైనా సహజమే. అందువలన నష్టాలు తగ్గిస్తూ, లాభాలు పొందేవిధంగాదేనినైనా మార్చుకోవడం మన చేతిలోనే ఉంటుంది. కావున కృత్రిమ మేధను ఆహ్వానిద్దాం.

-డి.జె.మోహనరావు, శ్రీకాకుళంజిల్లా

### ముఖ్యమంత్రి దృష్టి పెట్టాలి

రాష్ట్రంలో పరిశ్రమలకు ఇవ్వవలసిన ప్రోత్సాహకాలు ఎన్నికల కోడ్ తొలగిపోగానే విడుదల చేస్తామని పరిశ్రమల శాఖామంత్రి గుడివాడ అమర్‌నాథ్ గత ఫిబ్రవరి మాసంలో చెప్పారు. ఎన్నికల కోడ్ తొలగి మూడు మాసాలు అయినా ప్రోత్సాహకాలు విడుదల చేయలేదు. అప్పట్లో పత్రికలు దుష్ప్రచారం చేస్తున్నాయని, కోడ్ తొలగిన వెంటనే చెల్లిస్తామని మంత్రి నర్మగర్భంగా చెప్పారు. పెట్టుబడులు, పరిశ్రమలు రావాలంటే విశ్వసనీయత కీలకం. పాలకులు ఆ వాస్తవాన్ని విస్మరించరాదు.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ఎరువులపై సబ్సిడీ పెంచాలి

పోషక విలువలుగల ఎరువులపై ఇస్తున్నసబ్సిడీని తగ్గించాలని కేంద్రం నిర్ణయించడం రైతులపాలిట అశనిపాతం. రుతుపవనాల రాక ఆలస్యమవుతుందన్న వార్తలు రైతుల్లో గుబులు పుట్టిస్తున్న తరుణంలో ఇటువంటి నిర్ణయం వెంటనే ఉపసంహరించుకోవాలి. ప్రభుత్వ నిర్ణయం వలన ఎరువుల ధరలు పెరుగుతాయి. రైతులు ప్రకృతివైపరీత్యాలవల్ల విపరీతంగా నష్టపోతున్నారు. ముఖ్యంగా అకాలవర్షాలు, వర్షాభావ పరిస్థితుల వలన రైతులకు పెట్టుబడి వ్యయం కూడా లభించడం లేదు. ఎరువుల వాడకం అధికం కావడం వల్ల రైతుల పెట్టుబడి వ్యయం బాగా పెరిగిపోయింది. నీటి సౌకర్యాలు పెరిగినా ఆ మేరకు ఎరువులు, క్రిమిసంహారక మందుల వ్యయం తడిసి మోపెడు కావడం వల్ల రైతులకు వ్యవసాయం గిట్టుబాటుకావడం లేదు. సంప్రదాయ పద్ధతులను పాటించాలని రైతులకు వ్యవసాయ నిపుణులు ఎంత నచ్చచెప్తున్నా, వారు ఆధునిక పద్ధతుల పేరిట ఎరువుల వాడకానికే ప్రాధాన్యం ఇస్తున్నారు.

-సి.హెచ్.సాయిరుత్విక్, శ్రీకాకుళంజిల్లా

### మరింత లోతైన దర్యాప్తు జరపాలి?

మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్యకేసులో రోజురోజుకీ కొత్త కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ హత్యలో అమాయకులు ఎవరు, దోషులు ఎవరో తెలియని విచిత్ర పరిస్థితి నెలకొంది. న్యాయస్థానం సూచించిన విధంగా హత్య జరిగిన రోజు అక్కడ ఉన్నవారి, వివేకానందరెడ్డి కుటుంబ సభ్యుల ఫోన్లు స్వాధీనం చేసుకొని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కుట్రలో భాగస్వాములు ఎవరు, వారికి సహకరించిందెవరు, దోషులను రక్షిస్తున్నదెవరో తేల్చాలి? అమాయకులకు శిక్షపడ కూడదు. అలాగేదోషులు తప్పించుకోకూడదు. దర్యాప్తు తీరు, న్యాయస్థానాల ఉత్తర్వులు వ్యవస్థలపై నమ్మకం సన్నగిల్లేలా ఉన్నాయి.

-జి.ఆర్.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### వీర మరణం

ఇందిరాగాంధీ రాజీవ్‌గాంధీలు ప్రధాన మంత్రి పదవుల్లో ఉండి సైనికుల్లా పనిచేశారు. దేశానికి రక్షణ కవచంలా నిలిచారు. సైనికులు యుద్ధంలో మరణించినట్టుగానే వీరు కూడా దేశ సమైక్యత, సమగ్రతల కోసం జరిగిన యుద్ధంలో మరణించారు. దేశ శ్రేయస్సు కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన వీరిని నేటి పాలకులు అవమానించడం ఇప్పటికీ ధూషిస్తుండడం క్షమార్హంకాదు. మరణించిన వారి గురించి తప్పుగా మాట్లాడడం మంచిదికాదు.

-మిథునం, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# విలువలతో కూడిన విద్య అవసరం!

విద్య ప్రధాన లక్ష్యం విలువలను పెంపొందించడమే. దేశంలో అక్షరాస్యతను పెంచారు బాగానే ఉంది. కానీ విద్య విలువలు నేర్పించగలుగుతున్నారా? తల్లిదండ్రులు సైతం పిల్లలపై ప్రేమకు బదులుగా మితిమీరిన మొహం పెంచుకొని మా పిల్లలకు కష్టం నేర్పించకండి. విలువలు నేర్పించకండి. వాళ్లు బాధపడితే మేము తట్టుకోలేం అని అంటున్నారు. మా పిల్లలకు మార్కులు, ర్యాంకులు మాత్రమే కావాలని ఉపాధ్యాయులను అడుగుతున్నారు. ఉపాధ్యాయుడు బెత్తం పట్టుకున్న దశాబ్దం ఉపాధ్యాయుడు బెత్తం వదిలివేసిన దశాబ్దం గమనించండి. విద్యార్థులలో విలువలు తగ్గిపోయాయి. నేడు విలువల కోసం గురువు చేతిలో దెబ్బలు తినని విద్యార్థులు రేపు విలువలను పాటించకుండా పోలీసులతో లాఠీ దెబ్బలు తినేపరిస్థితి ఎదురుకావొచ్చు.

వి.వి.రమణ

అమెరికా జాతీయ స్వభావం వ్యాపారం, ధనార్జన. ఆంగ్లేయుల స్వభావం రాజకీయం, ఫ్రాన్స్ స్వభావం సౌందర్యోపాసన, జర్మనీ స్వభావం రాజ్యాకాంక్ష. ఇదే కోవలో భారత స్వభావం ఆధ్యాత్మికత. అందుకనే మన విద్య విలువలతో కూడి ఉంటుంది. ఒక దేశం ఎంత పెద్దదైనా, ఎంత ధనం ఉన్నా, ఎంతమంది శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు ఉన్నా వారిలో విలువలు లోపిస్తే సభ్యసమాజంగా పరిగణించబడదు. ప్రపంచంలోనే మొట్టమొదటి విశ్వవిద్యాలయం అయిన తక్షశిల మన అఖండ భారతదేశంలోనే ఉండేది. ఇక్కడ ఎంతో మంది ఇతర దేశాల నుండి సైతం వచ్చి మన గురువుల దగ్గర విలువలతో కూడిన విద్యను అభ్యసించారు. మరి నేడు మన గురువులు మన భావితరాల వారికి విలువలతో కూడిన విద్యను బోధించడానికి స్వేచ్ఛ కలిగి ఉన్నారా, వాటిని ఆచరణతో నేర్పించగలిగేవారేవరు? విలువలతో కూడిన విద్యను విద్యార్థులు, భావితరాల వారు నేర్చుకోలేకపోతే రాబోవు సమాజం అతిపెద్ద ఉపద్రవాన్ని ఎదుర్కొంటుందని ఎంతమంది మేధావులు గ్రహిస్తున్నారు. నేడు సమాజంలో కుటుంబ విలువలు, సామాజిక విలువలు, రాజకీయ విలువలు, మీడియా విలువలు, విద్య విలువలు ఇలా అన్ని రకాల విలువలు పతనం చెందుతూ ఉన్నాయి. వాటిని వ్యక్తి గమనించి మార్పు చెందుతున్నాడు. వ్యక్తి నుండి ప్రారంభమయ్యే మార్పు అతని ఆలోచనల నుండే ప్రారంభమవుతుంది. ఆలోచన ఆచరణగా మారుతుంది. ఆచరణ అలవాటుగా, స్వభావంగా, ఆ స్వభావమే వ్యక్తి వ్యక్తిత్వం అవుతుంది. విలువలతో కూడిన వ్యక్తిత్వాన్ని బోధించడానికి గురువులు మార్గదర్శకులుగా ఉంటారు. ఇక్కడ గమనించవలసిన విషయమేమిటంటే గురువులు బోధన ద్వారా విద్యార్థి లేదా వ్యక్తిలో కొంతవరకు మాత్రమే విలువలు పెంపొందించగలరు. అదే ఆచరణ ద్వారా పూర్తిస్థాయిలో విద్యార్థి లేదా వ్యక్తుల్లో విలువలను పెంపొందించవచ్చు. సామాజిక విలువలను గమనించినట్లయితే ఒక సమాజం ఆమోదించిన అంగీకరించిన, ఆదర్శాలు, నియమాలు, ప్రవర్తనలనే సామాజిక విలువలు అంటారు. మంచి విలువలు గల వ్యక్తుల వలనే మంచి సమాజం నిర్మాణం అవుతుంది. దేశం అభివృద్ధి 'విలువలతో' ముడిపడి ఉన్నది. మంచి విలువలు గల వ్యక్తులే దేశ ఆర్థిక అభివృద్ధికి ఆధారం. అభివృద్ధి చెందిన దేశాల చరిత్ర ఇదే తెలియచేస్తుంది. రెండో ప్రపంచ యుద్ధంలో సర్వనాశనమైన జర్మనీ, జపాన్లు రెండు దశాబ్దాలోనే మళ్లీ శక్తివంతమైన దేశాలుగా అభివృద్ధి చెందాయి. ఇది ఎలా సాధ్యంఅంటే కేవలం సామాజిక విలువలను బాధ్యతగా పాటించడం ద్వారా మాత్రమే సాధ్యమైంది. ఈ సామాజిక విలువల బోధన పూర్తిస్థాయిలో క్లాస్‌రూమ్‌లో బోధించే ఉపాధ్యాయుడే అయినప్పటికీ సమాజంలో ఉన్నత పదవులలో ఉన్నవారు 'విలువలను ఆచరణ ద్వారా' సమాజంలో ఉన్న వ్యక్తులకు నేర్పించాలి. పట్టణ లేదా మండలస్థాయి సమాజంలో పదవులలో ఉన్నవారిని మిగిలిన వ్యక్తులు అనుకరిస్తుంటారు. ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్న ప్రదేశంలో ఆ సమాజంలో ఉన్నత పదవిలో ఉన్న వ్యక్తి కారును రోడ్డు మధ్యలో ఆపి తన హోదాను ప్రతిరోజూ ప్రదర్శిస్తుంటే ట్రాఫిక్‌ని నియంత్రిస్తున్నచిన్న ఉద్యోగి భయంతో ఆ పదవిలో ఉన్న వ్యక్తిని ఏమీ అనలేనిస్థితిలో ఉండిపోతే, అది గమనిస్తున్న వ్యక్తులకు సామాజిక విలువల బాధ్యతను ఏవిధంగా నేర్పించినట్లు అవుతుంది. ఆ హోదాలో ఉన్న వ్యక్తి సామాజిక విలువలు నేర్పే గురువు అవ్వలేదు కదా. ఆ హోదాలో ఉన్న వ్యక్తి ట్రాఫిక్ రూల్స్‌ని పాటించి తన కారును పార్కింగ్ ప్లేస్‌లో ఉంచినట్లయితే అతన్ని గమనిస్తున్న వ్యక్తులకు ఆ ప్రాంతం వారికి సామాజిక విలువలు నేర్పించే గురువు ఆ



హోదాలో ఉన్న వ్యక్తే అవుతాడు కదా. ఇది విలువలతో కూడిన బాధ్యత. నేడు సమాజంలో చాలామంది గురువులు కాలేకపోతున్నారు. వీరిని దారిలో పెట్టవలసిన బాధ్యత ఆ హోదా ఇచ్చిన వారిదే. దేశంలో అన్ని రంగాలలో విలువల పతనాన్ని గమనిస్తున్నాం. ఎడ్యుకేషన్ విధానాలలో కూడా విలువలు తగ్గిపోతున్నాయి. ర్యాంకుల కోసమే విద్యను ప్రోత్సహిస్తున్నారు. మార్కుల కోసమే చదివిస్తున్నారు. తల్లిదండ్రులకు విద్య విలువలు అర్థమవ్వడం లేదు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి కంటే నేడు మనదేశంలో అక్షరాస్యత రేటు పెరిగింది. ప్రస్తుతం 70 శాతం కంటే ఎక్కువే. అయినప్పటికీ అవినీతి కూడా పెరిగింది. విద్యావంతులు అక్షరాస్యత రేటు పెరిగితే అవినీతి తగ్గాలి కదా. మరి ఎందుకు పెరిగింది. విలువలతో కూడిన విద్య లేనందునే. విద్య ప్రధాన లక్ష్యం విలువలను పెంపొందించడమే. దేశంలో అక్షరాస్యతను పెంచారు బాగానే ఉంది. కానీ విద్య విలువలు నేర్పించగలుగుతున్నారా? తల్లిదండ్రులు సైతం పిల్లలపై ప్రేమకు బదులుగా మితిమీరిన మోహం పెంచుకొని మా పిల్లలకు కష్టం నేర్పించకండి. విలువలు నేర్పించకండి. వాళ్లు బాధపడితే మేము తట్టుకోలేం అని అంటున్నారు. మా పిల్లలకు మార్కులు, ర్యాంకులు మాత్రమే కావాలని ఉపాధ్యాయులను అడుగుతున్నారు. ఉపాధ్యాయుడు బెత్తం పట్టుకున్న దశాబ్దం ఉపాధ్యాయుడు బెత్తం వదిలివేసిన దశాబ్దం గమనించండి. విద్యార్థులలో విలువలు తగ్గిపోయాయి. నేడు విలువల కోసం గురువు చేతిలో దెబ్బలు తినని విద్యార్థులు రేపు విలువలను పాటించకుండా పోలీసులతో లాఠీ దెబ్బలు తినేపరిస్థితి ఎదురుకావొచ్చు. అందుకనే మా పిల్లలకు విలువలు నేర్పించండి అని గురువులను అడగండి. తరువాత చదువు దానంతట అదే వస్తుంది. రాజకీయ రంగంలో విలువలను మనం గమనించినట్లయితే ప్రజాసేవకు రాజకీయరంగం ఒక మార్గం. విలువలతో కూడిన రాజకీయం ఉండాలి అని గాంధీజీ ప్రబోధించారు. ఇప్పటి కంటే గతంలో నిస్వార్థపరులైన రాజకీయ నాయకుల సంఖ్య ఎక్కువగా ఉండేది. స్వార్థం కోసం పార్టీలు మారే వారి సంఖ్య తక్కువగా ఉండేది. ప్రభుత్వ నేతలు విలువలు గలవారైతే మంచి జరుగుతుంది. రాజకీయంలో రావాలని వాటిలో విలువలు పెంచాలని డాక్టర్ అబ్దుల్ కలాం భావించేవారు. రాష్ట్రపతి పదవికి ఆయన ఎంత వన్నె తెచ్చారో మనమందరం చూశాం. రాజకీయాల విలువలను ఆచరణ ద్వారా భావితరాల వారికి నేర్పిన వారిలో ఆయన కూడా ఒక గురువే. 'నీవు ఒక వ్యక్తిని మార్పు చేయదలుచుకుంటే అతనికి ఉపన్యాసాలు ఇవ్వకు. అతనితో కలిసి పనిచేయి అన్నారు స్వామి వివేకానంద. ఇది కదా నిజమైన రాజకీయ విలువ. క్లాస్‌రూమ్‌లో గురువులు బోధించే రాజకీయ విలువలకు బయట కనపడే రాజకీయ విధానాలకు పొంతనే లేదు. సిద్ధాంతం పరంగా ఒక పార్టీ మరొక పార్టీపై విమర్శించుకోవడం సహజం. కానీ నేడు సిద్ధాంతంపరంగా విమర్శలు చేసుకోకుండా పూర్తిస్థాయిలో వ్యక్తిగత ద్వేషాలతో విమర్శలకు దిగుతున్నారు. వీటిని భావితరాల విద్యార్థులు గమనిస్తున్నారని అనుకోవడం లేదు. భావితరాల వారు వీళ్లను అనుకరిస్తారని రాజకీయ విలువలు పతనం అవుతున్నాయని పార్టీవాళ్లు గమనించాలి. మీడియాను అడ్డుపెట్టుకొని హెచ్చరికలు చేస్తున్నారు. ఒకరిపై ఒకరు పగ తీర్చుకోవడం కోసమే అధికారం కోసం పోటీపడుతున్నట్లుగా మీడియా ముందు మాట్లాడుతున్నారు. పార్టీ నాయకుల దృష్టిలోకి పడేందుకు ఆ పార్టీ అభ్యర్థులు ఎదుటి పార్టీ అభ్యర్థులకు వ్యక్తిగత ద్వేషాలతో కూడిన విమర్శకు దిగుతున్నారు. అన్ని రంగాల్లో విలువలను ఆచరణాత్మకంగా చేసి భావితరాల వారికి గురువుగా మారాలి. విలువలతో కూడిన మీడియాను మనం చూసినట్లయితే సాంకేతికత పెరిగిన ఈ కాలంలో మీడియా అత్యంత శక్తివంతంగా సమాజాన్ని ప్రభావితం చేసే సాధనం. ఇక్కడ సమాజంలో విలువలను పాటిస్తూ స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా, నిజాయితీగా, నిస్వార్థంగా వ్యవహరించి ఆచరణాత్మక విలువలను ప్రజలకు అందించాలి. స్వీయనియంత్రణ పాటిస్తూ ప్రజాప్రయోజనం, దేశ ప్రయోజనం కోసం పాటుపడాలి. విలువల గురించి సుప్రీంకోర్టు 2002లో వ్యక్తులు ఉన్నతులు కావాలంటే విలువల బోధన అవసరమని చెప్పింది. మనదేశంలో పుట్టినంతమంది మహానుభావులు మరేదేశంలో కూడా పుట్టలేదు. అయినా విలువలను ఆచరణలో ప్రస్తుత కాలంలో చూపించలేకపోతున్నారు. ●

# కార్మిక చట్టాల మార్పిడితో లాభమేనా?

ఆళవందార్ వేణు మాధవ్

ప్రపంచంలోని అతిపెద్ద పారిశ్రామికవేత్తలు భారతదేశంలో మరింతగా వ్యాపారాభివృద్ధి కొరకు కార్మిక చట్టాలను మార్చాలని ప్రభుత్వాలపై ఒత్తిడి చేస్తున్నారు. ఇందుకు అనుగుణంగా కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటి సంవత్సరంలో పారిశ్రామిక సంబంధాలు, కార్మికుల హక్కులకు సంబంధించిన 44 చట్టాలను కలిపి కేవలం నాలుగు చట్టాలను లేబర్ కోడ్‌లుగా మారుస్తామని ప్రకటించింది. నాలుగు ప్రతిపాదిత కోడ్‌లు ఒకటి పారిశ్రామిక సంబంధాలకు సంబంధించినవి. రెండు వేతనాలు, మూడు సామాజిక భద్రత, నాలుగు, భద్రత ఆరోగ్యం, పని పరిస్థితులు సరళీకృతం చేయడం అంటే కార్పొరేట్ శక్తులకు వత్తాసు పలికేందుకే అని ప్రజలు గ్రహించాలి. ఈ చట్టాల మార్పిడికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు గళం పెంచి కేంద్ర కార్మిక కోడ్‌ల అమలును అడ్డుకున్నారు. బిజెపికి అనుబంధంగా ఉన్న ట్రేడ్ యూనియన్ ఫెడరేషన్ కూడా ప్రతిపాదిత కోడ్‌లను వ్యతిరేకించింది. అయితే చివరకు కొవిడ్ పరిస్థితిని సద్వినియోగం చేసుకుంటూ పారిశ్రామికవివాదాలు, వృత్తిపరమైన భద్రత, సామాజిక భద్రతపై లేబర్ కోడ్‌లు అనే మూడు చట్టాలను 2020 సెప్టెంబర్ 22న లోక్‌సభలో 23 సెప్టెంబరు 2020న రాజ్యసభ ఆమోదించింది. ఈప్రతిపాదిత చట్టాలకు వ్యతిరేకంగా చాలా సంవత్సరాల క్రితం నుండి దేశవ్యాప్తంగా నిరసనలు చేస్తున్న కోట్లాది మంది కార్మికుల గొంతులను ఎటువంటి చర్చ లేకుండా పట్టించుకోకుండా ఆమోదించారు. వేతనాలపై లేబర్ కోడ్ 2019లో అమల్లోకి వచ్చింది. అయినప్పటికీ కేంద్ర కార్మికసంఘాల నాయకత్వంలో అనేక ప్రదర్శనలు, ప్రభుత్వరంగ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల ఉద్యోగుల నిరసనల వలన కేంద్ర సర్కార్ ఈ విషయంలో నెమ్మదిగా అడుగు వేయవలసి వచ్చింది. కానీ పెట్టుబడిదారీ వర్గం ఇతర వ్యూహాలను ఉపయోగించి నాలుగు లేబర్ కోడ్‌ల తరహాలో చట్టాలు, నియ



మాలను రూపొందించడానికి వివిధ రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చింది. కార్మిక చట్టాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి అంశం. 13 డిసెంబరు 2022 నాటికి, 31రాష్ట్రాలు వేతనాలపై కోడ్ కింద, 28రాష్ట్రాలు పారిశ్రామిక సంబంధాలకోడ్ కింద 28 రాష్ట్రాలు సామాజిక భద్రతపై కోడ్ కింద, 26రాష్ట్రాలు వృత్తిపరమైన భద్రత ఆరోగ్యం, పని పరిస్థితుల కోడ్ కింద ముసాయిదా నిబంధనలను ముందే ప్రచురించాయి. సహజంగానే బిజెపి మాత్రమే కాదు. మనదేశంలోని అనేక ఇతర ప్రధాన రాజకీయ పార్టీలు బడా పెట్టుబడిదారుల ఆదేశానుసారం ప్రవర్తించాయి. పెట్టుబడిదారీ సంఘాలు, ఒకదాని తర్వాత ఒకటి, అలాగే అనేక భారతీయ, విదేశీ కంపెనీల అధినేతలు కూడా ఈ సవరణలను అభినందించారు. ఉదాహరణకు ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎక్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్స్ అధ్యక్షుడు పని గంటలకు సంబంధించిన నిబంధనలను ప్రశంసించారు. దీనివలన ఫ్యాక్టరీ యజమానులు కార్మికులను పీక్ పీరియడ్స్‌లో ఎక్కువ ఓవర్‌టైమ్‌లో ఉంచడానికి వీలు కల్పిస్తుంది. వాస్తవానికి వారు ఓవర్ టైం వేతనాలు, కార్మిక ఒప్పందాలు రద్దు చేయబడవచ్చు. చైనాకు ప్రత్యామ్నాయంగా భారత్‌ను సప్లయ్ చైన్ బేస్‌గా ఏర్పాటు చేయాలని భారత, విదేశీ పెట్టుబడిదారులు కోరుకుంటున్నారు. చైనాలో ఉత్పాదక స్థావరాలు కలిగి ఉన్న చాలా కంపెనీలు భారతదేశంలో తమ సొంతంగా లేదా టాటా, అంబానీ, అదానీ, బిర్లా మొదలైన భారతీయ బడాపెట్టుబడిదారుల సహకారంతో తయారీ సౌకర్యాలను స్థాపించడానికి ఆసక్తిగా ఉన్నాయి. ఇటీవలి సంవత్సరాలలో తమిళనాడు భారతీయ, విదేశీ ప్రధాన ఉత్పాదక సంస్థల కేంద్రంగా ఉద్భవించింది. ఇది ప్రపంచ గుత్తాధిపత్యసంస్థల నుండి బిలియన్ల డాలర్ల పెట్టుబడులను ఆకర్షించింది. వీటిలో చాలా కంపెనీలు అటువంటి సవరణ కోసం గట్టిగా లాబీయింగ్ చేసినట్లు సమాచారం. పనిగంటలు పెంచడం అనేది ఈ సవరణలో అతి ముఖ్యమైన, హానికరమైన నిబంధన. ఈ ముఖ్యమైన రాజకీయ సమస్యపై తమిళనాడు కార్మికులు చేసిన విజయవంతమైన ఐక్యపోరాటం చాలా ముఖ్యమైనది. రాజకీయ, కార్మిక సంఘాల విభేదాలను పక్కనపెట్టి శ్రామికవర్గ ఐక్యతను పటిష్టం చేసుకోవాలి. ●

# ప్రజారవాణా పెంచి రోడ్డు ప్రమాదాలు తగ్గించాలి

టి.సాంబశివరావు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి పేరుతో వాహన తయారీ సంస్థలకు చౌకగా ఇచ్చే భూములు, నీరు, విద్యుత్ వంటి రాయితీలతో కార్లు, ట్రక్కుల వంటి తయారీ రంగంలో పురోగతి, మరోవైపు ఐటి, రియల్ ఎస్టేట్ వంటి రంగాల్లో అనూహ్య ఆర్థిక అభివృద్ధితోపాటు, చౌక వాహన రుణాలతో తోటి వారికి ఉందని పోటీగానో, లేదని గొప్పల కోసమో కార్లు కొనడం ఎక్కువైంది. వాహన రుణాలు, పెట్రోలు అలవెన్సులు వంటి రాయితీలతో ఉద్యోగుల్లో కూడా కొనుగోళ్లు పెరిగాయి. వీటివల్ల దేశంలో ఇంధన వాడకం భారీగా పెరుగుతుంటే వాయుకాలుష్యం కూడా అదే స్థాయిలో పెరుగుతోంది. రోడ్డు ప్రమాదాల వలన యేటా లక్షల మంది ముఖ్యంగా యువత మరణించడం, అంతకంటే అధికంగా గాయపడటం జరుగుతుంది. రోడ్డు ప్రమాదాల్లో మనదేశం ప్రథమ స్థానానికి చేరబోతుంది. అంతేకాకుండా త్వరలో ట్రాఫిక్ సమస్యలను ప్రభుత్వ యంత్రాంగం నియంత్రించలేని స్థాయికి చేరుకుంది. అభివృద్ధి చెందిన దేశాల్లో ప్రజల ప్రతినిధులు, కోటీశ్వరులు కూడా పర్యావరణ పరిరక్షణకు తమవంతుగా విధులకు సైతం సైకిల్స్ విరివిగా వాడుతూ ఉంటే ఇక్కడ మన ప్రజాప్రతినిధులు కబుర్లు చెప్పటమే కానీ కార్యాచరణ ఉండదు. ఒక మంత్రి బయటకు వెళ్లాలంటే వెనుక ఐదారు కార్లు వెళ్లాల్సి ఉంటుంది. ప్రజలేమో వేలంవెర్రిగా, అవసరం లేకపోయినా అప్పులు చేసి మరీ కార్లు కొని పార్కింగ్ లేని తమ ఇళ్ల ముందు, ఇరుకు సందుల్లో సైతం రోజుల తరబడి రోడ్లపైనే నిలిపి ఉంచడం వలన ఎప్పటికప్పుడు రోడ్లను విస్తరిస్తున్నా, ప్రధాన రోడ్లు కూడా ఇరుకుగా మారి ప్రజలు అవస్థలు పడుతూ ఉన్నారు. విమానాలు, కాన్వాయ్‌ల్లో తిరిగే మంత్రులకేమో ఆ ట్రాఫిక్ సమస్యలు తెలియదు. ఒకప్పుడు వీధికొక ద్విచక్ర వాహనం, పిమ్మట ఇంటికొకటి, ఆ పిమ్మట మనిషి కొకటి దశ పోయి ఇప్పుడు అమెరికా వలె ఇంటికొక కారు అనే స్థితి వచ్చేస్తుంది. ఇంట్లో ఎక్కువ మంది ఉంటే కార్ల సంఖ్య కూడా పెరుగుతుంది. అయితే అమెరికా జనాభా తక్కువ. విశాలమైన గృహాలు. ఇక్కడ అత్యధిక జనాభా మాత్రమే కాక సందు గొందులు, పార్కింగ్ లేని గృహాలే అత్యధికం. ఈ తీవ్ర సమస్యను ప్రభుత్వాలు గుర్తించి ఇకనైనా వ్యక్తిగత వాహన వినియోగం తగ్గడానికి ప్రభుత్వాలు వాహన రుణాలు నిలిపివేయాలి. అందు



వల్ల బ్యాంకుల వద్ద నగదు మిగిలిపోతే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విదేశీ రుణాలకు వెళ్లకుండా వడ్డీ ఎక్కువైనా, మన బ్యాంకుల నుండి తీసుకుంటే మన ప్రజలకే ఉపయోగపడుతుంది. నగరం, పట్టణ ప్రాంతాల్లో రోడ్లపై రోజుల తరబడి కార్ల వంటి పెద్ద వాహనాలను నిలిపి ఉంచితే పార్కింగ్ ఫీజ్ విధించాలి. (సామాన్యులు వాడే సైకిళ్లపైన కూడా గతంలో మున్సిపాలిటీలు రద్దీ ప్రాంతాల్లో పార్కింగ్ ఫీజు వసూలు చేశాయి) ఇక మన ప్రభుత్వాలు బస్ ఛార్జీలను తరచూ పెంచుతూ ఉంటే కుటుంబాలతో కార్ల ప్రయాణం ఎక్కువైంది. కనుక లాభనష్టాల సంగతి పక్కన బెట్టి పర్యావరణ రక్షణకు, కొన్ని అభివృద్ధి చెందిన దేశాల్లో వలె మనకి నామమాత్రపు బస్ ఛార్జీలతో ప్రజారవాణా పెంచితే వ్యక్తిగత కార్ల వాడకం, ట్రాఫిక్ రద్దీ కూడా తగ్గుతాయి. సంచి లాభం చిల్లి పూడ్చిందన్న సామెతలా మన విదేశీ మారక నిల్వల్లో అత్యధిక భాగం చమురు దిగుమతులకే ఖర్చుపోతుంది. కనుక ఇకనైనా ఇంధన పొదుపు కోసం ప్రభుత్వం గట్టి చర్యలు చేపట్టాలి. కాగితాలకే పరిమితమైపోతున్న గ్రామీణాభివృద్ధిపై దృష్టిసారించి అక్కడ లభ్యమయ్యే బయోగ్యాస్, గోబర్ గ్యాస్, చెరుకు నుండి తీసే ఇథనాల్ ఇంధనం వంటి స్వదేశీ ఉత్పత్తులను పెంచడం, గృహాలకు సౌర విద్యుత్ పరికరాలను చౌకగా అందించడం వంటి చర్యలతో విదేశీ చమురు దిగుమతులను తగ్గించాలి. కనీసం అన్ని మండల కేంద్రాల్లో విద్య, వైద్యం, వంటి కనీస అవసరాలను ఏర్పాటు చేస్తే పట్టణాలు, నగరాలకి నిత్య వాహన ప్రయాణాలు, కాలుష్యం తగ్గుతాయి. గ్రామాల్లో నివసించేవారికి కావాల్సిన అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తే వారు పట్టణాలకు వలస రాకుండా ఉంటారు. పులిని చూసి నక్కవాతలు పెట్టుకున్న విధంగా కేంద్ర రవాణా శాఖ మంత్రి గడ్కరీ సంపన్న అమెరికా దేశం కంటే గొప్పగా రోడ్లు నిర్మిస్తామని ఈ మధ్య ప్రకటిస్తూ భారీ హైవేలు, డిజిటల్ హైవేలు, ఫ్లైఓవర్లకి ఉదారంగా లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారు గాని అతిచౌక రవాణా వ్యవస్థలైన బ్రిటీష్ కాలం నాటి జల, రైలు, మార్గాలపై శీతకన్ను వేశారు. కనుక ఖర్చుతో కూడుకున్న ప్రమాదాలకు కారణమవుతున్న రోడ్డు రవాణా కంటే చౌక, రవాణా సాధనాలైన జల, రైలు మార్గాల వృద్ధికి కూడా అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. ఇక ప్రభుత్వ రంగంలో కూడా వాహన, ఇంధన వినియోగం భారీగా పెరిగిపోతుంది. కనుక ముందు మన మంత్రులు, ప్రజాప్రతినిధులు, ప్రజాసేవకులన్న సంగతి గుర్తుంచుకొని విఐపి కార్ల, కాన్వాయ్‌ల సంస్కృతి తగ్గించుకొని అభివృద్ధి చెందిన దేశాల్లో వలె సాధ్యమైనంత వరకు నిరాడంబరంగా, ఆదర్శంగా ఉంటూ ప్రజలకు మార్గదర్శకంగా నిలిస్తే ప్రజల్లో కూడా మార్పు వస్తుంది. ●

# కల్లోలిత మణిపూర్ సందర్శనకు అనుమతివ్వండి
## కేంద్రానికి పశ్చిమబెంగాల్ సిఎం మమతాబెనర్జీ లేఖ

**కోల్‌కతా, మే 30:** ఈశాన్య రాష్ట్రమైన మణిపూర్‌ను సందర్శించేందుకు అనుమతి కోరుతూ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ కేంద్రానికి లేఖ రాసినట్లు మంగళవారం సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. జాతి హింసతో సతమతమవుతున్న ఆ రాష్ట్ర ప్రజలకు అండగా ఉండాలని వారి పక్షాన నిలబడాలని తాను ఆకాంక్షిస్తున్నట్లు ఆ లేఖలో పేర్కొన్నట్లు ఆయన అన్నారు. హింస, ఆందోళనతో అట్టుడుకుతున్న మణిపూర్‌లో పరిస్థితిని టిఎంసి అధినేత్రి మమతాబెనర్జీ నిశితంగా పర్యవేక్షించాలని అనుకుంటున్నారని ఆయన చెప్పారు. పశ్చిమబెంగాల్‌లో కూడా మణిపూర్ వంటి వివాదాలు సృష్టించేందుకు బిజెపి ప్రయత్నిస్తున్నదని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతాబెనర్జీ గత వారం ఆరోపించారు. పరస్పరం ఘర్షణలు, హింసకు పాల్పడుతున్న జాతుల మధ్య శాంతిని పునరుద్ధరించడానికి అవసరమైన ఓ పరిష్కారం కనుగొనేందుకు కేంద్ర హోమ్‌మంత్రి అమిత్‌షా సోమవారం రాత్రి కల్లోలిత మణిపూర్‌కు చేరుకున్నారు. దాదాపు నెల రోజులపాటు జాతి వైరాలు, ఘర్షణలు, పరస్పర హింసతో అట్టుడికిన మణిపూర్‌లో ఇప్పుడిప్పుడే పరిస్థితులు కుదుటపడుతున్న తరుణంలో గత ఆదివారం ఉగ్రవాదులకు, భద్రతా దళాలకు మధ్య కాల్పులు చోటుచేసుకున్నాయి.



# ఎయిరిండియా విమానంలో క్రూ సిబ్బందిపై ప్యాసింజర్ దాడి

**న్యూఢిల్లీ,మే 30:** గోవానుంచి ఢిల్లీకి వస్తున్న ఎయిర్ ఇండియా విమానంలో ఒకప్రయాణికుడు క్రూసిబ్బందిపై దాడిచేశాడు. దీనితో సిబ్బంది ఆ వ్యక్తిని విమానం ఢిల్లీఎయిర్‌పోర్టుకు చేరుకోగానే సెక్యూరిటీ సిబ్బందికి అప్పగించారు. విమానాల్లో ఇటీవలికాలంలో ప్రయాణికులు అసభ్యకరంగా పాల్పడుతున్న సంఘటనలు కోకొల్లలుగా జరుగుతున్నాయి. ప్రస్తుత సంఘటన గోవా నుంచి ఢిల్లీకి వస్తున్న ఎయిర్‌ఇండియా 882 విమానంలో జరిగింది. ప్రయాణికుడు ముందు క్రూసిబ్బందిని దూషించాడు. ఆతర్వాత సిబ్బందిలో ఒకరిని భౌతికంగా హింసించాడని ఆరోపించారు. ఢిల్లీ ఎయిర్‌పోర్టుకు విమానం ల్యాండ్ అయిన తర్వాతకూడా ఈప్రయాణికుడు ఇదే తీరుతో వ్యవహరించినందుకుసెక్యూరిటీ సిబ్బందికి అప్పగించారు. అలాగే ఈసంఘటనపై డిజిసిఎకు కూడా వివరించినట్లు ఎయిర్‌ఇండియా ప్రతినిధి ఒకరు వెల్లడించారు. అంతకుముందు ఇదేనెలలో ఎయిర్ ఇండియా రెండేళ్ల పాటు ఒక వ్యక్తికి రాకపోకలపై నిషేధాన్ని విధించింది.

# హిమాచల్ హైకోర్టు సిజెగా ఎంఎస్‌రామచంద్రరావు బాధ్యతల స్వీకరణ



**సిమ్లా, మే 30:** హిమాచల్‌ప్రదేశ్ హైకోర్టుప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ మామిడన్న సత్యరత్న శ్రీరామచంద్రరావు బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా 28వ హైకోర్టుప్రధాన న్యాయమూర్తిగా ఆయనచేత ప్రమాణంచేయించారు. ఈకార్యక్రమంలో ముఖ్యమంత్రి సుఖ్వీందర్‌సింగ్ సుఖు కూడా పాల్గొన్నారు. ప్రధాన కార్యదర్శి ప్రబోధ్‌సక్సేనా ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని పర్య వేక్షించారు. భారత రాష్ట్రపతి చేసిన నోటిఫికేషన్‌ను ఆయన హిందీ ఆంగ్ల భాషల్లో చదివి వినిపించారు. 1966 ఆగస్టు ఏడవ తేదీ హైదరాబాద్‌లోజన్మించిన జస్టిస్ రావు బిఎస్‌సి గణితంలో భవన్స్ న్యూసైన్స్ కళాశాలలో చదివారు. ఉస్మానియానుంచి ఎల్‌ఎల్‌బిని1989లో చదివారు. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఎం జగన్నాథరావు కుమారుడయిన ఎంఎస్‌ఆర్ 1989లో న్యాయవాదిగా ఎన్‌రోల్ అయ్యారు. ఆ తర్వాత యుకె కేంబ్రిడ్జి వర్సిటీనుంచి 1991లో ఎల్‌ఎల్‌ఎం డిగ్రీని పూర్తిచేసారు. ఆయన తండ్రి జగన్నాథరావు భారత లాకమిషన్ చైర్మన్‌గా కూడా పనిచేసారు. ఎల్‌ఎల్‌ఎం కోర్సు చదివేందుకు ఆయన అంతర్జాతీయ ఉపకారవేతనం కూడా పొందారు. ఫెలాగిస్ ఉపకారవేతనాలు కూడా లండన్‌లోని స్కాలర్‌షిప్‌ట్రస్టు ఆయనకు అందించింది. 2912లో జస్టిస్ ఎంఎస్‌రామచంద్రరావు హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. ఆ తర్వాత తెలంగాణ హైకోర్టుకు కొంతకాలం తాత్కాలిక సిజెగా కూడాపనిచేసారు. పంజాబ్ హర్యానా హైకోర్టుల్లో న్యాయమూర్తిగాపనిచేసారు. ఆయన తాత కూడా ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు 1960నుంచి 1961 మధ్యకాలంలో న్యాయమూర్తిగాపనిచేసారు. ప్రమాణస్వీకారం అనంతరం పూర్తి ప్రభుత్వ లాంఛనాలతో హైకోర్టులోకి ప్రవేశించారు.

# శ్రీలంకకకు మరో ఏడాది వందకోట్ల డాలర్ల క్రెడిట్‌లైన్!



**కొలంబో, మే 30:** శ్రీలంకకకు మరో ఏడాది కాలానికిగాను వందకోట్ల డాలర్ల క్రెడిట్‌లైన్‌ను భారత్ పొడిగించింది. దేశంలో ఎదురవుతున్న ఆర్థిక సంక్షోభంనుంచి బయటపడేందుకు మందులు ఇతర నిత్యావసరాలను సరిపడేన్నివ్వచేసేందుకుగానను ఈ క్రెడిట్‌లైన్ ఉపకరిస్తుందని అంచనా. భారతీయ స్టేట్‌బ్యాంకు, ఎలంక ప్రభుత్వం మధ్యనే గత ఏడాది వందకోట్ల డాలర్ల రుణసౌకర్యాన్ని అందచేసారు. శ్రీలంకలో నెలకొన్న ఆర్థిక సంక్షోభపరిస్థితులను పరిగణనలోనికి తీసుకుని ఈ క్రెడిట్‌లైన్ సమకూరుస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. శ్రీలంకప్రజలపట్ల తమకున్న చిత్తశుద్ధిని భారత్‌మరోసారి రుజువుచేసిందని ఈ సవరణ ఒప్పందం ఆదేశ మంత్రి షేహాన్‌సేమా సమక్షంలోనే జరిగిందని శ్రీలంకలోని భారత హైకమిషన్ వెల్లడించింది. 2024 మార్చి వరకూ తొలుత జారీచేసిన క్రెడిట్‌లైన్ ఉన్నప్పటికీ ఈ సౌకర్యాన్ని మరో ఏడాదిపాటు పొడిగిస్తున్నట్లు భారత దౌత్యకార్యాలయం ప్రకటించింది. శ్రీలంక ప్రభుత్వం నుంచి వచ్చిన ప్రత్యేక విజ్ఞప్తిమేరకు నాలుగు బిలియన్ డాలర్ల పరపతి సౌకర్యాన్ని గత ఏడాది అందించినట్లు భారత రాయభార కార్యాలయం ప్రకటించింది. అప్పటినుంచి కూడా ఈ రుణపరపతిని ఇంధన అత్యవసరకొనుగోళ్లు, మందులు, ఆహార ఉత్పత్తులు, పారిశ్రామిక ముడివనరులు కొనుగోలుకు వెచ్చించింది. క్రెడిట్‌లైన్‌పరంగా గత ఏడాది వివిధ పర్యాయాలుగా మొత్తం 400 కోట్ల డాలర్లవరకూ అందించింది. నైబర్‌హుడ్‌ఫస్ట్ విధానంకింద శ్రీలంకను ఆదుకున్నట్లు ప్రకటించింది. 2022లతోనే శ్రీలంక అనూహ్యమైన ఆర్థికసంక్షోభం ఎదుర్కొంది. 1948లో బ్రిటన్‌నుంచి స్వాతంత్ర్యం పొందిన తర్వాత ఎన్నడూలేనంతగా సంక్షోభం ఎదుర్కొంది. విదేశీ కరెన్సీ రిజర్వులు కిరిగిపోవడం, రాజకీయ తిరుగుబాటు సంభవించడంతో శక్తివంతమైన రాజపక్ష కుటుంబం ఉద్వాసనకు గురయింది. అలాగే గతంలో జపాన్‌నిధులతో తేలికపాటి రైలు రవాణా ప్రాజెక్టును రద్దుచేసింది. ఇపుడు ఆప్రాజెక్టునను పునరుద్ధరిస్తున్నట్లు శ్రీలంక వెల్లడించింది. అధ్యక్షుడు రణిల్ విక్రమ్‌సింఘే ప్రతిపాదనను కేబినెట్ ఆమోదించింది. విక్రమ్‌సింఘే జపాన్‌లో గతవారం పర్యటించారు. ఆనాటి అధ్యక్షుడు గోటబయ రాజపక్ష ఏకపక్షంగా 1.5 బిలియన్ డాలర్ల వ్యయంకాగల ఎల్ఆర్టీ ప్రాజెక్టును రద్దుచేసారు. అలాగే కొలంబో పోర్టు తూర్పు కంటైనర్ టెర్మినల్‌ప్రాజెక్టులనుకూడా 2021లో రద్దుచేసారు. జపాన్ ఎల్‌ఆర్‌టి ప్రాజెక్టుకు నిధులు అందించేందుకు ముందుకువచ్చింది. భారత్ శ్రీలంకలతోకలిసి ఇసిటి ప్రాజెక్టును కూడా చేపట్టేందుకు సంసిద్ధత వ్యక్తంచేసిన సంగతి తెలిసిందే.

# మిస్ ఎల్జీబిటిక్యూ షోలో విజేత కిరీటం ధ్వంసం

### తన భార్యకు ఫస్ట్‌ప్రైజ్‌రాలేదని ఓ భర్త నిర్వాకం

**బ్రాసిలియా,మే30:** ఎల్జీబిటిక్యూల అందగత్తెల పోటీలో తన భార్యకు రెండో బహుమతి అందచేయడంపై ఆగ్రహించిన ఆయువతి భర్త ఏకంగా వేదికపైకి వచ్చి గేబ్యూటీ కిరీటాని లాక్కుని నేలకేసి కొట్టి ధ్వంసంచేసిన సంఘటనతో నిర్వాహకులు ఆశ్చర్యపోయారు. పోటీల్లో తన భార్యకు మొదటి బహుమతి రావాల్సి ఉందని, అయితే రెండో బహుమతి ఇచ్చారని అరుస్తూ వేదికపైకి వచ్చి ఆమె కిరీటాన్ని లాక్కుని నేలకేసికొట్టాడు. బ్రెజిల్‌లోజరిగిన ఎల్జీబిటిక్యూ బ్యూటీ ప్రదర్శనలో ఈ సంఘటన జరిగింది. మిస్‌గేమాటో గ్రాస్సో 2023గా విజేతను ఆతనిభార్యకు కాకుండా మరొకరికి రావడమే ఇందుకుకారణం అయింది.

పోటీల్లో నాథాల్లీ బెకర్, ఇమ్మాన్యుయెల్లీ బెలినిలు మొదటి రెండుస్థానాల్లో నిలిచారు. అయితే ఈ పోటీలో బెలినిని విజేతగా ప్రకటించారు.

# సాక్షి హంతకుడిని పట్టించిన ఫోన్‌కాల్!



**న్యూఢిల్లీ, మే 30:** ఢిల్లీలో స్నేహితురాలిని నడిరోడ్డుపై 20 సార్లు పొడిచి చంపిన కేసులో హంతకుడు సాహిల్‌ను ఓ ఫోన్‌కాల్ పట్టించింది. ఈ విషయాన్ని పోలీసులు వెల్లడించారు. సాక్షిని హత్యచేసిన వెంటనే సాహిల్ ఫోన్ స్విచ్ఛాఫ్ చేశాడు. పోలీసుల నుంచి తప్పించుకొనేందుకు అతడు బులంద్‌షహర్‌లోని తన బంధువుల ఇంటికి వెళ్లాడు. ఇందుకోసం బస్సులో ప్రయాణించాడు. అక్కడి నుంచి తన తండ్రికి ఫోన్ చేశాడు. కానీ, పోలీసులు వెంటనే అతడి కాల్ ఆధారంగా లొకేషన్‌ను గుర్తించారు. ఇక సాక్షి పోస్టుమార్టం ప్రాథమిక నివేదిక ప్రకారం ఆమె పుర్రె భాగం పూర్తిగా పగిలిపోయినట్లు తేలింది. హంతకుడు తొలుత ఆమెపై కత్తితో దాడి చేశాడు. అనంతరం నిర్జీవంగా పడి ఉన్న ఆమె శరీరాన్ని ఒక సిమెంట్ దిమ్మతో పదే పదే కొట్టాడు. మృతురాలికి అతడితో మూడేళ్ల నుంచి సన్నిహిత సంబంధాలు ఉన్నాయని పోలీసు వర్గాలు వెల్లడించాయి. కానీ, ఆమె అతడి నుంచి విడిపోవాలనుకుంది. ఇదే విషయంలో వీరి మధ్య శనివారం గొడవ చోటు చేసుకొంది. ఈ క్రమంలో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేస్తారని బెదిరించినట్లు సమాచారం. మృతురాలి చేతిపై 'ప్రవీణ్' పేరిట ఓ టాటూ ఎప్పటి నుంచో ఉంది. దానిపై వీరిద్దరి మధ్య తరచూ గొడవలు జరుగుతున్నట్లు దర్యాప్తులో తేలింది. మృతురాలు సాక్షి కుటుంబం జేజే కాలనీలో నివాసం ఉంటోంది. ఆమెకు ఓ తమ్ముడు కూడా ఉన్నాడు. 15 రోజుల నుంచి సాక్షి తన స్నేహితురాలు నీతు ఇంట్లోనే ఉంటోంది. నీతు భర్త వేరే పనిపై ఢిల్లీ బయటకు వెళ్లడంతో ఆమెకు తోడుగా ఉంటోంది. శనివారం నీతు కుమార్తె బర్త్‌డే పార్టీ ఏర్పాట్లు చేస్తున్న సమయంలో ఈ హత్య చోటు చేసుకొంది. హంతకుడు సాహిల్‌కు మద్యం, హుక్కా అలవాట్లు ఉన్నట్లు అతడి సోషల్ మీడియా ఖాతా ద్వారా గుర్తించారు. మిత్రులతో కలిసి హుక్కా తాగుతూ సిద్ధూమూసేవాల పంజాబీ పాటలు వింటున్న వీడియో ఒకటి అతడి ఇన్‌స్టాగ్రామ్‌లో ఉంది. దీనిని ఆరు వారాల క్రితం పోస్ట్ చేశాడు.

# షిండే వర్గంనుంచి 22 మంది ఎమ్మెల్యేలు 9 మంది ఎంపిలు బయటకు!



**ముంబయి, మే 30:** మహారాష్ట్రలో మరోసారి రాజకీయ సంక్షోభం తప్పదా? షిండే వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు అసంతృప్తితో ఉన్నారా? ఇదే అంశంపై గత కొద్ది రోజులుగా చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఉద్ధవ్ వర్గం నేత కీలక వ్యాఖ్యలు చేశారు. ఏక్‌నాథ్ షిండే వర్గంలోని 22 మంది ఎమ్మెల్యేలు అసంతృప్తితో ఉన్నారని, త్వరలోనే వారంతా బయటకు వస్తారని శివసేన ఎంపి వినాయక్‌రౌత్ పేర్కొన్నారు. అతాగే 13 మంది ఎంపిల్లో 9 మంది తమతో సంప్రదింపులు జరుపుతున్నారని ఆయన బాంబు పేల్చారు. షిండే సేనలోని ఎంపిలు కూడా తమ పనులు జరగడంలేదని, తమను ధిక్కరిస్తున్నారని కలత చెందారని రౌత్ అన్నారు. ఎన్‌డిఎ ప్రభుత్వంలో భాగమైనప్పటికీ తమ పట్ల బిజెపి సవతి తల్లిగా వ్యవహరిస్తోందని షిండే గ్రూప్ ఎంపి గజానన్ కీర్తికర్ అసమ్మతి వ్యక్తం చేసిన కొద్ది రోజులకే రౌత్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. మహారాష్ట్ర మంత్రి శంభురాజే దేశాయ్ 15 రోజుల కిందట ఉద్ధవ్ థాకరేకు ఒక సందేశం పంపిరని, వారు ఎలా ఉక్కిరిబిక్కిరి అవుతున్నారనే దాని గురించి మాట్లాడారని రౌత్ చెప్పారు. కేవలం దేశాయ్ మాత్రమే కాదు తానాజీ సావంత్, గజానన్ కీర్తికర్ తమ అసంతృప్తివెళ్లగక్కారని గుర్తుచేశారు. షిండే సేన తన మిత్రపక్షమైన బిజెపి లోక్‌సభ ఎన్నికల ప్రణాళికపై కలవరపడుతోందని వ్యాఖ్యానించారు. అయితే దీనిపై స్పందించిన దేశాయ్ తాను ఉద్ధవ్‌కు ఎటువంటి మెసేజ్ పెట్టలేదన్నారు. రౌత్ తన ప్రకటనను ఉపసంహరించుకోకుంటే నేను చట్టపరంగా చర్యలు తీసుకుంటాను. పరువు నష్టం నోటీసులు పంపుతాను అని మంత్రి స్పష్టం చేశారు.

# మాస్కోపై డ్రోన్ల దాడి! - ఉక్రెయిన్‌పనే అంటున్న రష్యా



**న్యూఢిల్లీ, మే 30:** రష్యా, ఉక్రెయిన్ యుద్ధంలో కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. రష్యా రాజ ధాని మాస్కోపై నేడు డ్రోన్ దాడులు జరి గాయి. ఈ విషయా న్ని రష్యా అధి కారులు ధృవీకరించారు. ఈ దాడుల్లో కొంత మంది స్వల్పంగా గాయపడ్డట్లు పేర్కొన్నారు. తమ గగనతల రక్షణ వ్యవస్థలు చాలా వరకు డ్రోన్లను కూల్చివేశామని తెలిపారు. ఈ దాడుల తర్వాత ఆ నగరంలోని అత్యవసర సేవల వ్యవస్థలు మొత్తాన్ని అప్రమత్తం చేశారు. ఈ దాడులపై మాస్కో ప్రాంత గవర్నర్ ఆండ్రీ మాట్లాడుతూ మాస్కో వైపుగా తరలివస్తున్న పలు డ్రోన్లను కూల్చివేశామని టెలిగ్రామ్ చానెల్‌లో పేర్కొన్నారు. ఈ డ్రోన్లను ఎక్కడి నుంచి ఎవరు ప్రయోగించారనే విషయం స్పష్టంగా తెలియలేదు. మాస్కో శివార్లలో కొన్ని డ్రోన్లను కూల్చేశారు. కొంతమంది ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఉక్రెయిన్ ఈ ఉగ్ర దాడులకు కారణమని రష్యా ఆరోపించింది. దాడి కోసం ప్రయోగించిన 8 డ్రోన్లను కూల్చివేసినట్లు ఆ దేశ రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ దాడికి కారణమైన కుట్రదారులను గుర్తిస్తున్నామని పేర్కొంది. మాస్కోపై డ్రోన్ దాడులతో తమకు సంబంధం లేదని ఉక్రెయిన్ వెల్లడించింది. వాస్తవానికి దాడుల తీవ్రం కావడం చూసి సంతోషిస్తాం. కానీ వాటితోమాకు ఎటువంటి సంబంధం లేదు. ఉక్రెయిన్‌పై చేసిన దాడులకు రష్యా కర్మఫలం అనుభవించడం క్రమంగా పెరుగుతోంది అని ఉక్రెయిన్ అధ్యక్ష సలహాదారు మైఖెలోవ్ పొడల్యాక్ పేర్కొన్నారు. మాస్కో నగర నడిబొడ్డున, అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సహా కీలక పరిపాలనా యంత్రాంగమంతా కార్యకలాపాలు నిర్వహించే క్రెమ్లిన్ భవనాలపై మే తొలివారంలో రెండు డ్రోన్లు దాడి చేవాయి. ఈ భవనాల్లో అధ్యక్ష కార్యాలయం, నివాసం కూడా ఉన్నాయి. అయితే లక్ష్యాలను ఢీకొట్టకముందే ఆ డ్రోన్లను కూల్చేశామని అప్పట్లో రష్యా ప్రకటించింది. పుతిన్‌ను హత్య చేసేందుకే వీటిని ఉక్రెయిన్ పంపిందని, ఇది ఉగ్రవాదచర్య అని పేర్కొంది. దాడి వీడియో దృశ్యాలు స్థానిక మాస్కో న్యూస్‌కు చెందిన టెలిగ్రామ్ ఛానల్‌లో కనిపించాయి.



# మణిపూర్ పరిస్థితిపై రాష్ట్రపతి జోక్యం కోరిన కాంగ్రెస్

**న్యూఢిల్లీ, మే 30:** హింసాత్మక చర్యలతో అట్టుడికిపోతున్న మణిపూర్‌లో పరిస్థితిని చక్కబరిచేందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వెంటనే జోక్యంచేసుకోవాలని కాంగ్రెస్ నాయకులు మంగళవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసి విజ్ఞప్తిచేసారు. ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రతినిధుల బృందం 12 డిమాండ్లతోకూడిన విజ్ఞప్తిపత్రాన్ని రాష్ట్రపతికి అందచేసింది. రాష్ట్రంలో వెంటనే శాంతిసామరస్య వాతావరణం నెలకొనేందుకు తగిన చర్యలు తీసుకోవాలని గుర్తుచేసింది. పరిస్థితిని అదుపులోనికి తీసుకురావడంలో అనేక లోపాలున్నాయని, తొలినాళ్లలోనే హింసను కట్టడిచేయాల్సి ఉందని వారు చెప్పారు. ఇపుడు వాటన్నింటినీ లెక్కపెట్టుకోవడం కాదని, తక్షణమే పరిస్థితిని అదుపులోకి తీసుకురావాలని, రాష్ట్రంలో శాంతి సామరస్య వాతావరణాన్ని ఏర్పాటుచేయాలని వారు కోరారు. మణిపూర్‌లో చెలరేగిన హింసకు పరిష్కారం చూపించాలన్నారు. ఉన్నతస్థాయి విచారణకమిషన్‌ను వెంటనే ఏర్పాటుచేయాలని, రిటైర్డ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించాలని కోరారు. వెంటనే ఈశాన్యరాష్ట్రంలో సుస్థిర శాంతి వాతావరణం ఏర్పడేటట్లు చర్యలు తీసుకోవాలని ఈమేరకు కేంద్రానికి ఆదేశాలు జారీచేయాలని కాంగ్రెస్ బృందం కోరింది. రాష్ట్రప్రభుత్వం కూడా పునరావాసశిబిరాలు ఏర్పాటుచేసి వారికి ఆరోగ్యవసతి కల్పించాలని, పారిశుధ్యం మెరుగుపరచాలని పార్టీరహితంగా మణిపూం ప్రభుత్వం ముందుకు రావాలని సూచించారు. మణిపూర్ ప్రభుత్వానికి రాజ్యాంగ పరంగా ఉన్న రక్షణను కొనసాగించాలని, వివిధ జాతుల మధ్య సమన్వయం పెంపొందించేందుకు కృషిచేయాలని, చర్చలద్వారానే సమస్యకు పరిష్కారం చూపించాలని సూచించారు. రాష్ట్రంలో శాంతిని నెలకొల్పేందుకు చేపట్టే చర్యలకు కాంగ్రెస్ పార్టీ నిరంతరంమ ద్దతిస్తుందని, మణిపూర్‌లో సాధారణపరిస్థితులు నెలకొనేందుకు ఎలాంటి కార్యాచరణకైనా మద్దతునిస్తుందన్నారు. ఖర్గేతోపాటు మాజీ ముఖ్యమంత్రి ఇబోబిసింగ్, కాంగ్రెస్‌నేత ముకుల్ వాస్నిక్, మాజీ డిప్యూటి సిఎం గైకాన్‌గం, పిసిసి అధ్యక్షుడు కీషమ్ మేఘచంద్రసింగ్‌లతోపాటు ఎఐసిసి మణిపూర్ ఇన్‌ఛార్జి భక్తచరణ్‌దాస్‌లు కూడా పాల్గొన్నారు. తర్వాత మీడియా సమావేశంలో ఎఐసిసి ప్రధాన కార్యదర్శి జైరామ్‌రమేష్ మాట్లాడుతూ విభజన రాజకీయాలవల్లనే ఈపరిస్థితులు దాపురించాయని విమర్శించారు. బిజెపి ఉద్దేశ్యపూర్వక విధివిధానాలే అశాంతికి కారణమన్నారు. గడచిన 22 ఏళ్లలో రెండోసారి మణిపూర్‌లో అల్లర్లుచోటుచేసుకున్నాయన్నారు. 2001లో వాజ్‌పేయి హాంలో ఒకసారి జరిగితే మళ్లీ 2023లో మోడీ హయాంలో ఉన్నకాలంలోనే ఘర్షణలు చెలరేగాయన్నారు. బిజెపి రాజకీయాలు, సిద్ధాంతాల వెనక అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. మణిపూర్‌ను విభజించి చిచ్చుపెడుతోందని ఆరోపించారు. అనేకమంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారన్నారు. వందలాదిఇళ్లు తగులబెట్టారని ఆరోపించారు. వేలాదిగా ప్రజలు శరణార్థులుగా ఇతర రాష్ట్రాలకువెళ్లిపోయారన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ బిజె పి డివైడ్ అండ్ రూల్ విధానమే ఈ ముప్పుకు కారణమని ఆయన అన్నారు. మిలిటెంట్‌గ్రూపుల వల్లనే 15 నెలలక్రితం బిజెపి భారీ మెజార్టీతో రాష్ట్రం లో గెలుపును సాధించిందని, ఎన్నికల్లో గెలుపు కోసం మిలిటెంట్లతో రాజీపడిందని రమేష్ ఎద్దేవా చేసారు.

# పశ్చిమ దేశాలను కాదని.. పుతిన్‌కు అండగా దక్షిణాఫ్రికా!

**మాస్కో, మే 30:** అంతర్జాతీయ న్యాయస్థానం (ఐసిసి) నుంచి అరెస్టు వారెంట్‌ను ఎదుర్కొంటున్న రష్యా అధ్యక్షుడు పుతిన్ విషయంలో దక్షిణాఫ్రికా కీలక నిర్ణయం తీసుకుంది. తన దేశంలో పుతిన్‌ను అరెస్టు చేయకుండా దౌత్యపరమైన రక్షణ ఇచ్చింది. ఈ యేడాది ఆగస్టులో జరగబోయే బ్రిక్స్ సదస్సుకు దక్షిణాఫ్రికా ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ క్రమంలో పుతిన్‌తో పాటు ఆ దేశ ప్రతినిధులకు ఈ రక్షణ కల్పించింది. గత యేడాది ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్యను ప్రారంభించింది. ఆ దురాక్రమణపై అంతర్జాతీయంగా వ్యతిరేకత వ్యక్తమవుతూనే ఉంది. ఆ దాడిలో భాగంగా ఉక్రెయిన్‌లోని చిన్నారులను రష్యా అపహరించుకుపోయిందన్న ఆరోపణలపై మార్చిలో ఐసిసి అరెస్టు వారెంట్ జారీచేసింది. దీనిని అప్పట్లోనే రష్యా తోసిపుచ్చింది. ఐసిసి సభ్య దేశంగా పుతిన్ తమ దేశం వస్తే, దక్షిణాఫ్రికా అరెస్టు చేయాల్సి ఉంటుంది. అయితే దీనికి వ్యతిరేకంగా ఆ దేశం తాజా ప్రకటన విడుదల చేసింది. ఇదంతా సాధారణ ప్రక్రియలో భాగమని, తమ దేశంలో జరిగే అంతర్జాతీయ సమావేశాలకు ఈ తరహా నోటీసులు జా రీచేస్తుంటామని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తెలిపారు. బ్రిక్స్‌లో బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికా భాగం. ఈ యేడాది బ్రిక్స్ సదస్సులకు దక్షిణాఫ్రికా ఆతిథ్యం ఇస్తోంది. దీనిలో భాగంగా జూన్1-2 తేదీల్లో కేప్‌టౌన్‌లో బ్రిక్స్ మంత్రిత్వ స్థాయి సమావేశం జరగనుంది. ఆగస్టు 22-24 జోహాన్నెస్‌బర్గ్‌లో 15వ బ్రిక్స్ సదస్సు జరగనుంది. దీనికి పుతిన్ హాజరవుతారనే వార్తలు చర్చకు దారితీశాయి. ఐసిసి ఒప్పందంపై రష్యా సంతకం చేయలేదు. ఐసిసి సభ్య దేశాల్లో పుతిన్ పర్యటించనంతకాలం ఆయన్ను అరెస్టు కుదరదని ఇదివరకే నివేదికలు వెల్లడించాయి.





# మణిపూర్ అల్లర్లలో మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల సాయం

### హింసాత్మక జిల్లాల్లో పర్యటించిన కేంద్ర మంత్రి అమిత్‌షా

**ఇంపాల్, మే 30:** హింసతో అట్టుడికిపోతున్న మణిపూర్ అల్లర్లలో మృతిచెందిన కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం పది లక్షలరూపాయలు ఆర్థికసాయంయప్రకటించింది. కేంద్ర హోం మంత్రి అమిత్‌సా హింసాత్మకంగా ఉన్న జిల్లాల్లో పర్యటించారు. చురచందాపూర్‌జిల్లాలో హోంమంత్రి పర్యటన సందర్భంగా అక్కడి గిరిజన మహిళలు నినాదాలుచేస్తూప్రదర్శన నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వమే తమ సమస్యకు పరిష్కారంచూపుతుందని పోస్టర్లను పట్టుకుని ప్రదర్శనచేసారు. ఆ తర్వాత ఇంపాల్‌లో పలువురు గిరిజన నేతలనుకూడా కేంద్ర మంత్రి కలుసుకని చర్చలు జరిపారు. ముఖ్యమంత్రి బీరేంద్రసింగ్ ఇతర సీనియర్ అధికారులతో పరిస్థితిపై సమీక్షచేసారు. మణిపూర్‌లో శాంతి నెలకొల్పి సాధారణపరిస్థితులు ఏర్పడందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేస్తుందని హోంమంత్రికి హామీ ఇచ్చారని ఆశాఖప్రకటన విడుదలచేసింది. ముఖ్యమంత్రి సెక్రటేరియట్‌లో అనేక మంది ప్రనముఖులు, గిరిజన తెగలతో హోంమంత్రి చర్చలుజరిపారు. బిఎస్‌ఎన్‌ఎల్ సాయంతో టెలిఫోన్‌లైన్లు కూడా ఏర్పాటుచేసేందుకు కేంద్రం హామీ ఇచ్చింది. అటవీప్రాంతంలోని కుకీ గ్రామస్తులను ఖాళీచేయించడంతో ఈ వివాదం మొదలయింది. చినచిన్న అల్లర్లుగాసాగిన ఈ ఘర్షణలు రానురాను రాజకీయరంగుపులుముకుని మణిపూర్ మొత్తం అట్టుడికిపోయేలాచేసింది. మైతీకులస్తులు తమను ఎస్టీజాబితాలో చేర్చాలని, తమకు ఎస్టీహోదా కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. అంతకుముందు త్రివిధదళాల అధిపతి జనరల్ అనిల్‌చౌహాన్ ఈ ప్రాంతాన్ని సందర్శించారు. మణిపూర్‌లో అల్లర్లు సద్దుమణిగేందుకు కొంత సమయం పడుతుందని, రెండుతెగలమధ్య గర్షణ అని ఇదేమీ కల్లోలిత ప్రాంత మిలిటెన్సీకి సంబంధం లేదని స్పష్టంచేసారు. ఇది కేవలం శాంతిభద్రతల సమస్య మాత్రమేఅని రాష్ట్రప్రభుత్వానికి పూర్తిస్థాయిలో సహకరిస్తున్నట్లు చౌహాన్ తెలిపారు. వందలాది మంది ప్రాణాలు కాపాడేందుకు తమ సిబ్బంది అవిరళ కృషిచేసారని, ఈ సమస్యలన్నీ సద్దుమణిగేందుకు మరికొంత సమయం పడుతుందని చౌహాన్ వెల్లడించారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 224, మృతులు ఒకరు
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,90,278

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, మే30:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటలో దేశవ్యాప్తంగా 224 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,90,278కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,53,908మంది కోలుకోగా 4503 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,867కి చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,69,199కి చేరగా, 80,20,361 మంది వరకు కోలుకున్నారు. 1,48,552 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,06,029కి చేరింది. అందులో 68,32,214మంది కోలుకున్నారు. 71,927మంది మరణించారు.

కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,88,309కి చేరింది. అందులో 40,47,837మంది కోలు కున్నారు. 40,355మంది మరణించారు.

తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,10,491కి చేరింది. అందులో 35,72,332మంది కోలు కున్నారు. 38,080మంది మరణించారు.

# పరిస్థితులు సద్దుమణిగేందుకు కొంత సమయం పడుతుంది: సిడిఎస్

**ఇంఫాల్, మే 30:** ఈశాన్య రాష్ట్రం మణిపూర్ హింసకు రెండు జాతుల మధ్య నెలకొన్న వైరమే కారణమని, దానికి వేర్పాటువాదంతో ఎటువంటి సంబంధం లేదని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ వెల్లడించారు. ఈ మేరకు ఆయన మంగళవారం మాట్లాడుతూ, మణిపుర్‌లో పరిస్థితికి వేర్పాటువాదంతో సంబంధం లేదు. అది కేవలం రెండు జాతుల మధ్య ఘర్షణల ఫలితం. అది శాంతిభద్రతల సమస్య. మేము రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తిగా సహకరిస్తున్నాం. మా విధులను సమర్థంగా నిర్వహించాం. పెద్ద సంఖ్యలో ప్రజల ప్రాణాలను కాపాడాం. మణిపుర్‌లో సమస్యలు తక్షణమే పరిష్కారం కావు. వాటికి కొంత సమయం పడుతుంది. అవి పూర్తిగా సద్దుమణుగుతాయని భావిస్తున్నాను అని పేర్కొన్నారు. మరోవైపు మణిపుర్‌లో నాలుగు రోజుల పాటు పర్యటించేందుకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఇప్పటికే రాష్ట్రానికి చేరుకొన్నారు. సోమవారం రాత్రి ఆయన ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్, మంత్రి వర్గంతో సమావేశం అయ్యారు. మంగళ, బుధవారాల్లో కూడా ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. రాష్ట్రంలో హింస చెలరేగిన చురాచాంద్‌పుర్‌లో పర్యటించనున్నారు. దీంతో పాటు కుకీ, మెయితీ వర్గాలతో ఆయన చర్చలు జరపనున్నారు. ఈ జాతుల మధ్య హింసలో మరణించిన వారికి రూ.10 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని కేంద్రం, మణిపుర్ రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించాయి. దీంతో పాటు బాధిత కుటుంబాల్లో ఒకిరిక ఉద్యోగం కూడా ఇవ్వనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. పరిహారం సొమ్ములో చెరి సగం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భరించనున్నాయి.



# ప్రపంచదేశాల్లో పెరుగుతున్న వైరస్ కేసులు - 68.94 కోట్లమందికి వైరస్ 68.84 లక్షలమంది మృతి

**జెనీవా, మే 30:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతున్నాయి. చిన్నచిన్న దేశాల్లో పలు రకాల ఇన్‌ఫ్లుయెంజా వైరస్‌లు కూడా ఇందుకు తోడవుతుండటంతో ప్రపంచ వ్యాప్తంగా కేసులు పెరుగుతున్నాయి. మంగళవారం నాటికి ప్రపంచదేశాల్లో మొత్తం 68.94 కోట్లమందికికరోనాసోకి వారిలో 68.84 లక్షలమందిచనిపోయారు. మరో 38,112 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 66.19 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.93 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 20.61 లక్షలమంది చనిపోయారు. మరో 5786 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.53 కోట్లకుపైగా నమోదుకాగా మరో 19.53 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.67 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 16.33 లక్షలమందిచనిపోయారు. మరో 6209 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.26 కోట్లకుపైగా నమోదు కాగా మరో 24.78 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.74 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.46 లక్షల మంది చనిపోయారు. మరో 15,347 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.12కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.47 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో ం. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.87 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.55 లక్షలమందిచనిపోయారు. మరో 10,123 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 8,85 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోప్రాటం చేస్తున్నారు. ఆఫ్రికాలో 1.28 కోట్లమంది లో బాధితులో 2,58,767 మందిచనపిఒయారు.

# రాష్ట్రంలో తిరిగే పలు వేసవి రైళ్ల గడువు పెంపు

**గుంతకల్లు రైల్వే, మే 30 ప్రభాతవార్త** ప్రస్తుత వేసవి సీజన్‌ముగింపు దశ నేపథ్యంలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో నడుపుతున్న పలు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులు గడువును పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

**కాచిగూడ-తిరుపతి-కాచిగూడ ప్రత్యేక రైళ్లు :**

.ప్రతి గురువారం కాచిగూడ నుంచి బయల్దేరే నెంబర్07061 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును జూన్01 వరకు, ప్రతి శుక్రవారం తిరుపతి నుంచి కాచిగూడకు బయల్దేరే నెంబర్07062 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను జూన్ 02వ తేది వరకు పొడిగించారు. ఈ రైళ్లు మార్గ మధ్యంలో షాద్‌నగర్, మహబూబ్‌నగర్, వనపర్తిరోడ్, గద్వాల, కర్నూలు, ద్రోణాచలం (డోన్), గుత్తి, తాడిపత్రి, కడప, రాజంపేట, రేణిగుంట, రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

**కాచిగూడ-కాకినాడ-కాచిగూడ ప్రత్యేక రైళ్లు :**

ప్రతి శనివారం కాచిగూడ నుంచి కాకినాడ టౌన్‌కు బయల్దేరే నెంబర్ 07417 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును జూన్ 03 వరకు పొడిగించగా, ప్రతి ఆదివారం కాకినాడ టౌన్ నుంచి కాచిగూడకు బయల్దేరే నెంబర్07418 వీక్లీప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను జూన్ 04 వరకు పొడిగించారు. ఈ రైళ్లు మార్గ మధ్యంలో ఖాజీపేట, వరంగల్లు, మహబూబాబాద్, ఖమ్మం, రాయనపాడు, గుడివాడ, కైకలూరు, ఆకివీడు, భీమవరం టౌన్, తణుకు, నిడదవోలు, రాజమండ్రి, సామర్లకోట రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.



## జూన్2 నుంచి సైబర్ నెట్ ద్వారా ఫస్ట్‌డే, ఫస్ట్ షో కాన్సెప్ట్‌తో సినిమా ప్రదర్శన

### - సైబర్‌నెట్ చైర్మన్ గౌతమ్‌రెడ్డి

**విజయవాడ, మే30, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఒక సినిమా రిలీజ్ అయిన రోజునే ఫైబర్‌నెట్‌లో తిలకించే అవకాశముంటుందని ఆ సంస్థ చైర్మన్ పూనూరు గౌతమ్ రెడ్డి తెలిపారు. ఫస్ట్‌డే, ఫస్ట్‌డే షో కాన్సెప్ట్‌తో సినిమా ప్రదర్శన సదుపాయాన్ని తీసుకుని ఆనున్నట్లు గౌతమ్ రెడ్డి తెలిపారు.ఒక సారి సబ్ స్క్రైబ్ చేసుకుంటే 24 గంటలు పాటు సినిమా చూసే అవకాశం కల్పించినట్లు తెలిపారు.ఏపీ ఫైబర్ నెట్‌ను ప్రేక్షకులకు మరింత చేరువ చేయాలన్నదే తమ సంస్థ లక్ష్యమన్నారు.ఇందుకు సీఎం జగన్ కీలకాదేశాలు జారీ చేసారన్నారు.జూన్2న విశాఖలో ఫస్ట్‌డే,ఫస్ట్ షో కాన్సెప్ట్ లాంఛనంగా ప్రారంభిస్తామన్నారు. నిర్మాతల మండలి, నటీనటుల సమక్షంలో కాన్సెప్ట్‌ను ప్రారంభిస్తామన్నారు. 55వేల కిలో మీటర్ల మేర ఓఎఫ్‌సీ కేబుల్ వేయాలన్నదు తమ లక్ష్యంగా చెప్పారు.37వల కిలో మీటర్ల ఓఎఫ్‌సి కేబుల్ వేసామన్నారు.7600పైగా గ్రామ పంచాయ తీలకు చేరువయ్యామన్నారు. పాఠశాలలకు నెట్ అందించడంలో ప్రథమ భాగంలో ఉన్నామ న్నారు. గ్రామ సచివాలయాలు, ఆర్బీకెలకు కనెక్టివిటీ కలిగి ఉన్నామన్నారు.5 కంపెనీలతో సెటాఫ్ బాక్స్‌లు తయారు చేయిస్తున్నా మన్నారు. సెటాఫ్ బాక్స్‌ల కొరతను అధిగమిస్తా మన్నారు.

## ప్రాణాలు హరిస్తున్న కెమికల్ ఫ్యాక్టరీలను తరలించాలి

**జగ్గయ్యపేట, మే 30, ప్రభాతవార్త** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రాంతంలో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కెమికల్ కర్మాగారాలను తరలించి ప్రజల జీవనప్రమాణాలను కాపాడాలని జిల్లా సిపిఎం కార్యదర్శి డివి కృష్ణ డిమాండ్‌చేశారు. మంగళవారం జగ్గయ్యపేటలో ప్రజా సంఘాలు, విద్యార్థులు, సిపిఎం కార్యకర్తలతో కాలుష్య నివారణ కోరుతూ ర్యాలీ నిర్వహించి రెవిన్యూ అధికారుల ద్వారా ప్రభుత్వానికి వినతిపత్రం సమర్పించారు. మండల, పట్టణ సిపిఎం కార్యదర్శి, ఐద్వా రాష్ట్ర నాయకురాలు సోమోజు నాగమణి ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమాలకు ఎన్‌టిఆర్ జిల్లా సిపిఎం కార్యదర్శి డివి కృష్ణ ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రజావాణిని ఎలుగెత్తి చాటారు. మండలంలోని షేర్‌మహ్మద్‌పేట గ్రామ సమీపంలోగల గ్రీన్‌టెక్ ఫ్యాక్టరీని, ఆటోనగర్‌లో కాలుష్యాన్ని భూగర్భంలోకి, ఆకాశంలోకి చిమ్ముతున్న ఫార్మా ఫ్యాక్టరీలను ఇక్కడి నుండి తరలింపజేయాలని కృష్ణ డిమాండ్‌చేవారు. ఇప్పటికే సిమెంట్ పరిశ్రమల కారణంగా వ్యాపిస్తున్న ధూళి కాలుష్యంతో ఈప్రాంతవాసులు ఉక్కిరిబిక్కిరి అవుతుంటే ఇప్పుడు అనుమతులు కూడా లేని కెమికల్ ఫ్యాక్టరీలు యధేచ్ఛగా ఉత్పత్తులు చేయటం దుస్సాహసమని ధ్వజమెత్తారు. ప్రజాభిప్రాయ సేకరణ కూడా లేకుండా ఫ్యాక్టరీలు ఎలా పెడుతున్నారని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాగా కార్యక్రమంలో జిల్లా సిపిఎం కార్యదర్శివర్గ సభ్యులు ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, సిపిఎం నాయకులు కాకనబోయిన లింగారావు, కోట కృష్ణ, దంతాల వెంకటేశ్వర్లు, కోట రవికుమార్, షేక్ గౌస్‌మియా, ఎస్ రామనాథం, రావెళ్ళ శేషు, దంతాల రాజేశ్వరి, కె వెంకటేశ్వర్లు, షేక్ బడేమియా, ఎలకమ్మ, చల్లా శ్రీను, కోలాట శిక్షకులు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



కాలుష్య సమస్యలపై రెవిన్యూ అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న ఎన్‌టిఆర్ జిల్లా సిపిఎం కార్యదర్శి డివి కృష్ణ, నాగమణ, నేతలు, విద్యార్థులు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులు దుర్మరణం

**మార్కాపురం, మే 30, ప్రభాతవార్త** రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులు మృతి చెందారు. ఈ ఘటనలో పెద్దారవీడు సమీపంలోని అంకాలమ్మ దేవాలయం మూల మలుపు వద్ద మంగళవారం చోటు చేసుకుంది. విద్యార్థులు ఇద్దరూ మోటారు సైకిల్‌పై వస్తుండగా ఎదురుగా వస్తున్న లారీని ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. మండల కేంద్రమైన పెద్దారవీడు గ్రామానికి చెందిన లక్కాకుల రజనీకాంత్ (14), కాయకాకుల అనేష్(14) ఇద్దరూ స్నేహితులు లక్కాకుల రజనీకాంత్ మార్కాపురం పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్ నందు 8వ తరగతి చదువుతున్నారు. కాయకాకుల అనేష్ పెద్దారవీడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. వీరిద్దరి నివాసాలు పెద్దారవీడులో ఒకే వీధిలో ఉన్నందున చిన్ననాటి నుంచి మంచి స్నేహంగా మెలిగేవారు. లక్కాకుల రజనీకాంత్ అవ్వ, తాతల స్వగ్రామం ఇదే మండలంలోని రామాయపాలెం కాగా.. అక్కడ నుంచి బియ్యం తీసుకువచ్చేందుకు పెద్దారవీడు నుంచి మోటారు సైకిల్‌పై కాయకాకుల అనేష్‌తో ఉదయం వెళ్లడంజరిగింది. రామాయపాలెం నుంచి తిరుగు ప్రయాణమయ్యారు. పెద్దారవీడు సమీపంలోని అంకాలమ్మ దేవస్థానం సమీపంలో గల మూల మలుపు వద్దకు రాగానే లారీ ఎదురు పడింది. మలుపు కావడంతో మోటారు సైకిల్‌ను కంట్రోల్ చేసుకోలేకపోయారు.





## పిడుగు పడి ఒకరు మృతి

**బల్లికురవ, మే 30, ప్రభాతవార్త** బల్లికురవ-మార్టూరు రహదారిలో మంగళవారం సాయంత్రం పిడుగు పడి ఒకరు మృతి చెందగా, మరోకరు గాయాల పాల య్యారు. మార్టూరు జనార్ధన్ కాలనీకి చెందిన అక్కయ్యస్వామి (55) ఈ ప్రమాదంలో మరణించాడు. అక్కయ్య స్వామి అమ్మవారి గుడుల్లో పూజాది కార్య క్రమాలు నిర్వహించడంలో పేరొందాడు. బల్లి కురవ, మార్టూరు మండలాల్లో పూజా కార్య క్రమాలు నిర్వహిస్తుంటారని తెలుస్తోంది. ఈ క్రమంలో భాగంగానే బల్లికురవ నుండి మార్టూరు వెళ్తున్న క్రమంలో నక్కబొక్కలపాడు సమీపంలో ఈదురు గాయాలు, ఉరుములతో కూడిన వర్షం కారణంగా పిడుగు పడటంతో తన ద్విచక్రవాహనంపై నుండి కిందపడి మృతి చెందాడు. అతనికి సహాయకుడిగా ఉన్న మరో వ్యక్తి గాయాల పాలయ్యాడు. సమాచారం అందుకున్న ఎస్సై వేమన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్టూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

# హిందూపురం ఎమ్మెల్యే టికెట్ ఇక్బాల్‌కే ఇవ్వాలి

### - జగన్‌ను కోరిన ముతావలీలు - రసకందాయంలో హిందూపురం రాజకీయం

**హిందూపురం, మే 30 ప్రభాతవార్త** హిందూపురం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో రాజకీయం రసకందాయంగా మారింది. ఎమ్మెల్యే టికెట్ కోసం నాలుగు స్తంభాల ఆట తరహాలో రాజకీయం నడుస్తుండగా కొద్దిరోజుల క్రితం ఇద్దరు నాయకులను సిఎం పిలిచి ఎమ్మెల్యే టికెట్ అవకాశం వుండదని వేరే రూపంలో న్యాయం చేస్తామని హామి ఇచ్చినట్లు సమాచారం. ఈ క్రమంలో టికెట్ ముస్లింమైనార్టీలకు కేటాయించాలన్న డిమాండ్‌తో ఆ సామాజికవర్గం వారు మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి డిమాండ్ చేయడంతో వైసిపి రాజకీయం ఆసక్తికరంగా మారింది. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో హిందూపురం ఎమ్మెల్యే టికెట్‌ను ఎంఎల్‌సి మహమ్మద్‌ఇక్బాల్‌కే కేటాయించాలని స్థానిక జామియా మసీదు ముతవల్లిలు, ముస్లింమత పెద్దలు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం మధ్యాహ్నం ఆల్‌హిలాల్ మైదానంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. జామియామసీదు కమిటీ ముతవల్లి నూరుల్లాఖాన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో కలీముల్లా, తదితరులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ కొద్దిరోజులుగా జరుగుతున్న ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే టికెట్ ఇక్బాల్‌కు కాకుండా వేరే వారికి ఇస్తారని వినిపిస్తోందని అందుకే తాము ఈ ప్రెస్‌మీట్ పెట్టి సిఎంను కోరుతున్నామన్నారు. 2019 అసెంబ్లీ ఎన్నికల సమయంలో పోలింగ్‌కు 20 రోజుల ముందు హడావుడిగా మహమ్మద్‌ఇక్బాల్‌కు జగన్ టికెట్ ఇచ్చారని అంత తక్కువ సమయంలో హిందూపురంలోని ముస్లింలు, ఇతరులతో సత్‌సంబంధాల ఏర్పాటు చేసుకునేందుకు సమయం సరిపోనందున ఆ ఎన్నికల్లో స్వల్ప ఓట్ల తేడాతో ఇక్బాల్ ఓటమి చెందారన్నారు. అయితే ఆ తరువాత నాలుగేళ్లుగా నియోజకవర్గంలో ఆయన కష్టపడి పనిచేస్తున్నారన్నారు. హిందూపురం టికెట్ ముస్లింలకేనని గతంలో జగన్ ఇచ్చిన మాటకు కట్టుబడి ఈసారి కూడా ఇక్బాల్‌కు టికెట్ ఇస్తారన్న నమ్మకం వుందన్నారు. ఒకవేళ అభ్యర్థిని మార్చి ఇతరులకు ఇస్తే ముస్లింలంతా సమావేశమై తదుపరి నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. మన్సూర్‌ఖాన్ తదితరులు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో ఇక్బాల్‌కు టికెట్ ఇస్తే మంచి మెజార్టీతో గెలిపించుకుంటామని ఐక్యంగా గెలుపుకు ముస్లింలు, వైసిపి కార్యకర్తలు పనిచేస్తారన్నారు. గ్రూపు రాజకీయాలు హిందూపురంలో ఎక్కువగా వున్నది తెలిసిందేనని అయితే ఎమ్మెల్యే టికెట్ విషయంలో మరోమారు ఇక్బాల్‌కు ఇవ్వడం వల్ల వైసిపి గెలిచి తీరుతుందన్నారు.

ఈ సమావేశంలో మున్సిపల్‌వైస్‌చైర్మన్ జబీవుల్లా, కౌన్సిలర్లు రోషన్‌అలి, అయూబ్, నాయకులు ఆర్‌కె ఖలీల్, బాబా, తదితరులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న ముతవల్లిలు

# దిగ్విజయంగా జగన్మోహనరెడ్డి నాలుగేళ్ల సుపరిపాలన

**జగ్గయ్యపేట, మే 30, ప్రభాతవార్త :** ప్రజల కష్టనష్టాల గురించి అధ్యయనంచేసి, కష్టకాలంలో కూడా ప్రజల సంక్షేమానికి పెద్దపీటవేసి సుపరిపాలన అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సుపరిపాలన జనరంజకంగా నాలుగేండ్లు పూర్తిచేసుకుందని పలువురు వైఎస్ఆర్‌సిపి నాయకులు పేర్కొన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగేండ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా మంగళవారం ప్రభుత్వవిప్, స్థానిక ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను సూచనలతో వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాలర్పించారు. యువజన నేత సామినేని వెంకటదుర్గాప్రసాద్, కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పార్టీ కార్యాలయం వద్ద డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు అలంకరించి నివాళులర్పించారు. కేక్‌కట్‌చేసి పంచిపెట్టారు. 175 అసెంబ్లీ సీట్లకు ఏకంగా 151 సీట్లు సాధించి 2019 మే 30వ తేదీన సిఎంగా ప్రమాణస్వీకారం చేసిన జగన్మోహనరెడ్డి లోక్‌సభ స్థానాల్లో కూడా 25కు 22 కైవశంచేసుకుని చరిత్ర సృష్టించారని నాయకులు అభినందించారు. రాష్ట్ర ఆదాయం పడిపోయినా సంక్షేమ పథకాలు అమలుచేస్తూ, ప్రజలకిచ్చిన హామీలను ఇప్పటికే 90 శాతం పూర్తిచేశారని పేర్కొన్నారు. గత ఎన్నికల్లో టిడిపి ఎన్నికల మ్యానిఫెస్టోలో 600లకు పైగా హామీలు ఇచ్చి ఏఒక్కటీ చంద్రబాబు నెరవేర్చలేదన్నారు. సిఎం జగన్మోహనరెడ్డి ఇప్పటికే ఇచ్చిన హామీల్లో 98.4 శాతం నెరవేర్చారన్నారు. రాబోవు ఎన్నికల్లో వైఎస్ఆర్‌సిపిని తిరిగి ఎన్నుకోవాలని, నియోజకవర్గంలో సామినేని ఉదయభానును, రాష్ట్రంలో వైఎస్ జగన్మోహనరెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తిచేశారు. కాగా కార్యక్రమంలో కెడిసిసి చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంధ్ర, వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, హాఫీజున్నీసా ఫిరోజ్‌ఖాన్, యార్డు ఉపాధ్యక్షులు మానేపల్లి నాగబ్రహ్మం, పట్టణ సచివాలయాల కన్వీనర్ తుమ్మేపల్లి నరేంద్రరావు, విజయవాడ శ్రీదుర్గమ్మ ఆలయ ట్రస్టీ నంబూరి రవి, మున్సిపల్ కౌన్సిలర్లు, మండల,పట్టణ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పలు గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు. కార్యక్రమానంతరం పట్టణంలో పలు అభివృద్ధి పనులకు నేతలు శంకుస్థాపనలుచేశారు.



వైఎస్ఆర్ కాంగ్రెస్ కార్యాలయం వద్ద వేడుకగా కేక్‌కట్‌చేస్తున్న పార్టీ యువజన నేత సామినేని వెంకటదుర్గాప్రసాద్, జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర.

# మంత్రి జగదీశ్వర్‌రెడ్డి కాన్వాయికి త్రిబుల్ ఆర్ భూబాధితుల బ్రేక్

- భూబాధితులు, పోలీసులకు మధ్య తోపులాట.. ఉద్రిక్తత
- ఆందోళనకారుల్ని అరెస్టుచేసి తుర్కపల్లి పోలీసుస్టేషన్‌కు తరలింపు
- కలెక్టరేట్ ముందు గడ్డి దగ్ధం.. రాస్తారోకో చేసిన రైతులు

**భువనగిరి, ప్రభాతవార్త:** త్రిబుల్ ఆర్ రోడ్డు బాధిత రైతులు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి కాన్వాయిని అడ్డుకొని తమ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఊహించని విధంగా పోలీసుల కళ్లు కప్పి మంత్రి కాన్వాయ్‌ని అడ్డుకోవడంతో మంత్రితో సహా ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు కంగుతిన్నారు. ఈ నేపథ్యంలో తీవ్ర అసహనానికి గురైన మంత్రి పోలీస్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే పోలీసులు తేరుకొని ఆందోళన కారులను చెదరగొట్టి భూ బాధితుల సంఘం అధ్యక్షులు కాంగ్రెస్ నాయకుడు తంగేళ్లపల్లి రవికుమార్ బీజేపీ రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి, రైతు సంఘాల నాయకులు, ఇతర ఆందోళన కారులను అరెస్ట్ చేసి, డిసిఎం వ్యాన్‌లో తుర్కపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

అరెస్టులకు నిరసనగా రైతులు కలెక్టరేట్ కార్యాలయం ముందు గడ్డిని దగ్ధం చేసి హైదారాబద్ వరంగల్ హైవేపై ధర్నా రాస్తారోకో నిర్వహించి ప్రభుత్వానికి మంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్‌లో జూన్ 2 నుంచి 22వ తేదీ వరకు 21 రోజులపాటు జరిగే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలపై మంగళవారం జరిగిన ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్యేల కలెక్టర్ల, అధికారుల సన్నాహా సమావేశానికి ముఖ్యఅతిధిగా మంత్రి జగదీశ్వర్‌రెడ్డి విచ్చేశారు. సుదీర్ఘంగా ఐదు గంటలపాటు ఉత్సవాలు నిర్వహణపై ప్రజాప్రతినిధులతో, అధికారులతో చర్చించారు. సాయంత్రం తిరిగి మంత్రి ఎమ్మెల్యేలతో కలిసి తన కాన్వాయ్‌లో బయలుదేరారుతుండగా అప్పటికే గత రెండు రోజుల నుండి త్రిబుల్ రోడ్ బాధితుల సంఘం ఆధ్వర్యంలో రైతులు 48 గంటల రిలే నిరాహార దీక్షలు కలెక్టరేట్ కార్యాలయం ముందు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మంత్రిని కలిసి తమ సమస్యలు విన్నవించుకోవాలని బాధితుల సంఘం పోలీసులను త్వరగా వారందుకు నిరాకరించారు. ఏ విధంగానైనా మంత్రిని అడ్డుకోవాలని, సమస్యను ఆయన దృష్టికి తీసుకురావాలని, 200 మంది రైతులు నినాదాలు చేసుకుంటూ కలెక్టరేట్ ప్రధాన గేటు వద్దకు చేరుకున్నారు. పోలీసులు ముందస్తుగా గేటు మూసి వేయడంతో రైతులంతా అక్కడనే ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పోలీసులతో వాగ్వాదానికి దిగగా ఇరువర్గాల మధ్య తోపులాట జరిగి ఉధృత వాతావరణం నెలకొంది. జరుగుతుండగానే పోలీసులు మంత్రి కాన్వాయ్‌ని ఎమ్మెల్యేల కారులను, కలెక్టర్ బంగ్లాకు వెళ్లే రెండవ గేటు ద్వారా దారి మళ్లించారు. ఈ విషయాన్ని ముందే పసిగట్టి ఆందోళన కారులు అటువైపు పరిగెత్తి మంత్రి కాన్వాయి మీద పడి అడ్డుకున్నారు. దీంతో ఎమ్మెల్యేల, అధికారుల కార్లు ఎక్కడెక్కడ ఆగిపోయాయి. పోలీసులు ఆందోళనకారులను చదరగొట్టి మంత్రి కాన్వాయిని ఎమ్మెల్యేల కార్లను పంపించారు. రోడ్డు మీద దొరికిన వారిని దొరికినట్లుగా అరెస్టు ు చేశారు.



మంత్రి జగదీశ్వర్‌రెడ్డి కాన్వాయికి అడ్డంగా రోడ్డుపై బైఠాయించిన భూబాధితులు

## దోచుకోవడానికి దొంగల్లా వస్తున్న విపక్ష నేతలు

### కాంగ్రెస్, బిజెపి వస్తే సంక్షేమ పథకాలు అంతే

### షాద్‌నగర్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**షాద్‌నగర్, మే 30, ప్రభాతవార్త:** పోరాడి సాధించుకున్న తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో దేశానికే ఆదర్శంగా నిలిచే స్థాయిలో అన్ని రంగాల్లో దూసుకుపోతుంటే... అభివృద్ధిని చూసి ఓర్వలేని కాంగ్రెస్, బీజేపీ ప్రతిపక్షా నాయకులు దొంగల్లా రాష్ట్రంపై పడి దోచుకెళ్లడానికి వస్తున్నారని, వారిని తరిమికొట్టాల్సిన సమయం ఆసన్నమైందని ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో స్థానిక ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఆధ్వర్యంలో 1.70 కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్సీ సురాభివాణిదేవి హాజరై ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగసభలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ... ఎన్నో ఉద్యమాలు ఎన్నో పోరాటాలు, ఎంతో మంది ప్రాణత్యాగాలతో పోరాడి సాధించుకున్న తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ సుపరిపాలనలో రాష్ట్రం అభివృద్ధివైపు దూసుకుపోతుందని ఆయన అన్నారు. ఇప్పటి వరకు దేశాన్ని, రాష్ట్రాన్ని దివాలా తీసేలా పాలనలు చేసిన పార్టీలు ఈ రెండే అని బీజేపీ, కాంగ్రెస్ పార్టీల తీరును దుయ్యబట్టారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల వర్గాలను కేంద్ర ప్రభుత్వం నిలువున ముంచిందని, సంవత్సరానికి 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న కేంద్రం వాటి లెక్క చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

**షాద్‌నగర్ అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి ఆమోఘం**

షాద్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధికి మీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ కృషి ఎలకట్టలేమని, సిఎం కేసీఆర్‌తో నియోజకవర్గ అభివృద్ధి కోసం కొట్లాడి మరీ నిధులు తెచ్చుకుంటారని ఆయన ప్రశంసించారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అంజన్న అంటే ఎంతో ఇష్టమని, ఆయన ఏదీ అడిగిన ముఖ్య మంత్రి కాదన్నారు. షాద్‌నగర్‌లో చేపట్టిన అభివృద్ధి పనులు. మొదటగా రూ.15 కోట్ల నిధులతో కేశంపేట రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం పాత జాతీయ రహదారి విస్తరణ రెండో భాగానికి రూ.45కోట్లతో శంకుస్థాపన, నూతనంగా ముస్తాబైన గ్రంథాలయ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం రూ.95కోట్లతో చటాన్‌పల్లి రోడ్డులోని రైల్వే ఫ్లైఓవర్ పనులకు శంకుస్థాపనలు, ఎమ్మార్వో కార్యాలయం వద్ద నూతనంగా నిర్మించిన ప్రయా ణికుల విడిది భవనం, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాను ప్రారంభించారు.

## ఢిల్లీకి చేరిన ఎమ్మెల్యే దుర్గం చెన్నయ్య వివాదం

### జంతర్ మంతర్ వద్ద శేజల్ నిరసన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 30:** బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య,అరిజిన్ డెయిరీ నిర్వాహకుల మధ్య తలెత్తిన వివాదం దేశ రాజధాని ఢిల్లీకి చేరింది. లైంగిక వేధింపులకు పాల్పడిన దుర్గం చిన్నయ్యపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరుతూ డెయిరీ సీఈవో ఆదినారాయణ, సీఏవో శేజల్ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళనకు దిగారు. దీనిలో భాగంగా ఫ్లెక్సీని ప్రదర్శించారు. తనపై లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యపై జాతీయ కమిషన్, జాతీయ మానవ హక్కుల కమిషన్‌ను కలిసి పిర్యాదు చేసినట్లు శేజల్ తెలిపారు. దుర్గం చిన్నయ్య వల్ల తమ కంపెనీలో ఉన్న వాళ్లంతా రోడ్డున పడ్డారని బాధితురాలు శేజల్ ఆరోపించారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే తమను లైంగికంగా వేధిస్తున్నారని ఆరోపించారు. తమకు న్యాయం చేయాలని అంబేద్కర్ విగ్రహాన్ని వినతి పత్రం అందజేశారు. తాము బెయిల్‌పై బయటకు వచ్చినా బెదిరిస్తున్నారని ఆరోపించారు. దీనిపై పోలీసులకు పిర్యాదు చేసినా పట్టించుకోవట్లేదని శేజల్ పేర్కొన్నారు. దీనిపై జాతీయ మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపారు. తొలుత ఆయనను తమ కంపెనీ బ్రాంచ్ ఓపెనింగ్‌కు పిలిచామన్నారు.అయితే తమ కంపెనీలో షేర్ అడిగారని,అలా అయితేనే ఇక్కడ బ్రాంచ్ పెట్టేందుకు చాన్స్ ఇస్తానని అన్నారని శేజల్ ఆరోపించారు.

# సికిందరాబాద్ నగల దుకాణం లూటీపై వీడిన మిస్టరీ

- ఐటి అధికారుల ముసుగులో వచ్చి దోపిడీదారుల్లో నలుగురి అరెస్టు.. 573 గ్రాముల బంగారం జప్తు



సికిందరదాబాద్ నగల దుకాణంలో లూటీలో పట్టుబడిన నగలను మీడియాకు చూపుతున్న కొత్వాల్ ఆనంద్. చిత్రంలో ఉత్తర మండల డిసిపి చందనా దీప్తి, టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు, మహంకాళి ఎసిపి రమేష్ తదితరులు

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** సికిందరాబాద్‌లోని పాట్ మార్కెట్‌లో ఐటి అధికారుల ముసుగులో సిద్ధి వినాయక అనే నగల దుకాణంలో లూటీకి పాల్పడ్డ నేరగా ళ్లలో నలుగురిని పోలీసులు అరెస్టు చేశారు. మొత్తం పది మంది నేరగాళ్ల ఈ లూటీలో పాల్గొనగా ఇందులో నలుగురిని అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి 573 గ్రా ముల నగలను జప్తు చేశారు. అక్షయ్ కుమార్ నటించిన హిందీ సినిమా స్పెషల్ 26, తమిళ నటుడు సూర్య నటించిన సినిమా గ్యాంగ్‌లను అనుసరించిన నేరగాళ్లు ఈ లూటీకి పాల్పడినట్లు పోలీసులు తేల్చారు. దీనికి సంబంధించిన వివ రాలను సిటీ కొత్వాల్ ఆనంద్ మంగళ వారం మీడియాకు వెల్లడించారు. సికింద్రాబాద్‌లోని పాట్ మార్కెట్‌లో గల సిద్ధి వినాయక నగల దుకాణంలో ఈ నెల 27వ తేదీన ఉదయం 11.30 గంటలకు ఐదుగురు వ్యక్తులు ఉన్నపళంగా వచ్చి తాము ఐటి అధికారులమ ని చెబుతూ తమ వద్ద వున్న నకిలీ గుర్తింపు కార్డులు చూపి, సిబ్బందిని బెదరగొట్టి వారి సెల్‌ఫోన్లను లాక్కుని, అందరిని ఒక గదితో బంధించి, నగల కొనుగోలులో గో ల్‌మాల్ జరిగిందని చెబుతూ 1700 గ్రాముల బరువున్న 17 బంగారు బిస్కట్లను దోచుకోవడం తెలిసిందే. దీనిపై దుకాణం మేనేజర్ ఫిర్యాదు చేయగా మార్కెట్ పో లీసులు కేసు నమోదు చేసు కుని విచారణ చేబ ట్టగా సంచలన నిజాలు వెలుగు చూశాయి. ఐటి అధికారుల ముసుగులో వచ్చిన వారు బందిపోటు దొంగలుగా తేలింది. వీ రంతా మహారాష్ట్ర, కర్నాటక, గోవాకు చెందిన వారుగా తేలింది. పక్కా పథకం ప్రకారం పది మంది సభ్యులు గల ముఠా కొన్ని రోజుల ముందే హైదరాబాద్‌కు వచ్చి లాడ్జిలో బసచేసి వ్యూహాత్మకంగా నగల దుకాణంలో లూటీకి పాల్పడినట్లు గుర్తించారు. ఈ నేరానికి పాల్పడ్డ నేరగాళ్లు లాడ్జిలో తమ వివరాలు తెలియకుండా ఆధార్ కార్డులను లాడ్జి నిర్వాహకులకు వాట్సాప్ ద్వారా పంపి వెంటనే వాటిని డిలీట్ చేశారు. దీంతో పాటు తప్పుడు వివరాలు ఇచ్చారు. అయితే దీనిపై రంగంలో దిగిన టాస్క్‌ఫోర్స్, శాంతి భద్రతల పోలీసులు భిన్న కోణాల్లో విచారించారు. సిసి కెమెరాలలోని ఫుటేజిలను పరిశీలించి సాంకేతికంగా వున్న ఆధారాలను పరిగణలోకి తీసు కుని ముందుకు సాగగా ముఠా గుట్టు రట్టయ్యింది. ఈ ముఠాలో పది మంది నేరగాళ్లు వుండగా ఇందులో జకీర్ ఘనీ అతర్ (35) (ఇతను మహారాష్ట్రకు చెందిన వా డు. చిక్కడపల్లిలో వుం టూ నేరం జరిగిన దుకాణంలో పనిచేస్తు న్నాడు) లూటీలో కీలక పాత్ర వహించాడు. ఈ ముఠాకు మహారాష్ట్రలోని సంగ్లీకి చెందిన రహమాన్ గ ఫూర్ అతర్ (30), నాయకుడు కాగా అతని బంధువైన జకీర్ ఘని, మహారాష్ట్ర సంగ్లికి చెందిన ప్రవీణ్ యాదవ్ (32), సంగ్లి నివాసి ఆకాష్ అరుణ్ (31)లు కీలకంగా వ్యవహరించారు.

## కేంద్రం రైతు సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుంటే

# అమలును అడ్డుకుంటున్న కెసిఆర్ సర్కారు



మంగళవారం బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతున్న మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి

### ● బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** కేంద్రంలో ఉన్న నరేంద్రమోడి ప్రభుత్వం రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుంటే వాటిని తెలంగాణలో అమలు కాకుండా కెసిఆర్ ప్రభుత్వం సైంధవుడి పాత్ర పోషిస్తుందని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం రాష్ట్ర కార్యాలయంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ రైతుల ఉసురు తీస్తుందన్నారు. భౌగోళిక విస్తీర్ణం కోణంలో దేశంలోనే అత్యధికంగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్న రాష్ట్రంగా తెలంగాణ ఉండటం దురదృష్టకరమన్నారు. మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ భీమా యోజన రాష్ట్రంలో అమలు చేయకపోవడం అతివృష్టిలో అకాల వర్షాలతో పంటనష్టపోయిన రైతులను ఆదుకునే అవకాశాన్ని కోల్పోయారన్నారు. రెవెన్యూ సంస్కరణల పేరుతో ధరణి పోర్టల్‌ని ప్రవేశపెట్టి రైతులకు మానసిక వేదన మిగిల్చారన్నారు. ధరణి పోర్టల్‌లో లోపాలను సరిదిద్దకపోతే కిసాన్ మోర్చా రైతుల పక్షాన ఉద్యమిస్తుందన్నారు. ఈ కార్యవర్గ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి మాట్లాడుతూ జాతీయ పార్టీ సూచనల మేరకు మే 30వ తేది నుంచి జూన్ 30వ తేది వరకు మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కిసాన్ మోర్చా శ్రేణులు చురుకైన పాత్ర పోషించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న వాటిని ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జాతీయ ఉపాధ్యక్షులు సురేష్‌రెడ్డి సీనియర్ నేతలు గోలి మధుసూధన్‌రెడ్డి, పాపయ్యగౌడ్, జన్‌మోహన్‌రెడ్డి, అంజయ్యయాదవ్, కిరణ్‌గౌడ్, తిరుపతిరెడ్డి, మహిపాల్‌రెడ్డి, నిరంజన్, గోవర్ధన్‌గౌడ్, అలేందర్‌గౌడ్‌లు పాల్గొన్నారు.

## బిజెపి పాలనలో జరిగినవన్నీ స్కామ్‌లే

### టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** బిజెపి పాలనలో అభివృద్ధి కాదు, కుంభకోణాలు జరిగాయని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్ మండిపడ్డారు. మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా నిరంజన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ తొమ్మిది సంవత్సరాల పాలనలో సాధించిన అభివృద్ధి గురించి ర్రజలకు తెలియజేసేలా మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. అయితే తొమ్మిది సంవత్సరాలలో ఏం అభివృద్ధి జరిగిందని ప్రశ్నించారు. మోడి ప్రజాధనాన్ని ఆదానికి కట్టబెడుతున్నారని మండిపడ్డారు. ఆదానీ, విజయ, మాల్యాల స్కాంలు ప్రజలకు తెలుసునన్నారు. బిజెపి పాలనలో అభివృద్ధి లేదన్నారు. రాజీవ్‌గాంధీపై బో ఫోర్స్ కుంభకోణం అనే దానిని అక్రమంగా బనాయించారని, అదీ రూ.70కోట్లు అన్నారు. కానీ ఇప్పుడు ఆదానీకి సంబంధించి వేల కోట్లు నీరవ్ మోడి రూ.14వేల కోట్ల కుంభకోణాలు జరిగాయన్నారు. 2014 ముందు దేశం మొత్తం గుజరాత్ మోడల్ చేస్తానన్నారు. ఇచ్చిన హామి ఎక్కడకు పోయిందన్నారు. యేడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామి ఇచ్చారని, ఇచ్చిన హామి నెరవేర్చలేదన్నారు. నోట్ల రద్దుతో ప్రజలు ఎంతో ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. కర్ణాటక ఎన్నికలలో మతోన్మాదంను రెచ్చకొట్టేలా ప్రచారం చేసి మోడి దిగజారి వ్యవహరించారన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనలకు వ్యతిరేకంగా పిఎం స్థాయిలో ఉండి జై భజరంగ్ బలి అంటూ ఓటు వేయమనడం ప్రజల్లో మత విద్వేషాన్ని రెచ్చగొట్టడం కాదా అంటూ ప్రశ్నించారు. మణిపూర్‌లో విద్వసం చెలరేగుతున్నా కర్ణాటక ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మోడి దేశంలో శాంతిభద్రతల గురించఇ గానీ సమైక్యత గురించి మాట్లాడే అర్హత బిజెపి, మోడికి లేదన్నారు.

## దోస్త్‌కు 55 వేలు దాటిన దరఖాస్తులు

### 25వేల మంది వెబ్ ఆప్షన్లు

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2023కు ఇప్పటి వరకు 55వేలకు పైగా దరఖాస్తు వచ్చినట్టు అధికారులు చెబుతున్నారు. మొదటి విడతలో జూన్ 10 వరకు రిజిస్ట్రేషన్లకు అవకాశం కల్పించినట్టు తెలిపారు. రిజిస్ట్రేషన్లు చేసుకున్న వారు ఈ నెల 20 నుంచే వెబ్ ఆప్షన్లను ఇవ్వడం ప్రారంభించారు. ఇప్పటి వరకు 25 వేల మందికిపైగా వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. జూన్ 11 వరకు వెబ్‌ఆప్షన్లకు అవకాశం కల్పించారు. ఈ ఏడాది 2023-24 విద్యా సంవత్సరంలో కూడా దోస్త్ ద్వారా మూడు విడతల్లో అడ్మిషన్ల ప్రక్రియను చేపట్టనున్నారు. డిగ్రీ మొదటి సంవత్సరంలో బీఏ, బీకామ్, బీఎస్సీ, బీబీఏ, బీసీఏ, బీబీఎంలలో అడ్మిషన్లు ఇవ్వనున్నారు. రాష్ట్రంలోని ఉస్మానియా, కాకతీయ, తెలంగాణ, పాలమూరు, మహాత్మాగాంధీ, శాతవాహన, మహిళా యూనివర్సిటీల్లో అడ్మిషన్లను దోస్త్ ద్వారా చేపట్టనున్నారు. రాష్ట్రంలోని 1054 డిగ్రీ కాలేజీల్లో 3,86,544 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో 136 ప్రభుత్వ డిగ్రీ కాలేజీలున్నాయి. మొదటి విడత సీట్ల కేటాయింపు జూన్ 16న చేపట్టనున్నారు. జూన్ 16 నుంచి 25 వరకు ఆన్‌లైన్ సెల్ఫ్‌రిపోర్టింగ్‌కు అవకాశమిచ్చారు. జులై 17 నుంచి డిగ్రీ మొదటి సంవత్సరం క్లాసులను ప్రారంభించనున్నారు. రెండో విడత రిజిస్ట్రేషన్(రూ.400తో) జూన్ 16 నుంచి 26 వరకు చేపట్టనున్నారు.



పశుసంవర్ధక శాఖలో కలపాలని ప్లకార్డులు ప్రదర్శిస్తున్న యూనియన్ ప్రతినిధులు

## మమ్ముల్ని పశుసంవర్ధక శాఖలో విలీనం చేయండి

### సిఎం కెసిఆర్‌కు రాష్ట్ర గోపాలమిత్ర యూనియన్ విజ్ఞప్తి

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** గత 23ఏళ్లుగా గోపాలమిత్ర పేరుతో మేలైన పశుసంతతిని అభివృద్ధి చేసేందుకు తోడ్పడుతున్న గోపాలమిత్రులను పశుసంవర్ధకశాఖలో విలీనం చేసి క్రమబద్ధీకరించాలని తెలంగాణ రాష్ట్ర గోపాలమిత్ర యూనియన్ సిఎం కెసిఆర్‌కు విజ్ఞప్తి చేసింది. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు మారబోయిన రవీందర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి గొల్లయాదయ్య యాదవ్, గౌరవాధ్యక్షులు జి.రాంబాబు యాదవ్ తదితరులు ప్రసంగించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత 23ఏళ్లుగా పశుసంవర్ధక శాఖలో పశుగణాభివృద్ధి సంస్థ ద్వారా 1530మంది గోపాలమిత్రులు పనిచేస్తున్నారని తెలిపారు. తాము రోజు ద్విచక్రవాహనాలపై గ్రామాల్లో తిరుగుతూ రైతు ఇంటి ముంగిట్లో పశువైద్య సేవలతోపాటు ,కృత్రిమ గర్భాదరణ ద్వారా మేలైన పశుసంతతిని పెంపొందించడం, పశువుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు గుర్తించి అవగాహన కల్పించడం, అలాగే పశుసంవర్ధక శాఖ ప్రభుత్వ కార్యక్రమాలైన పశుగ్రాసాల పెంపకం, నట్టల నివారణ, టీకాలు వేయించడం, పశువుల బీమా చేయించడం, పాల దిగుబగుబడులను పెంపొందించేదుకు రైతులకు సలహాలు ,సూచనలు చేయడం, స్థానిక మండల పశువైద్యుల అనుసంధానం, చిన్న, సన్నకారు రైతులకు మెళకువలు ఇప్పించడం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తూ పశుసంవర్ధకశాఖకు రైతులకు మధ్య వారధిగా ఉంటూ సేవలందిస్తున్నామన్నారు. అయితే తమకు ప్రభుత్వం ఇస్తున్న చాలీచాలని జీతంతో ఇబ్బంది పడుతున్నామని ప్రభుత్వం కనీసవేతనాన్ని 24వేలుగా నిర్ణయించాలన్నారు. ఓవైపు ఉద్యోగభద్రత లేక నెలలతరబడి వేతనాలు రాకపోవడంతో తమ కుటుంబాలు గడవడం కష్టంగా ఉందని వాపోయారు. రాష్ట్రం ఏర్పాటైన అనంతరం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన సిఎం కెసిఆర్ తమ పట్ల దయ చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన యూనియన్ ప్రతినిధులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## మీ మంత్రివర్గంలో బ్రాహ్మణులకు చోటేది?

### ఆ కార్పొరేషన్‌కు మొక్కుబడిగా కేటాయింపులు

### బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో మీ రాజకీయ పాలనలో మంత్రివర్గంలో బ్రాహ్మణులకు ఎందుకు స్థానం కలిగించలేదని బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్ ప్రశ్నించారు. బ్రాహ్మణ భవన్‌లో అడుగుపెట్టే ముందు ముఖ్యమంత్రి కెసిఆర్ 10ప్రశ్నలకు సమాధానం చెప్పిన తరువాత అడుగుపెట్టాలన్నారు. సంస్కృ విశ్వవిద్యాలయం కావాలని మిమ్మల్ని కలిసిన ప్రతిసారి కోరారు. ఇంకా ఎందుకు ప్రారంభించలేదన్నారు. నాలుగు గోడల భవన నిర్మాణంతో సమాజం అభివృద్ధి చెందదన్నారు. నాలుగు తరాలకు ఉపయోగపడే స్మార్త పాఠశాలలు, వేదపాఠశాలలు, ఎండోమెంట్ శాఖ ద్వారా ఎందుకు ప్రారంభించలేదన్నారు.

ఇక బ్రహ్మణ కార్పొరేషన్‌కు మొక్కుబడిగా కేటాయింపులు ఉన్నాయని, అందరికి అందని సహాయం అన్నారు. ఈ తొమ్మిదిన్నర సంవత్సరాలలో ఎంత మందికి ఇచ్చారో శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. శాసనమండలి సభ్యులుగా నాస్తికులను నియమించి మీరు మీ ప్రతినిధులే అని ప్రకటించడం సభబా అన్నారు. మీ రాజకీయా పాలనలో మంత్రి వర్గంలో ఎందుకు స్థానం కల్పించలేదన్నారు. భారత ప్రధాని నరేంద్రమోడి అగ్రకులాలలోని నిరుపేదల కోసం ప్రకటించిన పది శాతం రిజర్వేషన్లను, ఈ రాష్ట్రంలో ఆలస్యంగా, సరిగ్గా అమలు చేయకపోవడం వల్ల ఎంతో నష్టం జరిగిందన్నారు. బ్రాహ్మణ న్యాయవాదులు, పూజారులను హత్య చేసినప్పుడు ఎందుకు స్పందించలేదు, కఠిన చర్యలు ఎందుకు తీసుకులేదన్నారు. ధరణిపోర్టల్ వల్ల దేవాలయ భూములు, మాన్యం భూములు, ఇనా భూములు అన్యాక్రాంతం అవుతుంటే ప్రభుత్వం ఎందుకు మౌనం వహిస్తుందన్నారు. స్మశాన వాటికలలో పితృకర్మల కోసం వసతులను ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు.

## రాష్ట్ర ప్రగతిని చాటేలా దశాబ్ది ఉత్సవాలు

### అందరినీ భాగస్వాములను చేస్తూ విజయవంతం చేద్దాం

### విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి



**భువనగిరి, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 9 సంవత్సరాలు నిండి 10వ వసంతంలోని అడుగుపెడుతున్న సందర్భంగా ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర రావు సూచనలు, ఆదేశాల మేరకు జూన్ 2 నుండి 22 వరకు రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను జిల్లాల్లో పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించాలని విద్యుత్ శాఖ మంత్రి జీ.జగదీశ్‌రెడ్డి పిలుపునిచ్చారు. అమరుల ఆశయాలకు అనుగుణంగా తెలంగాణను తీసుకురావడం జరిగిందని, అప్పటి నుంచి ప్రపంచంలోనే ఎక్కడా లేనివిధంగా వినూత్న పథకాలు అమలుచేస్తూ అన్ని రంగాల్లో రాష్ట్రం అద్భుత ప్రగతి సాధించిందని, అగ్ర భాగాన నిలిచిందన్నారు. తెలంగాణ తొమ్మిదేళ్లలో సాధించిన విజయాలను, ప్రగతిని ప్రతి ఒక్కరికి తెలియ జేసేలా ఉత్సవాలను పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించాలని అన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలందరి సహకారంతో భాగస్వాములను చేస్తూ గ్రామ, పట్టణ స్థాయిలో ఉత్సవాలను విజయవంతం చేయాలని సూచించారు. ఈ విషయమై నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల ప్రజాప్రతినిదులు, అధికారులతో మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన సన్నాహక సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. 2001లో అందరి భాగస్వామ్యంతో అహింస, ప్రజాస్వామ్య పద్ధతిలో కే.చంద్రశేఖర్‌రావు నేతృత్వంలో డా.బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగం అనుగుణంగా పార్లమెంట్ ద్వారా రాష్ట్రం సాధించుకున్నామని అన్నారు. ఈ 9 సంవత్సరాల కాలంలో కేసిఆర్ అద్భుత పరిపాలనలో రాష్ట్రం అనేక రంగాల్లో విజయాలు సాధించి మంచి పరిపాలనాదక్షుడని విమర్శకుల ప్రశంసలు పొందారని అన్నారు. వ్యవసాయ రంగంలో రైతాంగానికి విశ్వాసం కలిగించారని, టీఎస్ఐ పాస్ ద్వారా పరిశ్రమలు నెలకొల్పి ఉపాధి కల్పించామని, తలసరి ఆదాయంలో దేశంలో రాష్ట్రం నెంబర్ 1గా ఉందని తెలిపారు. అన్ని రంగాలలో ఉమ్మడి నల్గొండ జిల్లా ఎంతో ప్రగతిని సాధించడం జరిగిందని, ఉపాధితో పాటు, ఉద్యోగం, వ్యవసాయం, వైద్యంలో, శాంత్రిభద్రతలు, పారిశ్రామిక రంగం, వ్యవసాయం ఇలా ఒకటేమిటి అన్ని రంగాలు అభివృద్ధిలో ముందున్నాయన్నారు. 9 సంవత్సరాలలో సాధించిన ప్రగతిని నివేదికల రూపంలో తయారు చేయాలని, ఈ సమాచారం మొత్తం జూన్ 2 లోపు ప్రజాప్రతినిధు లందరికి సమర్పించాలని ఆదేశించారు. నల్గొండ జిల్లా కలెక్టర్ టీ.వినయ్‌క్రిష్ణారెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, సూర్యాపేట కలెక్టర్ వెంకటరావులు, ఎస్పీలు,అ పూర్వ రావు, రాజేష్‌చంద్ర, రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ .. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ప్రభుత్వం, ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇచ్చిన సూచనలు, ఆదేశాలను పాటిస్తూ ఉత్సవాల నిర్వహణపై తీసుకున్న చర్యలను వివరించారు. సమావేశంలో ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, రాష్ట్ర గీత కార్మికుల సహకార సంఘం చైర్మన్ పల్లె రవికుమార్, రాష్ట్ర గొర్రెల పెంపకం సహకార సంస్థ చైర్మన్ మేకల బాలరాజుయాదవ్, ట్రైకార్ చైర్మన్ రాంచంద్రనాయక్, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పాత బోర్డుతో పరీక్షలు ఎలా నిర్వహిస్తారు?

### టిఎస్‌పిఎస్‌సి బోర్డును పునరుద్ధరించాలి:

### గవర్నర్ వైఎస్ షర్మిల వినతి

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగుల భవిష్యత్తు అంధకారంలో పడకుండా గవర్నర్ స్పందించి మీకున్న అధికారులను ఉపయోగించి టిఎస్‌పిఎస్‌సి బోర్డును పునరుద్ధరణ చేసేలా రాష్ట్రపతికి సిఫారసు చేయాలని వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కోరారు. ఈ మేరకు ఆమె ట్వీట్ చేశారు. తొమ్మిది సంవత్సరాలుగా కెసిఆర్ దొర చేతిలో సాగిన టిఎస్‌పిఎస్‌సి బోర్డు నిర్వాహకం దారుణంగా మారిందని, సర్వర్లు హ్యాకింగ్, క్వశ్చన్ పేపర్స్ సెల్లింగ్, హైటెక్ మాస్ కాపియింగ్‌లతో దారుణంగా మారిందన్నారు. ఎగ్జామ్ హాల్‌లోకి సెల్‌ఫోన్లు, మైక్రోచిప్స్, ఇయర్ బడ్జ్ తీసుకుని వెళ్తుంటే కెసిఆర్, పోలీసులు ఏం చేసినట్లు అని ప్రశ్నించారు. 24గంటల నిఘా వ్యవస్థ నిద్రపోయిందా? కెసిఆర్,మంత్రుల ప్రమేయం లేనిదే ఇది సాధ్యమైందా అంటూ ప్రశ్నించారు. లక్షలాది యువత అప్పులు చేసి, తల్లిదండ్రులకు దూరంగా ఉండి, సంవత్సరాల తరబడి పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయితే, వాళ్లకు ఇచ్చిన బహుమానం ఇదేనా అంటూ ప్రశ్నించారు. చాట్ జిపిటితో బయట నుంచి దర్జాగా సమాధానాలు పంపుతుంటే కెసిఆర్, టిఎస్‌పిఎస్‌సి సిగ్గుతో తలదించుకోవాలి అన్నారు. టిఎస్‌పిఎస్‌సి ఐటి శాఖ మొత్తం అవినీతిపాలు అయితే దానికి కారణమైన ఐటి శాఖ అసమర్థ మంత్రి కెటిఆర్ రాజీనామా చేయాలి కదా అంటూ ప్రశ్నించారు. కొలువుల కోసం నిరుద్యోగులు తెలంగాణ తెచ్చుకుంటే, అదే నిరుద్యోగుల నోట్లో మట్టి కొట్టింది కెసిఆర్ ప్రభుత్వం అన్నారు. దొంగ చేతికే మళ్లీ తాళాలు ఇచ్చినట్లు పాత బోర్డుతోనే కెసిఆర్ మళ్లీ పరీక్షలు పెట్టడం దారుణంగా ఉందన్నారు. ఈ విషయంలో గవర్నర్ జోక్యం చేసుకుని రాష్ట్రపతికి సిఫారసు చేసి బోర్డును రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాలు

## హాజరుకానున్న మీరాకుమారి

### టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాలను టిపిసిసి ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఘనంగా నిర్వహించనున్నట్లు టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఏర్పాటులో కీలక భూమిక పోషించిన అప్పటి లోకసభ స్పీకర్ మీరాకుమారి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాల్లో పాల్గొనునున్నట్లు తెలిపారు. గాంధీభవన్‌లో నిర్వహించే సమావేశంలో పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. అనంతరం ఆమెకు పెద్దఎత్తున సన్మాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి కార్యకర్తలు, కాంగ్రెస్ అభిమానులు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## కర్ణాటక డిప్యూటీసిఎం డికె శివకుమార్‌ను కలిసి విహెచ్

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** కర్ణాటక ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న డికె శివకుమార్‌ను ఆ పార్టీ సీనియర్ నేత వి.హనుమంతరావు కలిసారు. మంగళవారం బెంగుళూరులోని ఆయన నివాసంలో మర్యాద పూర్వ కంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు పలు రాజకీయాల అంశాలపై చర్చించారు.

### నేషనల్ హెరాల్డ్ కేసులో

## అంజన్‌కుమార్‌కు మళ్లీ ఇడి నోటీసులు

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** కాంగ్రెస్ సీనియర్ నేత అంజన్‌కుమార్ యాదవ్‌కు మరోసారి ఈడి నోటీసులు పంపించింది. నేషనల్ హెరాల్డ్ కేసులో ఈ నోటీసులను పంపింది. బుధవారం ఉదయం 11గంటలకు విచారణకు హాజరు కావాలని నోటీసులలో పేర్కొంది. నేషనల్ హెరాల్డ్ కేసులో గత యేడాది అంజన్‌కుమార్ యాదవ్‌తో పాటు మాజీ మంత్రులు గీతారెడ్డి, షబ్బీర్‌లు అలీలు విచాచణకు హాజరు అయ్యారు. కాగా మరోసారి విచారణకు హాజరు కావాలని ఈడి నోటీసులు జారీ చేసింది.

## సంస్కృతాంధ్ర భాషల్లో దిట్ట దివాకర్ల

### ఆ మహనీయుని స్మరించిన వక్తలు



ప్రసంగిస్తున్న తెలంగాణ సమాచార హక్కు చట్టం విశ్రాంత చీఫ్ కమిషనర్ బుద్దా మురళి, పొత్తూరి సుబ్బారావు, కళా జనార్దనమూర్తి, గీతాదేవి తదితరులు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మే 30, ప్రభాతవార్త:** భువనవిజయం వంటి సాహితీరూపకర్తగా,సంస్కృత ఆంధ్ర భాషలపై సాధికారత కల మహాపండితులు దివాకర్ల వెంకటావధాని అని తెలంగాణ సమాచార హక్కు చట్టం విశ్రాంత చీఫ్ కమిషనర్ బుద్దా మురళీ అన్నారు. మంగళవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో గానసభ నిర్వహణలో అధ్యక్షుడు కళావవిఎస్.జనార్ధనమూర్తి అధ్యక్షతన 'శతాబ్ది పూర్వ మహనీయుల యాదిలో' కార్యక్రమంలో భాగంగా ఆచార్య దివాకర్ల వెంకటావధాని జయంతి సభ జరిగింది. బుద్దా మురళీ మాట్లాడుతూ దివాకర్ల వేంకటావధాని విద్యాపారంగతులు అని అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖాధిపతిగా ఉన్న సమయంలో ప్రముఖులు సినారె, జీవీ.సుబ్రహ్మణ్యం వంటి వారు ఆయన శిష్యులే అని గుర్తు చేశారు. కార్యక్రమంలో తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త, సాహితీకిరణం సంపాదకులు పొత్తూరి సుబ్బారావు, జీవిఆర్ ఆరాధన ఫౌండేషన్ చైర్మన్ గుదిబండి వెంకటరెడ్డి, గుండవరపు గీతాదేవి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్ అవకాశవాద రాజకీయ పార్టీ

### కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** బిఆర్‌ఎస్ అవకాశవాద రాజకీయ పార్టీ అని కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షులు కోదండరెడ్డి అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు.ఈ సందర్భంగా బిఆర్‌ఎస్ ప్రభుత్వం కూడా అవకాశవాద ప్రభుత్వం అన్నారు. ధరణి పోర్టల్‌పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేక వచ్చిందన్నారు. ప్రభుత్వం ధరణిని అడ్డుపెట్టుకుని చేస్తున్న అక్రమాలపై కమిటీ వేశామన్నారు. ప్రభుత్వంపై వ్యతిరేక ఉన్న రైతులను మభ్యపెట్టడానికి బిఆర్‌ఎస్ అసత్య ప్రచారం చేస్తుందన్నారు. తమకు అనుకూలంగా ఉన్న మనుషులతో ధరణి, భూములపై ప్రభుత్వం తమకు అనుకూలంగా ప్రచారం చేయించుకుంటుందన్నారు.


వర్షాల వల్ల తెలంగాణ రైతాంగం తీవ్రంగా నష్టపోయిందన్నారు. ఇప్పటి వరకు రైతులకు నష్టపరిహారం ఇవ్వలేదన్నారు. క్రాస్ ఇన్సురెన్సు అమలు చేయని ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లను ప్రభుత్వం ఇవ్వడం లేదన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో ధరణి దండాలు నడుస్తున్నాయన్నారు.

బిఆర్‌ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పోర్టల్ కారణంగా 52 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. ఇప్పటి వరకు 15 లక్షల మంది రైతుల భూములు ఆన్‌లైన్‌కు ఎక్కలేదన్నారు. ధరణి దేశంలో ఒక పెద్ద కుంభకోణంగా మారిందన్నారు. ధరణి పోర్టల్ రావడానికి ప్రధాన కారణం మాజీ చీఫ్ సెక్రటరీ సోమేష్‌కుమార్ అన్నారు. ప్రభుత్వానిక పార్టీకి ఆదాయం సమకూర్చు కునేందుకు సోమేశ్ కుమార్‌ను కెసిఆర్ పెట్టుకున్నా రన్నారు. సోమేష్‌కుమార్ ఆంధ్రా కేడర్‌కు వెళ్లలేదని, ఒక్క రోజు పనిచేయలేదన్నారు. జరిగిన తప్పిదాలకు సిఎం కెసిఆర్ రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దీనమైన స్థితిలో రైతాంగం ఉంటే కెసిఆర్ రాష్ట్రంలో సంబురాలు చేస్తున్నారన్నారు. సమీక్షలో సోమేష్‌కుమార్ సిఎం తన పక్కనే కూర్చోబెట్టుకున్నారని, రాష్ట్రంలో ప్రజాస్వామ్య ప్రభుత్వం లేదన్నారు.

### ఎస్ఐ, కానిస్టేబుల్ తత్సమాన పోస్టుల భర్తీ..

## తుదిరాత పరీక్షలో 84 శాతం ఉత్తీర్ణత

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** పోలీసు శాఖలో ఎస్ఐ, కానిస్టేబుల్ తత్సమాన పోస్టుల భర్తీకి సంబంధించి గత మార్చి, ఏప్రిల్ నెలల్లో పలు దఫాలుగా జరిగిన తుది రాత పరీక్షలకు సంబంధించిన ఫలితాలను పోలీసు నియామక మండలి విడుదల చేసింది. 16 వేల పైచిలుకు పోస్టుల భర్తీకిగానూ లక్షా 79 వేల 459 మంది అ భ్యర్థులు తుది రాత పరీక్ష రాయగా ఇందులో లక్షా 50 వేల 852 మంది ఉత్తీర్ణులైనట్లు మండలి ఛైర్మన్ శ్రీనివాసరావు మంగళవారం నాడు మీడియాకు విడుదల చేసి న ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 30వ తేదీన జరిగిన కానిస్టేబుల్ తత్సమాన పోస్టుల రాత పరీక్షకు అత్యధికంగా లక్షా ఎనిమిది వేల 55 మంది హాజరవగా ఇందులో 98,218 మంది ఉత్తీర్ణత సాధించారు. ఏప్రిల్ ఎనిమిది, తొమ్మిదవ తేదీల్లో జరిగిన ఎస్ఐ తత్సమాన పోస్టులకు జరిగిన రాత పరీక్షలో 57 వేల 848 మంది హాజరు కాగా ఇందులో 43,708 మంది ఉత్తీర్ణులయ్యారు. ఏప్రిల్ 30వ తేదీన జరిగిన ఐటి, కమ్యూనికేషన్స్ విభాగం కానిస్టేబుల్ పోస్టులకు జరిగిన రాత పరీక్షలో 6098 మంది హాజరుకాగా ఇందులో 4564 మంది ఉత్తీర్ణులయ్యారు. మార్చి 11, ఏప్రిల్ ఎనిమిదవ తేదీన జరిగిన ఐటి, కమ్యూనికేషన్స్‌లోని ఎస్ఐ పోస్టులకు జరిగిన రా త పరీక్షలో 3115 మంది హాజరుకాగా ఇందులో 729 మంది ఉత్తీర్ణులయ్యారు. ఏప్రిల్ రెండవ తేదీన జరిగిన డ్రైవర్, మెకానిక్ విభాగాల్లోని కానిస్టేబుల్ పోస్టుల రాత పరీక్షలో 1987 మంది హాజరుకాగా ఇందులో 1779 మంది ఉత్తీర్ణులయ్యారు. మార్చి 11, ఏప్రిల్ ఎనిమిదవ తేదీల్లో జరిగిన ఫింగర్ ప్రింట్ బ్యూరోలోని ఏఎస్ఐ పోస్టులకు జరిగిన రాత పరీక్షలో 1487 మంది హాజరుకాగా ఇందులో 1153 మంది ఉత్తీర్ణులయ్యారు. మార్చి 26, ఏప్రిల్ ఎనిమిదవ తేదీల్లో పోలీసు రవాణా విభా గంలోని ఎస్ఐ పోస్టులకు జరిగిన రాత పరీక్షలో 579 మంది హాజరుకాగా ఇందులో 463 మంది ఉత్తీర్ణులయ్యారు. ఏప్రిల్ రెండవ తేదీన జరిగిన మెకానిక్ కానిస్టేబు ల్ పోస్టులకు జరిగిన రాత పరీక్షలో 290 మంది హాజరు కాగా ఇందులో 238 మంది ఉత్తీర్ణులయ్యారు. మొత్తం మీద అన్ని పోస్టులకు లక్షా 79 వేల 459 మంది తుది రాత పరీక్ష రాయగా లక్షా 50 వేల 852 మంది ఉత్తీర్ణులయ్యారు. మొత్తం మీద ఉత్తీర్ణత శాతం 84.06గా వుంది. కాగా ఉత్తీర్ణులైన అభ్యర్థుల మార్కుల వివ రాలు, తుది కీ మంగళవారం రాత్రి నుంచి పోలీసు వెబ్‌సైట్‌లో వుంచారు. కాగా ఇందులో ఎవరికైనా అభ్యంరాలు వుంటే ప్రతీ పేపర్‌కు ఎస్‌సి, ఎస్‌టి అభ్యర్థులు రెం డు వేల రూపాయలు, ఇతరులు మూడు వేల రూపాయలు రుసుము చెల్లించి రీ కౌంటింగ్ లేదా, రీ వెరిఫికేషన్ చేయించుకోవచ్చని మండలి తెలిపింది. జూన్ ఒకటవ తేదీ ఎనిమిది గంటల నుంచి జూన్ మూడవ తేదీ రాత్రి ఎనిమిది గంటల వరకు ఈ వెసులుబాటు వుంటుంది.



సామూహిక నిరాహార దీక్షలో పాల్గొన్న ఆర్‌టిసి ఎంప్లాయిస్ యూనియన్

## ఆర్‌టిసి ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలి

### ఎంప్లాయిస్ యూనియన్ నాయకుల డిమాండ్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), మే 30, ప్రభాతవార్త:** టీఎస్‌ఆర్‌టీసీ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని టీఎస్‌ఆర్‌టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కే.రాజిరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో హైకోర్టు ఆదేశాలను తక్షనమే అమలుచేయాలని డిమాండ్ చేస్తూ టీఎస్‌ఆర్‌టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సామూహిక నిరాహారదీక్ష చేపట్టారు. ఈ దీక్షకు ఏఐటియూసీ నాయకులు బోస్, ఎస్.బాబు, బాల్‌రాజ్ పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైకోర్టు ఆదేశాలను అమలుచేస్తూ వెంటనే ఆర్టీసీలో గుర్తింపు సంఘ ఎన్నికలు జరపాలని, యాజమాన్యం సీసీఎస్ కు చెల్లించాల్సిన డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. మునుగోడు ఉప ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం ప్రభుత్వ ఉద్యోగులతోపాటు పేస్కేల్ జరపాలని, 2013 పేస్కేల్ బకాయిలు బాండ్ల డబ్బులు చెల్లించాలని కోరారు. కొత్త బస్సులు కొని, కొత్త నియామకాలు చేపట్టాలని, అర్హులైన వారందరికీ ప్రమోషన్లు ఇవ్వాలని, రిటైర్ అయిన వారికి సెటిల్‌మెంట్ డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు డి.గోపాల్, ఎస్.సాయిరెడ్డి, అరుణ్‌కుమార్, కే.రామిరెడ్డి, రమేష్, పి.అప్పారావు, చందర్, దినేష్, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని ఎమోషన్స్ ఉన్న మూవీ 'అహింస': వెంకటేష్

ప్రముఖ దర్శకుడు తేజ, అభిరామ్ అరంగేట్రం చేస్తున్న యూత్‌ఫుల్ లవ్, యాక్షన్ ఎంటర్‌టైనర్ అహింసతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు.. ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్‌పై పి.కిరణ్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. గీతికా తివారీ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రం జూన్2న విడుదల కానుంది.. ఈసందర్భంగా యూనిట్‌మీడియాతో మాట్లాడింది.. ప్రముఖ నటుడు విక్టరీ వెంకటేష్ ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ, యూత్‌ఫుల్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్స్‌తో దర్శకుడు



తేజ చాలా గొప్ప విజయాలను అందుకున్నారని అన్నారు. అహింస కూడ అన్ని ఎమోషన్స్ ఉన్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ అన్నారు. కొత్త నటీనటులు నుంచి పవర్‌ఫుల్ ఎమోషన్స్ క్యాప్చర్ చేశారన్నారు. ఎవరూచూడని అద్భుతమైన లొకేషన్స్‌లో తీసిన సినిమా అన్నారు.. ఆర్పీ పట్నాయక్ వండర్‌ఫుల్ మ్యూజిక్ అందించారని అన్నారు. నిర్మాతగా కిరణ్ కావాల్సింది సమకూర్చారన్నారు. అభిరామ్, గీతిక సినిమా ద్వారా పరిచయం అవుతున్నారని అన్నారు. దర్శకుడు తేజ మాట్లాడుతూ, వెంకటేష్‌గారు రావటం వల్ల సినిమాకు వాల్యూ పెరిగిందన్నారు.. రామానాయుడుగారి ఆశీర్వాదంతో ఈసినిమా బాగా ఆడుతుందని నమ్ముతున్నానని అన్నారు. కార్యక్రమలో అభిరామ్, నిర్మాత పి.కిరణ్, గీతికా, ఆర్పీ పట్నాయక్ తదితరులు మాట్లాడారు.

## 'ఎన్టీఆర్' అవార్డులకు వరల్డ్‌బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం


# 101 మందికి ఘనసత్కారం

ఫిలిం అండ్ టెలివిజన్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తెలుగుసినిమా వేదిక సంయుక్తంగా నిర్వహించిన ఎన్‌టిఆర్ లెజెండరీ నేషనల్ అవార్డ్స్ వేడుక ఎల్వీ ప్రసాద్ ఆడిటోరియంలో ఘనంగా జరిగింది.. 8 రాష్ట్రాలకు చెందిన సినీసామాజిక ప్రముఖులకు అందించిన ఈ పురస్కార వేడుకకు సీనియర్ నటులు మురళీమోహన్, కోట శ్రీనివాసరావు, బాబూమోహన్, ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ,జెన్‌కో చైర్మన్ ప్రభాకరరావు, ఎఫ్‌డిసి చైర్మన్ అనిల్ కూర్మాచలం, సినీ ప్రముఖులు బసిరెడ్డి, రామోదర్ ప్రసాద్, కాశీ విశ్వనాథ్, ఎన్టీఆర్ మనుమడు నందమూరి యశ్వంత్, గౌతమ్‌రాజు తదితరులు పాల్గొని అవార్డులను బహూకరించారు. మురళీమోహన్ మాట్లాడుతూ, జాతీయస్థాయిలో ఇంతమందిని ఒక వేదికలో భాగస్వామ్యం చేయటం ఎంతో కష్టసాధ్యం అయినప్పటికీ యుగపురుషుడు ఎన్టీఆర్‌పై అభిమానంతో ఈ సంస్థలు ఈకార్యక్రమాన్ని రికార్డు స్థాయిలో



నిర్వహించారని అన్నారు.. రెండున్నర గంటల సమయంలో 101 మందికి అవార్డులను అందజేసిన ఈ వేడుక వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు సంపాదించింది.. ఈ ఘనత సాధించిన టిఎఫ్‌టిపిసి సంస్థ అధ్యక్షుడు చైతన్య జంగా, కార్యదర్శి విఎస్ వర్మ, పాకలపాటిలకు వరల్డ్‌బుక్ ఆఫ్ రికార్డ్స్ లండన్ సిఇఒ రాజీవ్ శ్రీవాత్సవ్ సర్టిఫికెట్‌ను ప్రదానం చేశారు. అ అవార్డులను ఇతర రాష్ట్రాల సినీ సామాజిక ప్రము ఖులతోపాటు తెలుగు సినీనటులు మురళీమోహన్, కోట శ్రీనివాసరావు, బాబూ మోహన్, దర్శకుడు సురేష్ కృష్ణ, అశోక్, సత్యానంద్, సీనియర్ జర్నలిస్టు వినాయకరావు, దీరజ అప్పాజీ, కూనిరుఎడ్డి శ్రీనివాస్ మరియు సినీ ప్రముఖులకు ఈ అవార్డులను అందజేశారు.

# అల్లు శిరీష్ ఇంట్రెస్టింగ్ ప్రాజెక్టు బడ్డి



అల్లు శిరీష్ 'ఊర్వశివో రాక్షశివో' మూవీతో గత ఏడాది ప్రేక్షకుల ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. కాగా ఇపుడు ఆయన నుంచి ఓ ఇంట్రెస్టింగ్ ప్రాజెక్టు ప్రేక్షకుల ముందుకి రాబోతోంది.. తెలుగు, తమిళ భాషల్లో అల్లు శిరీష్ బడ్డి అనే మూవీ చేస్తున్నారు.. సామ్ అంటోన్ దర్శకత్వంలో ఈ మూవీ తెరకెక్కింది.. కోలీవుడ్ స్టార్ ప్రొడ క్షన్ హౌస్ స్టూడియోగ్రీన్ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది. యాక్షన్ బ్యాక్‌డ్రాప్ కథాంశంతో ఈ సినిమా తెరకెక్కింది... కాగా తాజాగా ఈమూవీ ఫస్ట్ గ్లింప్స్‌ను లాంచ్ చేశారు. మాస్కులు వేసుకుని ఉన్న ఓ ముఠా బడ్డి అనే ప్రాణం ఉన్న టెడ్డిబేర్‌ని చంపటానికి స్కెచ్ వేస్తారు. దాన్ని చంపిన వారికి గ్యాంగ్‌లీడర్ భారీగా డబ్బు ఆఫర్ చేస్తారు.. దీంతో బడ్డిని పట్టుకోవటానికి వారంతా రెడీ అవుతార.. ఓమెట్రో ట్రైన్‌లో బడ్డి సాంగ్స్ వింటూ డాన్స్ చేస్తూ ఉంటుంది.. దాన్ని ఎటాక్ చేయటానికి వచ్చిన గ్యాంగ్‌ను హీరో అల్లు శిరీష్ ఫైట్ చేసి చంపే స్తాడు.. ఈయాక్షన్ సీన్‌తో కథను ఏవిధంగా చెప్ప బోతున్నామనే దర్శకుడు క్లారిటీ ఇచ్చారు.. హిప్‌హాప్ తమీజా మ్యూజిక్ అందిస్తున్నారు. కేఈ జ్ఞానవేల్ రానా ఈసినిమాను భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు..


# 'చక్రవ్యూహం' రిలీజ్ డేట్..



విలక్షణ పాత్రలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటుడు అజయ్ ప్రధానపాత్రలోనటిస్తున్న చిత్రం చక్రవ్యూహం.. ఈచిత్రాన్ని తెరకెక్కించిన చెట్కూరి మధుసూదన్ మీడియా రిలీజ్ ప్రెస్‌మీట్ లోఎన్నో విజయాలను పంచుకున్నారు. సహస్ర క్రియేషన్స్ బ్యానర్‌పై శ్రీమతి సావిత్రి చక్రవ్యూహం సినిమాను నిర్మించారు.. దర్శకుడు మధుసూదన్ మాట్లాడుతూ, ఇప్పటికే విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వచ్చిందన్నారు. థియేటర్లలో కూడ ఇలాగే ఉంటుందని భావిస్తున్నామన్నారు..జూన్ 2న థియేటర్లలో చిత్రం విడుదల కానుందని తెలిపారు. కాగా ఈచిత్రంలో అజయ్ ప్రధానపాత్రలో నటించారు. తెలుగు రాష్ట్రాల్లో సినిమా హక్కులను మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూషన్ శశిధర్‌రెడ్డి కొనుగోలు చేశారు. ఆయన చేతులమీదుగా బిగ్‌టిక్కెట్‌ను ఆవిష్కరించారు.

# ద్వారకా క్రియేషన్స్ మూవీ ముచ్చట్లు





సెన్సిబుల్ డైరెక్టర్ శ్రీకాంత్ అడ్డాల ప్రస్తుతం ద్వారకా క్రియేషన్స్‌లో మిర్యాల రవీందర్‌రెడ్డి నిర్మాణంలో కొత్త సినిమా చేస్తున్నారు.. మిర్యాల సత్యనారాయణరెడ్డి ఈచిత్రాన్ని సమర్పిస్తున్నారు.. జూన్ 2న సినిమా టైటిల్, ఫస్ట్‌లుక్ విడుదల చేయనున్నారు. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో రక్తం గుర్తులతో ఉన్న చేతిని మనంచూడవచ్చు... మరో 3 రోజుల్లో టైటిల్, ఫస్ట్‌లుక్ పోస్టర్ విడుదల కానున్నాయి.. ద్వారకా క్రియేషన్స్ గత చిత్రం అఖండతో సంచలన బ్లాక్‌బస్టర్‌ను అందించింది.. దీం తో వీరి నుంచి రాబోతున్న ప్రాజెక్టుపై భారీ అంచనాలు ఉన్నాయి.. అంచనాలకు తగ్గట్టుగానే శ్రీకాంత్ అడ్డాల న్యూ ఏజ్ సినిమాతో రాబోతున్నారు. మరిన్నివివరాలను త్వరలో తెలియజేస్తామని తెలిపారు.




**యంగ్ హీరో బెల్లంకొండ గణేష్ నేను స్టూడెంట్ సర్...తో థ్రిల్ ఇవ్వటానికి రెడీ అవుతున్నారు.. రాకేష్ ఉప్పలపాటి ఈచిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. ఎస్వీ2 ఎంటర్‌టైన్‌మెంట్‌పై నాంది సతీష్ వర్మ నిర్మిస్తున్నారు. ఈచిత్రంలో బాలీవుడ్ బ్యూటీ భాగ్యశ్రీ కూతురు అవంతిక దస్సాని హీరోయిన్‌గా నటిస్తోంది.. జూన్ 2న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈనేపథ్యంలో హీరోయిన్ అవంతిక దస్సానితో ఇంటర్వ్యూ విశేషాలు మీకోసం...**



**'నేను స్టూడెంట్ సర్'తో పరిచయం కావటం ఎలా అన్పిస్తోంది?**

మిధ్యాతో ఓటిటికి పరిచయమయ్యాను.. అలాగే నా హిందీ సినిమా షూటింగ్ కూడ పూర్తయింది.. ఇపుడు నేను స్టూడెంట్ సర్‌తో తెలుగులో పరిచయం కావటం చాలా ఎక్స్‌యిటింగ్‌గా ఉంది.

**ఈచిత్రంలోకి ఎలా వచ్చారు?**

శ్రీనివాస్‌గారు సురేష్ గారి హిందీ చత్రపతి తో అమ్మ వర్క్‌చేశారు.అలా ఈ కథ వినటం జరిగింది.చాలా నచ్చింది... ఇందులోని మలుపులు చాలా ఎక్స్‌యిట్ చేశాయి..

**హీరోయిన్స్ ఎక్కువగా కమర్షియల్, గ్లామర్ సినిమాలవైపు చూస్తున్నారు..మీరు మాత్రం కంటెంట్ ఓరియెంటెడ్ సినిమా లవైపు మొగ్గు చూపటానికి కారణం?**

# సమంత, నయనతార అంటే ఇష్టం

ఇపుడు ఇండస్ట్రీ కంటెంట్ బేస్డ్ సినిమాలవైపు చూస్తోంది... నేను కూడ కథలో కీలకంగా ఉండే పాత్రలని చేయటానికి ఇష్టపడతాను... అలాంటి కథలే ఎక్స్‌యిట్‌చేస్తాయి..

**తెలుగులో తొలిసినిమా చేసే విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకున్నారు?**

సౌత్ ఇండస్ట్రీ అమ్మకు చాలా ఇష్టం.. గౌవరం. ఆమెను ప్రేక్షకులు ఎంతోగానే అభిమానించారు.. ఇక్కడ పరిశ్రమలో అమ్మకు మంచి అవగాహన ఉంది. హిందీ చత్రపతిలో అమ్మ పనిచేశాను.. అలా ఈ ప్రాజెక్టు గురించి సంప్రదించినపుడు . తెలుగులో లాంచ్ కావటానికి , యంగ్ టీంతో కలిసి పనిచేయటానికి మంచి అవకాశం అన్పించింది.. కథల ఎంపికలో అమ్మ ఎక్కువగా ఇన్వాల్వ్ అవ్వరు.. కానీ అమ్మ సలహాలు తీసుకుంటాను.. నాకు ఏం కావాలో.. నాకు ఏది బావుంటుందో తనకి తెలుసు..

**నేను స్టూడెంట్ సర్... లో మీ పాత్ర ఎలా ఉంటుంది?**

ఇందులో నా పాత్ర పేరు శ్రుతి.. కాలేజ్‌లో చదువుతుంటాను...ఇపుడే నా పాత్ర గురించి ఎక్కువ రివీల్ చేయకూడదు.. ఒక ఫోన్.. శ్రుతి సుబ్బు జీవితాన్ని ఎలా మార్చేసిందనేది చాలా ఎక్స్‌యిటెడ్‌గా ఉంటుంది.. అందరికీ కనెక్ట్ అయ్యే కథ ఇది..

**ఈచిత్రం ఎలా ఉండబోతుంది?**

ఈచిత్రం ప్రేక్షకులను పూర్తిగా ఎంటర్‌టైన్ చేస్తుంది... కామెడీ, రొమాన్స్, థ్రిల్, యాక్షన్ అన్నీ ఎలిమెంట్స్ ఉంటాయి.. అందరూ చూడాల్సిన సినిమా ఇది..


**తెలుగు సినిమాలు చూస్తుంటారా?**

చూస్తాను.. పుష్ప.. అలవైకుంఠపురములో చిత్రాల్లో అల్లు అర్జున్‌గారు చాలా గొప్పగా చేశారు.. సమంత, నయనతార అంటే ఇష్టం.

**తదుపరి చిత్రాలు?**

మిథ్యా సీజన్ 2 వస్తోంది... యు షేప్‌కి గల్లీ షూటింగ్ పూర్తయింది.

# పెళ్లిపనులు స్టార్ చేసిన హీరో



టాలీవుడ్ హీరో శర్వానంద్ పెళ్లిపీటలు ఎక్కబోతున్నారు. నాలుగు రోజులక్రితమే ఎంగేజ్‌మెంట్ చేసుకున్న ఆయన త్వరలోనే పెళ్లికొడుకు కాబోతున్నారు.. పెళ్లిముహూర్తం కూడ ఖరారు అయ్యింది. దీంతో ఆయన పెళ్లిపనులు ప్రారంభించారు. ఆయన పెళ్లి పత్రికలను పంచటం స్టార్ట్‌చేశారు. దీనికి సంబంధించిన ఫొటోలు ఇపుడు వైరల్ అవుతున్నాయి. బిఆర్‌ఎస్ ఎంపి సంతోష్‌కుమార్‌ను ఇటీవల కలిసి శర్వానంద్ తన పెళ్లి పత్రికను ఆయనకు అందజేశారు. ప్రగతి భవన్‌లో ఎంపిని కలిసి పెళ్లికి ఆహ్వానించారు. కాగా శర్వానంద్‌ని లవ్‌కం అరేంజ్డ్ మ్యారేజ్ అని తెలిసింది. రక్షితరెడ్డి అమెరికాకు చెందిన టెక్కీ. ఆమెది ఎపిలో ప్రముఖ పొలిటికల్ ఫ్యామిలీ.



# 'భోళా శంకర్' ప్రమోషన్స్

మెగాస్టార్ చిరంజీవి, స్టైలిష్‌మేకర్ మెహర్ రమేష్ మాసివ్ యాక్షన్‌ఎంటర్‌టైనర్ 'భోళా శంకర్' మోస్ట్ అవైటెడ్ మూవీస్‌లో ఒకటి.. రామబ్రహ్మం సుంకర భారీ బడ్జెట్‌తో భారీ కాన్వాస్ పై నిర్మిస్తున్నారు. ఈచిత్రం షూటింగ్ చివరి దశలో ఉంది.. మేకర్స్ ఇటీవల స్విట్జర్లాండ్‌లో చిరంజీవి, తమన్నా పై పాట చిత్రీకరణ పూర్తిచేశారు.. ఈసినిమాప్రమోషన్స్ త్వరలో ప్రారంభం కానున్నాయి.. ముందుగా మ్యూజికల్ జర్నీ ప్రారంభిస్తారు.. భోళా మానియా త్వరలో ప్రారంభంకానుందని మేకర్స్ తెలిపారు. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లోచిరంజీవి స్టైలిష్ గెటపలో రెండు చేతులను వెనుక జేబులో పెట్టుకుని చేసిన గ్రేస్‌ఫుల్ డ్యాన్స్ మూమెంట్స్‌నుచూడవచ్చు... ఇక్కడ డిఫరెంట్ గెటప్స్‌లో డ్యాన్సర్‌తో పండుగ వాతావరణం కన్పిస్తోంది.. మహతి స్వరసాగర్ సంగీతం అందిస్తున్నారు.. జూన్‌నెలాఖరు సినిమా షూటింగ్ మొత్తం పూర్తవుతుంది.. సినిమాకు సంబంధించిన పోస్ట్‌ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.. అనిల్ సుంకర ఏకె ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న ఈకమర్షియల్ ఎంటర్‌టైనర్ భావోద్వేగాలు, ఇతర అంశాలు సమపాళ్లలో ఉంటాయి.. తమన్నా హీరోయిన్‌గా నటిస్తుండగా, కీర్తిసురేష్ చిరంజీవి సోదరిగా నటిస్తోంది.. సుశాంత్ లవర్‌బాయ్ తరహా పాత్రలో కన్పించనున్నారు. భోళాశంకర్ చిత్రం ఆగస్టు 11న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

# 'భారతీయన్స్'కు మాజీ సైనికాధికారుల మెచ్చుకోలు

నీరోజ్ పుచ్చా, సోనమ్ టెండస్, సుధా రంజన్ హీరోలుగా, సమైరా నందు , రాజేశ్వరి చక్రవర్తి, సిపెడెన్ నాంగ్యాల్ హీరోహీరోయిన్లుగా నటించిన బహుభాషా చిత్రం భారతీయన్స్.. భారత్ అమెరికన్ క్రియేషన్స్ పతాకంపై ప్రవాస భారతీయుడు డాక్టర్ శంకర్ నాయుడు అడుసుమిల్లి భారీ బడ్జెట్‌తో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. ప్రముఖ రచయిత ప్రేమకథా చిత్రాల స్పెషలిస్టు దీన్‌రాజ్ ఈదేశ భక్తి చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. ఈచిత్రాన్ని మాజీ సైనికాధికారుల కోసం ప్రసాద్ ల్యాబ్స్ ప్రివ్యూ థియేటర్‌లోప్రత్యేకంగా ప్రదర్శించారు.. చైనా బుద్ధిని



ఎండగడుతూ, రూపొందిన భారతీయన్స్ చిత్రం సంచలన విజయం సాధించాలని వారు కోరుకున్నారు.. దేశ రక్షణ కోసం అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో తాము నిర్వర్తించిన విధులను ఈ సందర్భంగా గుర్తుచేసుకుని, మాజీ సైనికాధికారులు ఉద్వేగానికి గురయ్యారు.. నిర్మాత డాక్టర్ శంకర్ నాయుడు మాట్లాడుతూ, సైనికాధికారులు ఈచిత్రాన్ని చూసి మెచ్చుకోవటం, తమకు ఎంతో గర్వంగా ఉందన్నారు. కార్యక్రమంలో సంగీత దర్శకుల్లో ఒకరైన కపిల్ కుమార్, హీరోల్లో ఒకరైన నీరోజ్ పుచ్చా, ఫాదర్ రమణమూర్తి, మాజీ సైనికాధికారులు శ్రీవేష్‌కుమార్ నోరి, కెప్టెన్ సురేష్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. త్వరలో ఈచిత్రం విడుదల కానుంది..


# 'పరేషాన్' అవుట్ అండ్ అవుట్ కామెడీ డ్రామా: హీరో తిరువీర్

**మసూద చిత్రంతో బిగ్‌హిట్ అందుకున్న యంగ్ హీరో తిరువీర్ ఇపుడు రూపర్ రొనాల్డ్సన్ దర్శ కత్వం వహించిన పరేషాన్ అనే హిలేరియస్ ఎంటర్‌టైనర్‌తో వస్తున్నారు.. వాల్తేరు ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సిద్ధార్థ్ రాళ్లపల్లి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్‌కుమంచి స్పందన వచ్చింది.. హీరో రానా దగ్గుబాటి సమర్పణలో జూన 2న చిత్రం ప్రేక్షకుల ముందుకు వస్తున్న నేపథ్యంలో హీరో తిరువీర్ మీడియాతో మాట్లాడారు.. ఆయన మాటల్లోనే..**



పరేషాన్‌కు రానాగారు వచ్చిన తర్వాత బాగా బలం వచ్చింది.. ఇప్పటి వరకు నా వద్దకు వచ్చినవి చేశాను..ఘాజీ, పలాస, ఇలా నేను ఎలాంటి సినిమాలు చేయాలని అనుకున్నానో అలాంటివే వచ్చాయి.. ఇందులో ప్లాన్ లేదు.. రూపక్ ఓనాలుగు సీన్లకు ఆడిషన్ అడిగారు.. తన రైటింగ్ చాలా కొత్తగా ఫ్రెష్‌గా అన్పించింది.. మరేం ఆలోచించకుండా ఈ కథ నేను చేస్తానని చెప్పాను.. రూపక్ తను చూసిన జీవితం, ఊరు, స్నేహం, అక్కడి ప్రజల పాత్రలను తీసుకుని ఒక ఇమాజినరీ వరల్డ్‌ను క్రియేట్ చేశాడు.. కథ, పా త్రలు, లొకేషన్స్ అన్నీచాలా ఫ్రెష్‌గా ఉంటాయి. రానాగారు ఈసినిమా చూసిన తర్వాత డైరెక్టర్, నిర్మాతతో నేను మీకు ఏం చేయగలుగుతాను..సినిమాను జనాల్లోకి తీసు కెళ్లటానికి ఏంచేద్దాం..అని మాత్రమే అన్నాను.. సినిమా చూస్తున్నంత సేపు ఆయన నవ్వుతూనే ఉన్నారు. రానాగారు కేవలం సమర్పణ అని వేసి విడుదల చేయటమే కాదు. మాతో పాటు ప్రమో షన్స్‌కు వస్తున్నారు.. ఆయన నటించి సినిమాలానే ఎంత శ్రద్ధతో పబ్లిసిటీలో ఇవ్వాల్వ్ అవుతు న్నారు.. ఈసినిమాతో నాకు తెలియని ప్రపంచంలో నన్ను తీసుకెళ్లారు. అది నాకు నచ్చింది.. ఎలాగైనా సినిమాను జనాల్లోకి తీసుకెళ్దాం అని రానా గారు ముందుకు వచ్చారు. పరేషాన్ గురించి చెప్పాలంటే సింగరేణి పోరగాళ్ల కథ ఇది.. మంచిర్యాల ఊరుని ఒక బయోపిక్‌గా తీస్తేఅదే ఈ కథ..ఈచిత్రంలోచాలా కామెడీ ఉంటుంది.. కావాలని నేను చేసి కామెడీలా ఉండదు.. అమాయకత్వం నుంచే హాస్యం ఉంటుంది.. అవుట్ అండ్ అవుట్ కామెడీ డ్రామా.. ఇందులో ప్రతిపాత్రకే ఏదో పరేషాన్ ఉంటుంది.. అందుకే ఈ చిత్రానికి పరేషాన్ అని పేరుపెట్టాం. కొత్త సినిమాల గురించి చెప్పాలంటే ఓ నాలుగు సినిమాలు ఒప్పుకున్నాను.. థ్రిల్లర్, ఫాంటసీ, సోషల్ డ్రామా ఇలా డిఫరెంట్ జోనర్స్‌లోఉంటాయి... శివం సెల్యులాయిడ్ నిర్మాణంలో ఒక సినిమా ఉంటుంది. బటర్‌ఫ్లై ఫేం సతీష్ గారితో మరో సినిమా ఉంటుంది.. మరికొన్ని చర్చల్లో ఉన్నాయి.

# వేసవిలో జుట్టు ఆరోగ్యం..



చాలామంది వేసవి కాలంలో చర్మ సంరక్షణ విషయంలో తీసుకున్నన్ని జాగ్రత్తలు కురుల విషయంలో తీసుకోరు. దాంతో వేడికి జుట్టు ఆరోగ్యం దెబ్బతినడం చెమట కారణంగా కుదుళ్లలో సమస్యలు రావడం, ఎండ వేడి నుంచి ఉపశమనం పొందడానికి మనం ఉపయోగించే ఎసిలు, కూలర్ల వల్ల జుట్టు నిర్జీవమైపోవడం.. వంటివి జరుగుతాయి. అదుకే ఈ కాలంలో కురుల సంరక్షణా ముఖ్యమే అంటున్నారు నిపుణులు. మరి, వేసవిలో జుట్టు ఆరోగ్యానికి ఉపకరించే కొన్ని హెయిర్ ప్యాక్స్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం..

**తేనె- ఆలివ్ నూనె...** పావు కప్పు తేనెను తీసుకొని సన్నని సెగపై గోరువెచ్చగా వేడి చేయాలి. దీనికి పావు కప్పు ఆలివ్ నూనెను కలపాలి. ఈ మిశ్రమాన్ని తలకు అప్లై చేసుకుని వేడి నీటిలో ముంచిన టవల్‌ను చుట్టుకోవాలి. అరగంట తర్వాత షాంపూతో తలస్నానం చేయాలి. ఈ మిశ్రమంలో ఆలివ్ నూనెకి బదులుగా కొబ్బరి నూనెను కూడా వాడచ్చు. ఈ హెయిర్ ప్యాక్ పొడిబారిన జుట్టుకు తిరిగి జీవం పోస్తుంది.



**ఉసిరితో...** ఎండ వల్ల జుట్టు పొడిబారడం, చివర్లు చిట్లడం.. లాంటి సమస్యలతో పాటు జుట్టు కూడా ఎక్కువగా రాలుతుంది. ఈ సమస్యకు ఉసిరితో చెక్ పెట్టొచ్చు. కొన్ని ఉసిరి కాయలను తీసుకుని మెత్తని ముద్దలా చేసుకోవాలి. ఈ ముద్ద కుదుళ్లకు పట్టించి, మృదువుగా రుద్దుకోవాలి. తర్వాత షాంపూతో తలస్నానం చేయాలి. తలస్నానానికి ముందు ప్రతిసారీ ఈ చిట్కాను పాటించడం వల్ల జుట్టురాలే సమస్య అదుపులోకి వస్తుంది.



**కోడిగుడ్డుతో...** ఒక గిన్నెలో చెంచా నిమ్మరసం, కోడి గుడ్లలోని రెండు పచ్చసొనలు, ఒక తెల్లసొన, చెంచా తేనె తీసుకోవాలి. వీటన్నింటినీ బాగా కలిపి తలకు రాసుకోవాలి. పదిహేను నిమిషాల తర్వాత గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేయాలి. కోడిగుడ్డు జుట్టుకు పోషణనిస్తుంది. తేనె జుట్టు కోల్పోయిన తేమను తిరిగి అందిస్తుంది.

**మినపప్పుతో....** అర కప్పు మినపప్పుకి ఒక చెంచా మెంతులు కలిపి మెత్తని పొడిలా చేసుకోవాలి. దీనికి అర కప్పు పెరుగు కలపాలి. ఈ మిశ్రమాన్ని తలకు పట్టించి అరగంట తర్వాత తలస్నానం చేయాలి. మెంతులు వెంట్రుకల చివర్లు చిట్ల డాన్ని తగ్గిస్తే, మినపప్పు జుట్టు కుదుళ్లు బలంగా చేయడంతో పాటు పొడవుగా పెరిగేలా చేస్తుంది.

**కొబ్బరి నూనె- నిమ్మరసం.....** కొబ్బరి నూనెలో నిమ్మరసం కలిపి రోజూ ఉదయం, సాయంత్రం కుదుళ్లకు పట్టించాలి. ఇలా చేస్తే జుట్టు చివర్లు చిట్లకుండా ఉండటం తో పాటు పొడిబారే సమస్య దరి చేరదు. ❑

# ఫ్రిజ్‌లో ఉంచినా.. పాడవుతాయ్!

ఆహార పదార్థాలు త్వరగా పాడవకూడదని ఫ్రిజ్‌లో పెడుతుంటాం. కొన్నిసార్లు వాటిని బయటపెట్టిన కొద్దిసేపటికే రుచి మారడం, పాడవడం గమనించారా? రుచి చూడకుండానే కొన్ని లక్షణాలతోనూ అవి పాడయ్యాయని చెప్పొచ్చిలా..



- కూరగాయ ముక్కలు, మాంసం వంటివాటిని డీప్ ఫ్రిజ్‌లో ఉంచి తీసినప్పుడు చుట్టూ మంచు పేరుకొని ఉండటం గమనించారా? వాటిల్లోని నీరు బయటకు రావడం వల్ల ఇలా అవుతుంది. ఇది పాడవడానికి చిహ్నంకాదు. కానీ.. ఆ స్థితికి దగ్గరకి వచ్చినట్లే.
- చాలామంది మాంసం, చేపలను నిల్వ చేస్తుంటారు. వాటి రంగు ఎరుపు కాకుండా వేరే రంగుల్లోకి మారిందంటే దాన్ని పక్కన పెట్టేయాల్సిందే. మాంసం నుంచి గులాబీ రంగులో ద్రవాలు వెలువడుతోన్నా పాడయ్యిందనడానికి చిహ్నమే. కూరగాయలు, పండ్లు తెచ్చినప్పటికంటే రంగు తగ్గినా తినొద్దు. ఆరోగ్యానికి హాని చేస్తాయి.
- ఎంత డీప్ ఫ్రిజ్‌లో ఉంచినా విత్తనాలు, కూరగాయలు, పండ్ల ముక్కలు వంటివి జిగురుగా అనిపిస్తుంటాయి. వాసనా తేడా వస్తుంది. వాటిని ఇక చెత్త బుట్టకి చేర్చడమే మంచిది.
- తుది గడువు ప్రింట్ చేసినా.. బటర్, మయనీజ్ వంటివి తెరిచిన ఇన్ని రోజుల్లోగా వాడాలి అని రాసుంటుంది. కానీ తెరిచింది మనం గుర్తుపెట్టుకోం. కాబట్టి, అలాంటివి వాడొచ్చో లేదా గుర్తించడం కష్టం. తీరా పాడైపోతే ఆరోగ్యానికి హాని, కాబట్టి, తెరిచిన రోజే డేట్ వేసుకొని ఉంచితే ఈ సమస్య ఉండదు. ❑

# ప్రపంచ మెప్పు పొందిన కేక్

కేక్స్ చాలామంది తయారుచేస్తారు. కానీ వాటిని విభిన్నంగా అలంకరించే ఓర్పు నేర్పు కొందరికే ఉంటుంది. మరికొందరు తమ సృజనతో వాటికి కొంగొత్త వాంగులద్దుతుంటారు. అలాంటి వాళ్లే ప్రపంచ మెప్పు పొందుతారు. పుణేకు చెందిన ప్రాచీధవళ్ దేవ్ కూడా అలాంటి అరుదైన కళాకారిణే! రాయల్ ఐసింగ్ ఆర్ట్‌లో ప్రావీణ్యం పొందిన ఆమె.. విశ్వవ్యాప్తంగా ఉన్న ఎలాంటి రాజప్రాసాదాలు, కట్టడాలనైనా రుచికరమైన కేక్‌ల రూపంలో తీర్చిదిద్దడంలో దిట్ట. అనితర సాధ్యమైన తన నైపుణ్యాలతో భారత్‌లోనే అత్యుత్తమ రాయల్ ఐసింగ్ కేక్ ఆర్టిస్ట్‌గా ఖ్యాతి గాంచిన ప్రాచీ.. ఇప్పటికే రెండు ప్రపంచ రికార్డుల్ని సాధించింది. ఇక ఇటీవలే భారతీయ రాజభవనం నమూనాను పోలిన 200 కిలోల కేక్‌ను తయారుచేసి మూడో ప్రపంచ రికార్డునూ తన ఖాతాలో వేసుకుంది. సొంత రికార్డును అధిగమిస్తూ కొత్త రికార్డు నమోదు చేయడంలో ఉన్న సంతృప్తి, ఆనందం మరెందులోనూ దొరకదంటోన్న ఈ రాయల్ ఐసింగ్ క్వీన్ సక్సెస్‌ఫుల్ జర్నీ గురించి తెలుసుకుందాం.

ప్రాచీ తల్లిదండ్రులు డెహ్రాడూన్‌కు చెందిన వారు. పుణేకు చెందిన ఓ ఐటీ ఉద్యోగిని పెళ్లాడిన ఆమె.. ఆ తర్వాత అక్కడే స్థిరపడింది. చిన్నతనం నుంచీ అటు చదువులో రాణిస్తూనే .. ఇటు కేక్ బేకింగ్ పైనా ఆసక్తి చూపేది ప్రాచీ. ఈ క్రమంలోనే అందరిలా కాకుండా తనకంటూ ప్రత్యేకంగా, కొత్తగా కేక్‌లు తయారుచేయాలని ఆరాటపడేది. ఈ తపనే తనను రాయల్ ఐసింగ్ వంటి క్లిష్టమైన కేక్ కళ నేర్చుకునేందుకు పురిగొల్పింది. ప్రపంచ ప్రసిద్ధి చెందిన, కేక్ ఐకాన్‌గా పేరుగాంచిన సర్ ఎడ్డీ స్పెన్స్ ఎంఇఇ ఆధ్వర్యంలో యుకెలో ఈ కేక్ నైపుణ్యాలు ఒంటబట్టించుకుందీ కేక్ లవర్.

**కష్టమైనా ఇష్టంగా...** నిజానికి మనం ఒక పనిని ఇష్టపడితే.. అది ఎంత కష్టమైనా సరే. దాన్ని ఆస్వాదిస్తూ మరీ పూర్తి చేస్తాం. రాయల్ ఐసింగ్ వంటి క్లిష్టమైన కళలోనూ తాను ఇంతటి గుర్తింపు సొంతం చేసుకోవడానికి దానిపై తనకున్న ఈ మక్కువే కారణమంటోంది ప్రాచీ. నాకు చిన్నతనం నుంచీ అద్భుతమైన కళాఖండాల అందాలను ఆస్వాదించడమంటే మక్కువ. ముఖ్యంగా విక్టోరియా, యూరోపియన్ కట్టడాల నిర్మాణ శైలి, సొగసును వర్ణించడం మాటలతో సాధ్యమయ్యే పని కాదు. అందుకే వాటిని అంతే అందంగా, అద్భుతంగా నా ఐసింగ్ నైపుణ్యాలతో తీర్చిదిద్దుతున్నా. శిలలపై శిల్పాలు చెక్కినట్లు.. ఆ హంగులి ఒన కేక్‌పై తీర్చిదిద్దడమంటే మాటలు కాదు. అందుకు ఎంతో ఓపిక కావాలి. అయితే ఇష్టమైన పనిలో కష్టం తెలియదు. అందుకే ఈ కళను మనసారా ఆస్వాదిస్తున్నా. అంటున్నారీ ఐసింగ్ క్వీన్.

**వీగన్- నా ప్రత్యేకత....** కేక్స్ తయారీలో చాలావరకు కోడిగుడ్లు ఉపయోగించడం మనకు తెలిసిందే! అప్పుడే వాటి రుచి, మృదుత్వం ఇనుమడిస్తాయి. అయితే తాను తయారుచేసే ఏ కేక్‌లోనూ, రాయల్ ఐసింగ్‌తో తయారుచేసే కళాఖండాల్లోనూ గుడ్లు అస్సలు ఉపయోగించనంటోంది ప్రాచీ. ఈ క్రమంలో ఎక్కువ భాగం మీగన్ కేక్స్ రూపొందించడానికే మొగ్గు చూపుతానంటోంది. విభిన్న కళాఖండాలను కేక్‌లుగా మలచడమే కాదు. కప్ కేక్స్, కుకీస్, వ్యక్తిగతంగా తయారుచేయించుకునే ప్రత్యేక థీమ్ తరహా కేక్స్, పండగలు-ఇతర ప్రత్యేక సందర్భాల్లో రూపొందించే కేక్స్, వంటివెన్నో మేము తయారుచేస్తున్నాం. అయితే వీటిలో ఎందులోనూ కోడిగుడ్లు ఉపయోగించను వినియోగదారుల అభిరుచికి అనుగుణంగా ఎక్కువగా వీగన్ తరహాలో వీటిని తయారుచేయడానికే మొగ్గు చూపుతుంటా. అంటూ తనదైన ప్రత్యేకతను చాటుకుంటున్నారామె. ప్రస్తుతం ముంబయికి చెందిన sugurin అనే కేక్ అలంకరణ వస్తువుల సంస్థతో కలిసి పనిచేస్తోన్న ప్రాచీ.. తన కెరీర్‌లో బ్రిటిష్ రాజకుటుంబం కోసం ప్రత్యకంగా కేక్‌లు రూపొందించడం మర్చిపోలేని అనుభూతి అంటూ ఓ సందర్భంలో తన మనసులోని మాటను పంచుకున్నారు.



**దాసోహమంటోన్న రికార్డులు...** కేక్ బేకింగ్, రాయల్ ఐసింగ్ నైపుణ్యాలతో 'దిక్వీన్ ఆఫ్ రాయల్ ఐసింగ్‌గా పేరుగాంచిన ప్రాచీ తయారుచేసే కేక్‌లకు విశ్వవ్యాప్తంగా అభిమానులున్నారు. జాతీయంగా, అంతర్జాతీయంగా పలు కేక్ తయారీ పోటీల్లో జడ్జిగానూ వ్యవహరించారామె. అంతేకాదు.. ఫోర్బ్స్ ఇండియా.. వంటి పత్రికలు విడుదల చేసిన ఆయా జాబితాల్లోనూ చోటు దక్కించుకున్నారు. మహారాష్ట్ర గవర్నర్ భగత్‌సింగ్ కోష్యారీ చేతులు మీదుగా భారత్ లీడర్‌షిప్ అవార్డు' సైతం అందుకున్నారు ప్రాచీ. ప్రపంచంలోనే గొప్ప చారిత్రక కట్టడంగా పేరుగాంచిన 'మిలాన్ చర్చి'ని తన రాయల్ ఐసింగ్ నైపుణ్యాలతో గతేడాది అంతే అద్భుతంగా ఆవిష్కరించారీ ఐసింగ్ క్వీన్. సుమారు 100 కిలోల వీగన్ రాయల్ ఐసింగ్‌తో చేత్తో రూపొందించిన ఈ కళాఖండానికి మాతృక మాదిరిగానే ఆయా సొగసులు జోడించారు. ఇలా తన అరుదైన నైపుణ్యాలకు గుర్తింపుగా.. అతిపెద్ద రాయల్ ఐసింగ్ కళాఖండాన్ని రూపొందించినందుకుగాను, ఎక్కువ సంఖ్యలో వీగన్ రాయల్ ఐసింగ్, నిర్మాణాల్ని తన ఐసింగ్ నైపుణ్యాలతో తీర్చిదిద్దినందుకుగాను.. ఇలా ఒకేసారి రెండు ప్రపంచ రికార్డుల్ని సొంతం చేసుకున్న ప్రాచీ ఇటీవలే మూడో ప్రపంచ రికార్డును తన వశం చేసుకున్నారు.



**ఆ ఆనందం అనిర్వచనీయం....** భారతీయ రాజభవనం స్ఫూర్తితో రూపొందించిన ఈ ఐసింగ్ కేక్ నిర్మాణంలో తన అద్భుత నైపుణ్యాల్ని మరోసారి కనబరిచారు ప్రాచీ. 10'1 అడుగుల పొడవు. 47 అడుగుల ఎత్తు 3'8 అడుగుల వెడల్పుతో మొత్తంగా 200 కిలోల బరువున్న ఈ కేక్‌తో ముచ్చటగా మూడో రికార్డు సృష్టించడం మర్చిపోలేని అనుభూతి అంటున్నారామె.

నేను గత పదకొండేళ్లుగా ఈ కెరీర్‌లో కొనసాగుతున్నా. సొంత రికార్డుల్ని అధిగమిస్తూ కొత్త రికార్డు సృష్టిచడంలో ఉన్న ఆనందం, సంతృప్తి మరెందులోనూ దొరకదు. ఇది నన్ను నేను మరింతగా మెరుగుపరచుకునేందుకు దోహదపడుతుంది. మరింత సృజనాత్మకంగా నా పనితీరును కనబరిచేలా ప్రోత్సహిస్తుంది. భారతీయ కళాఖండాల స్ఫూర్తితో ఇటీవలే నేను రూపొందించిన భారీ ఐసింగ్ కేక్‌కు ముచ్చటగా మూడో ప్రపంచరికార్డు దక్కినందుకు చాలా సంతోషంగా ఉంది. రాయల్ ఐసింగ్ పైపింగ్ కళ నా ప్రాణం. ఇందులో మరిన్ని కొత్త విషయాలు నేర్చుకుంటూ నా కళతో అసాధ్యాల్ని సైతం సుసాధ్యం చేయాలనుకుంటున్నా. అంటూ తన భవిష్యత్ ప్రణాళికల్ని పంచుకుందీ కేక్‌ల రారాణి. ఇలా తాను తయారు చేసే విభిన్న కేక్‌లను వీగన్ రాయల్ ఐసింగ్‌తో ఎంబ్రాయిడరీ చేస్తూ లేస్ తరహాలో హంగులద్దుతూ ప్రత్యేకంగా నిలుస్తోందామె. వర్ణించడానికి మాటలు కూడా సరిపోని ఈ కేక్ కళాకృతులు చూడగానే ఆకట్టుకోవడమే కాదు. నోరూరిస్తాయి కూడా. ఇందుకు ఆమె ఇన్‌స్టాపేజీనే నిదర్శనం. ❑

# మామిడి పండ్లు రుచులు

పండ్లలో సెలబ్రిటీ హోదా దేనికైనా ఉందంటే అది మామిడిపండుకే! దీని రాకకోసం ఏడాదంతా ఆశగా ఎదురుచూసే అభిమానులుంటారంటే ఆశ్చర్యం లేదు. ఈ ఇష్టానికి మరొకొన్ని ఇష్టమైన రుచులని జోడించి ఈ వంటకాలు ప్రయత్నించండి. ఇంటిల్లీపాదీ మిమ్మల్ని పొగడ్తలతో ఆకాశానికి ఎత్తుతారు.



## ఆమ్‌రస్ పూరీ



**కావాల్సినవి :** మామిడిపండ్లు- రెండు, పంచదార-రెండు చెంచాలు, యాలకులపొడి-పావుచెంచా, ఉప్పు- పావుచెంచా, పిస్తాపలుకులు-కొద్దిగా, కుంకుమపువ్వు-చిటికెడు.

**తయారీ :** మామిడిపండ్లని శుభ్రం చేసి చెక్కుతీసేసి మిక్సీలో మెత్తగా చేసుకోవాలి. ఇందులోనే పంచదార, ఉప్పు, యాలకులపొడి కూడా వేసి మరోసారి మిక్సీ పట్టించాలి. చివరిగా కుంకుమ పువ్వు, పిస్తాపలుకులు వేసుకోవాలి. ఇది ఆమ్‌రస్. దీనికి పూరీలు మంచి కాంబినేషన్. ఆమ్‌రస్ పూరీ గుజరాత్, మహారాష్ట్ర వంటిచోట్ల ఇష్టంగా తింటారు.

## మామిడి కేసరి



**కావాల్సినవి:** బొంబాయి రవ్వ-కప్పు, నెయ్యి-పావుకప్పు, నీళ్లు- రెండున్నర కప్పులు,పంచదార, అరకప్పు, మామిడిపండు-ఒకటి, యాలకుపొడి, అరచెంచా, **అలంకరణ కోసం:** నెయ్యి-చెంచా, జీడిపప్పులు-కొద్దిగా.

**తయారీ :** మామిడిపండుని చెక్కు తీసేసి ముక్కలని మిక్సీలో వేసుకుని పేస్ట్ చేసి సిద్ధం చేసుకోవాలి. ఒకపాన్‌లో చెంచా నెయ్యి వేసి అందులో జీడిపప్పులని దోరగా వేయించుకుని పక్కన పెట్టుకోవాలి. అదే పాన్‌లో పావుకప్పు నెయ్యి వేసి కరిగించుకుని అందులో బొంబాయి రవ్వని దోరగా వేయించాలి. మరో గిన్నెలో నీళ్లు పోసి అవి మరుగుతున్నపుడు పంచదార వేసి కరిగించుకోవాలి. ఈ నీళ్లలో వేయించుకున్న రవ్వని పోస్తూ, ఉండలు కట్టకుండా కలియతిప్పుకోవాలి. చూడటానికి హల్వాలా అయ్యేంత వరకూ ఉంచి అందులో మామిడిపండు గుజ్జుని వేసి కలుపుకోవాలి. కాసేపటికి ఈ మిశ్రమం పాత్ర అంచుల నుంచి వేరవుతుంది. అప్పుడు దీనిని వేరే పాత్రలోకి తీసుకుని వేయించిపెట్టుకున్న జీడిపప్పులతో అలంకరించుంటే కేసరి సిద్ధం.

## మ్యాంగో షెర్‌బత్ :



**కావాల్సినవి :** మామిడిపండ్లు - రెండు, ఉప్పు చిటికెడు, పంచదార-అరకప్పు, నిమ్మరసం-నాలుగు చెంచాలు, పుదీనా ఆకులు, నాలుగు, నీళ్లు- మూడు కప్పులు.

**తయారీ :** మామిడి పండ్లని బాగా శుభ్రం చేసుకుని తొక్కతీసేసి ముక్కలు కోసుకోవాలి. మిక్సీలో మామిడిపండు ముక్కలు, పంచదార, ఉప్పు నిమ్మరసం, నీళ్లు వేసి బ్లెండ్ చేసుకోవాలి. ఈ రసాన్ని ఫ్రిజ్‌లో ఉంచి సర్వ్ చేసేటప్పుడు పుదీనా ఆకులు కూడా వేసి చేస్తే బాగుంటుంది.

## అమర్‌ఖండ్



**కావాల్సినవి :** చిక్కని పెరుగు-రెండు కప్పులు, మెత్తని పంచదార పొడి-అరకప్పు, యాలకుపొడి- చిన్న చెంచా, మామిడిపండు గుజ్జు-కప్పు, పిస్తా పలుకులు-చెంచా, తరిగిన బాదం పలుకులు - చెంచా, కుంకుమపువ్వు-చిటికెడు, గోరువెచ్చని పాలు-చెంచాన్నర

**తయారీ :** పెరుగుని ఒక వస్త్రంలో ఉంచి అందులోని నీరంతా పోయేలా ఒక చోట వేలాడదీయాలి. ఆతర్వాత గట్టిగా ఉన్న పెరుగుని చెంచాతో మెత్తగా మెదుపుకొని అందులో మామిడిపండు గుజ్జు, పంచదార పొడి, యాలకుల పొడి వేసి కలుపుకోవాలి. గోరువెచ్చని పాలల్లో కొద్దిగా కుంకుమ పువ్వు వేసి ఉంచితే ఐదునిమి షాలకు చక్కని రంగు వస్తుంది. ఈపాలను బాదం, పిస్తా పలుకులని పెరుగు మిశ్రమపై వేస్తే అమర్‌ఖండ్ సిద్ధం అయినట్టే దీనిని చల్లగా తింటే బాగుంటుంది. ❑

**చెలి చిట్కా**

టొమాటో సూప్‌కు మంచి రంగు రావాలంటే అందులో బీట్‌రూట్ ముక్క వేయాలి. ❑

# ఇల్లు మారుతున్నారా?

**పిల్లలకు సెలవులు దొరుకుతాయి. కాబట్టి, ఇల్లు మారాలనుకునే వారిలో చాలా మంది వేసవిని అనుకూల సమయంగా భావిస్తారు. మీరూ అలాగే ఆలోచిస్తున్నారా? అయితే ఈ సూచనలు మీ కోసమే.**

- కొత్త ఇల్లు సర్దేప్పుడు చెత్త భరీగా పోగవడం గమనించే ఉంటారుగా! మోసుకెళ్లడం.. తర్వాత పడేయడం రెండూ శ్రమే! ప్యాకింగ్ చేసేప్పుడే అనవసరమైనవి, తక్కువగా వాడేవి పక్కన పట్టేయండి. చివర్లో తీరిగ్గా ఆలోచిస్తే వాటి ఉపయాగం ఎంత వరకనేది అర్థమవుతుంది. దాన్ని బట్టి పడేయొచ్చు. లేదా ఎవరికైనా ఇచ్చేయొచ్చు.
- ఫ్రిజ్‌లోని వస్తువుల్లో పాడయ్యే వాటిని వీలైతే ముందుగానే వాడేయండి. లేదంటే ఇచ్చేయడమో, తీసేయడమో చేయండి. ఫ్రిజ్‌తోపాటు అవెన్‌నీ ఇక్కడే శుభ్రం చేసుకొని వెళ్లితే.. శ్రమా తగ్గుతుంది. వెళ్లగానే సులువుగా ఉపయోగించుకోవచ్చు.
- పెద్ద పెట్టెలో సర్దితే త్వరగా పని అవుతుంది అనిపిస్తుంది కదూ! కానీ మోసే వారికి భారం, తేలిగ్గా ఉన్నవాటిని పెద్దవాటిలో.. బరువున్న వాటిని చిన్న చిన్న వాటిల్లో సర్దేస్తే సరి. అలాగే ప్రతి దానికీ ఓ నంబరు ఇవ్వండి. వేటిలో ఏమున్నాయన్న దాన్ని ఫోనులో లేదా చిన్న పుస్తకంలోరాసి పెట్టుకుంటే తర్వాత వెదుకులాట ఉండదు.
- మారిన రోజే మొత్తం సర్దుకునేత ఓపిక ఉండదు. భోజనాలు వరకూ బయట నుంచి తెచ్చుకోగలం. విశ్రాంతి తీసుకోవడానికీ, స్నానాలు వగైరా వాటికి అత్యవసరమైనవి కొన్ని ఉంటాయి. వాటికోసం బాక్సులన్నీ తెరస్తూ కూర్చోలేం. తెరిచినా ఇల్లంతా చిందరవందరగా కనిపిస్తుంది. కాబట్టి అర్జెంట్ బాక్స్‌ని సిద్ధం చేసుకోండి. పేపర్ ప్లేట్లు, మార్చుకోవాల్సిన దుస్తులు పక్కదుప్పట్లు, బ్రష్‌లు, సబ్బులు, స్నాక్స్, అత్యవసర వంటసామగ్రి ఇలా ఆ రోజుకు అవసరమయ్యే వాటన్నింటిని దానితో పెట్టేకుందే అని సులువవుతుంది. ❑



# ఫోన్ వద్దని చెప్పకుండానే..

**పిల్లలు గారంగా అమ్మా నీ ఫోన్ ఒకసారి ఇవ్వు.. అంటే చాలు. కాదనలేరు తల్లిదండ్రులు. టివి ముందు కూర్చోవద్దంటే అలుగుతారు. అలాగని వదిలేయకూడదు. అయితే పిల్లలను నిరాశపరచకూడదు కూడా.. అంటున్నారు నిపుణులు. వద్దని చెప్పకుండానే వేరే వైపు మార్గాన్ని మళ్లించే చిట్కాలు కొన్ని చెబుతున్నారు.**

చిన్నారులు గోముగా అడిగినంత మాత్రాన వారు కోరింది వెంటనే ఇస్తే మరోసారి కూడా అదే మార్గంలో వస్తారు. ఫన్ అడిగితే వెంటనే అరవడం, కోప్పడకుండా మృదువుగానూ వారి ఆలోనను మళ్లించొచ్చు. మరోసారి ఇస్తా, నాకు కొంచెం పని ఉంది ప్లీజ్.. అనాలి. అప్పుడు కూడా పిల్లలు వెంటాడు తుంటే నా పని అయిన తర్వాత మనిద్దరం కలిసి ఏదైనా కొత్త పనిచేద్దామని చెప్పి చూడాలి. అమ్మా నాన్నలు తమతో ఆడటానికి సిద్ధపడుతున్నారనే ఉత్సాహం పిల్లలను అటువైపు అడుగులేయించేలా చేస్తుంది. ఆ తర్వాత వారికిష్టమైన ఆటను కలిసి ఆడటానికి కొంత సమయాన్ని కేటాయించాలి.



**మరో ఆలోచన....** ఫోన్ లేదా టివిలో గంటలతరబడి ఉండే పిల్లలను అక్కడి నుంచి కదపడం చాలా కష్టమవుతుంది. కొన్నిసార్లు మృదువుగా చెప్పినా, అరచి చెప్పినా విననట్టే వారి లోకంలో వారు మునిగిపోతుంటారు. గతంలో పార్కు, మైదానానికి వెళదామని వారడిగిన సందర్భాన్ని గుర్తు చేయాలి. అలాగే వెళుతున్నామంటూ బయలుదేరితే చాలు. ఉత్సాహంగా మన చేయి పట్టుకొని బయటికెళదామంటూ, ఆడుకోవడానికి సిద్ధపడతారు. నిత్యా వసరాలు కావాలంటూ మార్కెట్‌కెళ్లాలి. వస్తావా అనీ అడగొచ్చు. వాళ్లతోనే కావాల్సిన సామాన్లను కాగితంపై రాయించాలి. అంతేకాదు. ఆ పట్టికను వారి చేతికిచ్చి దుకారణంలో సేకరించడంలో వారిని భాగస్వాములను చేయాలి. ఇవన్నీ వారిలో కొత్త నైపుణ్యాలను నేర్పిస్తాయి.

**కొత్తగా..** వంటింట్లో హడావుడిగా ఉన్నప్పుడు పిల్లలు వచ్చి తామూ చేస్తామని సరదా పడుతుంటారు. ఫోన్, టివిలో ఉన్నప్పుడు ఆ పని గుర్తు చేయాలి. లేదా రోటీ, సలాడ్ వంటివి చేయడానికి వారి సాయాన్ని కోరాలి. హుషారుగా వంటింట్లోకి అడుగుపెట్టిన తర్వాత చిన్నచిన్న పనులు అప్పజెప్పి చేసేలా చూడాలి. వారి సాయం తీసుకుంటున్నట్లే పని పూర్తిచేయాలి. వేడివేడిగా వారికిష్టమైన వంటకాన్ని అందిస్తే చాలు. వారి ముఖాలు సంతోషంతో నిండిపోవడమే కాదు. వంటపై ఆసక్తి పెంచుకుంటారు. సమయం ఉన్నప్పుడల్లా గరిట తిప్పడానికి ప్రయత్నిస్తారు. ❑

# ముత్తుస్వామి దీక్షితులు

ఆధ్యాత్మిక విషయాలను గూర్చి, ఆధ్యాత్మిక రంగానికి చెందిన ప్రముఖులను గూర్చి తెలుసుకోవాలంటే పరమగురువు చంద్రశేఖరేంద్ర సరస్వతీస్వామి వారి ఉపన్యాసాలను వినవలసిందే. లేదా అవన్నీ వున్న అమృతవాణి గ్రంథాలను చదవాల్సిందే. రామస్వామి దీక్షితులు అను ఒక విద్వాంసుడుండే వాడు. ఆయన సంగీత శాస్త్రవేత్త, దేవీ ఉపాసకుడు. ఆయనకు నలభై ఏండ్ల వయస్సు వచ్చినా సంతానం కలుగలేదు. ఒక మండల పర్యంతం(40 రోజులు) భార్యతో కలిసి వైదీశ్వరన్ కోయిల్‌లో నియమనిష్ఠలతో ఉన్నాడు. అతని భార్య కొబ్బరికాయ, ఫలాలు మొదలైన మంగళ వస్తువులు తన గర్భంలో ప్రవేశించినట్లుగా కలకంది. తరువాత గర్భం ధరించింది. ఇది సుబ్రహ్మణ్యుని దయ అని వారిద్దరు భావించారు. కృత్తిక నక్షత్రంలో ఫాల్గున మాసంలో మగశిశువు కల్గాడు. అందువల్ల అతడు ముత్తుస్వామి అయ్యాడు. కాశీక్షేత్రంలో విద్యాబుద్ధులను గడించాడు. కాశీలో ఇతని గురువు చనిపోతూ, దక్షిణ దేశం వెళ్ళు, తిరుత్తడి దర్శించు సుబ్రహ్మణ్యుడు నీకు మార్గోపదేశం చేస్తాడు అని అన్నాడు. నీ జీవితలక్ష్యం నెరవేరు తుందని ఆశీస్సులు పలికాడు. ముత్తుస్వామి తిరుత్తణి వెళ్ళి అక్కడున్న పుష్కరిణిలో స్నానం చేసి మెట్లు ఎక్కబోతూ ఉండగా ఒక బ్రహ్మణుడి తన్ని పిలిచి నోట్లో కలకండ పెట్టాడు. అదృశ్యమయ్యాడు. సంగీత జ్ఞానం పెల్లుబికింది. వెంటనే ఎనిమిది కృతులు భిన్నరాగాలలో పాడాడు. ముత్తుస్వామి దీక్షితులు శంకరుల మాదిరిగా అనేక క్షేత్రాలలోని దేవతలను కీర్తించారు. అయితే అతడు దేవీ ఉపాసకుడుగా ప్రసిద్ధి చివరి ఘడియలలో మీనలోచని పాపయోచని అని మీనాక్షిపై కృతివ్రాసారు, అని అంటారు చంద్రశేఖరేంద్ర సరస్వతీ స్వామివారు

**- రాచమడుగు శ్రీనివాసులు.**



ఆధ్యాత్మికం

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# వినియోగదారులకు నిరంతరాయ విద్యుత్ సరఫరా. ఎస్ఇ పి. సాల్మన్ రాజు

ఏలూరు అర్బన్ ప్రభాతవార్త : ఏలూరు సర్కిల్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు నిరంతరాయం విద్యుత్ ను సరఫరా చేసేందుకు ఎపిఇపిడిసిఎల్ కృషి చేస్తున్నట్లు పర్యవేక్షక ఇంజనీరు మరియు ఆపరేషన్ సర్కిల్(ఎపిఇపిడిసిఎల్) ఏలూరు పి. సాల్మన్ రాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఎండల తీవ్రతవలన విద్యుత్ వినియోగం విపరీతంగా పెరుగుపోతున్నదని దీనికి అనుగుణంగా ఎక్కడా విద్యుత్ కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలిపారు. ఏలూరు మరియు పశ్చిమ గోదావరి జిల్లాలకు 29.5.2023 కు 22.549 మిలియన్ల విద్యుత్ కోటా ఉన్నప్పటికీ, 20.027 మిలియన్ల యూనిట్ల మాత్రమే వాడకం జరిగిందని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా కరెంటు కోటాను ఎపిఇపిడిసిఎల్ పరిధిలో ఏలూరు మరియు పశ్చిమ గోదావరి జిల్లాలకు అందించడం జరుగుతుందని తెలిపారు. కేవలం సాంకేతిక సమస్యలతోనే సరఫరాలో అంతరాయాలు ఏర్పాటుతున్నాయే తప్పా సంస్థ పరిధిలో ఎక్కడా విద్యుత్ కోతలను అమలుచేయడం లేదని ఎపిఇపిడిసిఎల్ ఎస్ఇ పి. సాల్మన్ రాజు స్పష్టం చేశారు. ఎండల తీవ్రతకు మరియు అధికలోడు వలన 220 కెవి ఉండి ఇహెచ్ టి సబ్ స్టేషన్ లో 3 ట్రాన్స్ ఫార్మర్ ఓవర్ లోడ్ కారణంగా ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో అక్వా సాగు రైతులకు కొంత మేరకు విద్యుత్ అంతరాయములు ఏర్పడినవి తప్ప ప్రస్తుతం ఎటువంటి విద్యుత్ కొరత లేదని జిల్లాలో ఎక్కడా విద్యుత్ కోతలు అమలు చేయడం లేదని చెప్పారు. 28వ తేదీ ఆదివారం సాయంత్రం వీచిన ఈదురుగాలులకు భారీ చెట్లు పడి తీగెలు తెగిపోవడం, ఎలక్ట్రికల్ స్థంభాలు కూలిపోవడం చింతలపూడి నగర పంచాయితీ పరిధిలో కరెంటు సరఫరాకు అంతరాయం ఏర్పడిందని, 8 ప్రాంతాల్లో 20 స్థంభాలు, 4 ట్రాన్స్ ఫార్మర్లు కూలిపోవడంతో ఈఈ/ఆపరేషన్/జంగారెడ్డిగూడెం/చింతలపూడి నగర పంచాయితీలోనే ఉండి నిరంతరాయంగా విద్యుత్ పునరుద్ధరణ పనులు పర్యవేక్షించి ప్రక్క మండలాల నుంచి సిబ్బందితో 4 బృందాలుగా ఏర్పాటు చేసి యుద్ధప్రాతిపధికన విద్యుత్ పనులు చేపట్టి పనులు వేగవంతంగా పూర్తిచేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం చింతలపూడి నగర పంచాయితీ పరిధిలో విద్యుత్ కు ఎటువంటి అంతరాయం లేదని ఎస్ఇ తెలిపారు. అనివార్య కారణాల వలన ఏదైనా విద్యుత్ అంతరాయం లేదా సమస్య తలెత్తినచో టోల్ ఫ్రీ నెంబరు 1912 కు ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు చేసుకొన్న యెడల సమస్య వెంటనే పరిష్కరించబడును. విద్యుత్ వినియోగదారులందరూ ఎపిఇపిడిసిఎల్ కు సహకరించవలసిందిగా ఆయన కోరారు.

# పేదలకు వరం... ఫ్యామిలీ డాక్టర్





నరసాపురంప్రభాతవార్త : పేదలందరిని సంపూర్ణ ఆరోగ్య వంతులుగా చేయడానికి ఫ్యామిలీ డాక్టరు ప్రోగ్రాం ప్రవేశ పెట్టడం జరిగిందని జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి అన్నారు. మంగళవారం నరసాపురం మండలం కొప్పర్రు పెదపేట గ్రామ డాక్టరు వైయస్సార్ హెల్త్ క్లినిక్ లో ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్ ను జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి అకస్మిక తనిఖీ చేసి, వైద్యం అందుతున్న తీరును ఆమె పరిశీలించారు. మీ ఇంటికి వైద్య బృందం వస్తున్నారా, వైద్య సేవలు ఎలా అందుతున్నాయని ప్రజలను అడిగి తెలుసుకుని జిల్లా కలెక్టరు సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ పేద ప్రజలు అందరిని సంపూర్ణ ఆరోగ్య వంతులుగా చేయడానికి ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం ప్రవేశ పెట్టడం జరిగిందని ఈ కార్యక్రమంలో వ్యాధిని గుర్తించడం దానిని తగ్గించేందుకు వివిధ రకాల వైద్య సేవలు అందించి మందులు అందజేయడం జరుగుతుందని కలెక్టరు తెలిపారు. పీహెచ్సీ లో ఉన్న ఇద్దరు డాక్టర్లు ప్రతి ఇంటికి వెళ్లి పరీక్షలు నిర్వహించి ముందుగా వారికి ఏ విధమైన జబ్బులు ఉన్నాయో గుర్తించి వారికి అవసరమైన మందులు ఇవ్వడం, వైద్యం అందించడంతో పాటు ప్రతీ వారం వారి యొక్క ఆరోగ్యాన్ని పరీక్షించడం జరుగుతుందని కలెక్టరు తెలిపారు. డాక్టర్ల బృందం మీ గ్రామాలకు వచ్చే ఒకరోజు ముందే ఏఎన్ఎం, ఆశా సిబ్బంది డాక్టర్ల బృందం మీ గ్రామాలకు ఏ రోజున వస్తున్నదో సమాచారాన్ని ముందుగా అందించి అందుబాటులో ఉంచడం జరుగుతుందని ఆమె తెలిపారు. మీరు బాధపడే వ్యాధులకు వైద్య పరీక్షలు చేసి తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటారని కలెక్టరు అన్నారు. ప్రభుత్వంలో విద్యా, ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఆరోగ్య రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చి ప్రతి గ్రానంలో డాక్టరు వైయస్సార్ ఆరోగ్య హెల్త్ క్లినిక్ లు నిర్మించడం జరిగిందన్నారు. పీహెచ్సీలు అన్ని వాడుకలోకి తీసుకురావడం 108, 104 వాహనాలను బలోపేతం చేయడం ఆరోగ్యశ్రీ అమలు చేయడంతో పాటు ఆరోగ్య ఆసరా కూడా అందించడం జరుగుతుందని కలెక్టరు శ్రీమతి పి.ప్రశాంతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య శాఖ అధికారి డా. డి.మహేశ్వర రావు, తహశీల్దారు యస్ యం ఫాజిల్, యం పి డి వో యన్ వి యస్ ప్రసాద్ యాదవ్, వైద్యాధికారులు, ఏఎన్ఎంలు, సచివాలయం సిబ్బంది, ఆశా వర్కర్లు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుండి యధాతధంగా రిజిస్ట్రేషన్లు

- రెండు రోజుల తర్వాత మోక్షం
- పడిగాపులతో ప్రజల అవస్థలు
- మాన్యువల్ రిజిస్ట్రేషన్కు పచ్చ జెండా





ప్రభాత వార్త నరసాపురం : రాష్ట్రంలో గత రెండు మూడు రోజులుగా నిలిచిపోయిన ఆస్తుల రిజిస్ట్రేషన్ వ్యవహారం కొలిక్కి వచ్చింది. బాగా ఆచితూచి 48 గంటల తర్వాత ఉన్నతాధికారులు కళ్ళు తెరిచారు అన్నీ ఉన్నా అంగట్లో శని లాగా వేలూలక్షలు చెల్లించిన రిజిస్ట్రేషన్లకు మాత్రం కంప్యూటర్లు మొరాయించే ఐదు నిమిషాల్లో రావలసిన ఎండార్స్మెంట్ ప్రింట్ రాకపోవడంతో రిజిస్ట్రేషన్ లో నిలిచిపోయాయి. ఉమ్మడి పశ్చిమ లో దాదాపు 1000 కి పైగా రిజిస్ట్రేషన్ ఈ రెండు రోజుల్లోనూ ఆగి పోయాయి .దీంతో ప్రజల నుండే నిరసన వ్యక్తం కావడంతో చివరకు అధికారులు మాన్యువల్ రిజిస్ట్రేషన్ చేయమని సబ్ రిజిస్ట్రర్లకు ఆదేశాలు పంపారు. దస్తావేజు వెనుక భాగంలో రావలసిన ఎండార్స్మెంట్ ప్రింట్ రాకపోవడం వల్ల రెండు రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా రిజిస్ట్రేషన్ లో నిలిచిపోయాయి. . దూర ప్రాంతాల నుండి వచ్చినవారు ఎన్నో ఇక్కట్లు గురయ్యారు మరోవైపు జూన్ ఒకటో తేదీ నుండి ధరలు పెరుగుతాయని ప్రతి కార్యాలయంలోనూ 50 శాతం పైగా గ్రామాలు పట్టణ పరిధిలోని వార్డుల్లో మార్కెట్ విలువలను పెంచడానికి అన్ని సిద్ధం చేశారు. ప్రభుత్వం పచ్చ జెండా ఊపడం ఒక్కటే తరువాయి .ఈలోగా చాలామంది ఎక్కువ డబ్బు చెల్లించడానికి ఇష్టపడక హడావుడి రిజిస్ట్రేషన్లకు సిద్ధపడ్డారు .అయినా అయినా వారికి ఎక్కడ వెసులుబాటు కనబడలేదు. రిజిస్ట్రేషన్ ఆగిపోవడంతో చాలా టెన్షన్ కు గురయ్యారు .రేపు కూడా ఇదే పరిస్థితి ఉంటే ఎలాగని ఆందోళన చెందారు పెరిగిన ధరలకు రిజిస్ట్రేషన్ చార్జీలు కట్టాలని కంగారు పడ్డారు .ప్రజల నుండి ఒత్తిడి రావడంతో ప్రభుత్వం కూడా వెసులుబాటు చూపించింది పాత పద్ధతిలో రిజిస్ట్రేషన్ చేయడానికి అంగీకరించారు అయితే మంగళవారం రాత్రి పొద్దుపోయాక సర్వర్ పని చేస్తున్నట్లు తెలియడంతో చాలామంది దస్తావేజులు వెనుక భాగంలో ప్రింటింగ్ తీయించుకున్నారు బుధవారం తిరిగి మొరాయించినట్లయితే మాన్యువల్ పద్ధతిలో రిజిస్ట్రేషన్ చేసి పార్టీలకు ఊరట కలిగించాలని నిర్ణయించారు దీంతో సమస్యకు పరిష్కారం దొరికింది ప్రభుత్వం కొత్త ధరలను అమలు చేస్తుందా వాయిదా వేస్తుందా అనేది తేలాలి ఒక ఏడాదిలో ఎన్నికలు పెట్టుకుని మార్కెట్ ధరలు పెంచుతుందా అనే అభిప్రాయం కూడా చాలామందిలో లేకపోలేదు రిజిస్ట్రేషన్ సిబ్బంది మాత్రం పెంచిన ధరలతో చి ట్టాలు సిద్ధపరిచారు

# అభివృద్ధికి ఓఎన్జిసి సహకరించాలి

## ముదునూరి

నరసాపురం.ప్రభాతవార్త : ఓఎన్జిసి సిఎస్ఆర్ నిధులు అందజేయడం ద్వారా నరసాపురం నియోజవర్గానికి తోడ్పడాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి. ప్రసాదరాజు ఓఎన్జిసి అధికారులను కోరారు ... మంగళవారం స్థానిక సబ్ కలెక్టరు కార్యాలయంలో సబ్ కలెక్టరు ఛాంబర్ లో జిల్లా కలెక్టరు శ్రీమతి పి. ప్రశాంతి తో కలిసి రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ఓఎన్జిసి అధికారితో సమావేశమై సిఎస్ఆర్ నిధులు నియోజక వర్గానికి కేటాయింపు పై సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు మాట్లాడుతూ విద్యా, వైద్యం, మౌలిక సదుపాయాలు కల్పన, పర్యావరణ పరిరక్షణ తదితర నియోజకవర్గంలో అవసరాల ప్రతిపాదనల మేరకు సిఎస్ఆర్ నిధులను సమకూర్చా లని కోరారు. నరసాపురం పాలకొల్లు ప్రధాన కాలువకు రిటర్నింగ్ వాల్ నిర్మాణం చేపట్టి కాలువ గట్టు పటిష్టత చేసి మొక్కలు నాటి సుందరీకరణ చేసి తీర్చిదిద్దా లన్నారు. పేరుపాలెం బీచ్ ను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసి రహదారులు, విద్యుత్ దీపాలు వంటి తదితర మౌలిక



సదుపాయాలు కల్పించి బీచ్ సందర్శకులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని ప్రభుత్వం ఆలోచన అని దీనికి అనుగుణంగా ఓఎన్జిసి సిఎస్ఆర్ నిధులు కేటాయించాలని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి. ప్రసాద రాజు అధికారులను కోరారు. జిల్లా కలెక్టరు శ్రీమతి పి. ప్రశాంతి మాట్లాడుతూ స్థానిక ప్రజా ప్రతినిధుల సమన్వయంతో ప్రజల అవసరాలకు అనుగుణంగా ఓఎన్జిసి అధికారులు సి ఎస్ ఆర్ నిధులను మంజూరు చేసి నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఓఎన్జిసి కార్యకలాపాలు ఎక్కువగా నరసాపురం నియోజకవర్గంలో జరుగుతున్నాయని , జిల్లాకు ఏకైక తీర ప్రాంతం నరసాపురం నియోజక వర్గం కావున మొదట ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె అన్నారు. జిల్లా యంత్రాంగం ప్రతిపాదనను కూడా దృష్టిలో ఉంచుకుని తగు సిఫార్సులు చేస్తామని వీటిని పరిగణంలోకి తీసుకొని అమలు చేయాలని ఆమె అన్నారు.గడచిన నాలుగు సంవత్సరాలలో నియోజక వర్గంలో ఓ యన్ జి సి తరపున ఏ ఒక్క పని చేయలేదని ప్రజలు కూడా అభిప్రాయ పడుతున్నారని, మీ కార్యకలాపాలు నిర్వహించే ప్రాంతాలలో నిరుపేదలు ఎక్కువ నివసిస్తున్నారని వారిని దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి కార్యక్రమాలకు పెద్దపీట వేయాలని జిల్లా కలెక్టరు శ్రీమతి పి.ప్రశాంతి సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టరు యం. సూర్య తేజ, ఓ యన్ జి సి సర్వస్ మేనేజరు డి ఏ సబ్బ రాజు,ఏరియా మేనేజరు డి. రాజ్ కుమార్, హెచ్ ఆర్ మేనేజరు డి.శ్రీనివాస్ , పురపాలక సంఘం కమీషనరు కె. వెంకటేశ్వర రావు, తది తరులు పాల్గొన్నారు.

# సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం

నరసాపురం ప్రభాత వార్త : సెంటర్ ఆఫ్ ఇండియా ట్రేడ్ యూనియన్ సిఐటియు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక మార్కెట్ యార్డ్ వద్ద సిఐటియు ప్రతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు పట్టణ అధ్యక్షులు కార్యదర్శులు ముచ్చర్ల త్రిమూర్తులు పొన్నాడ రాము ఇరువురు నాయకులు మాట్లాడుతూ 1970 కేరళ రాష్ట్రంలో సీఐటీయూ సంఘం ఏర్పడిందన్నారు సిఐటియు ఏర్పడిన దగ్గర్నుంచి దేశవ్యాప్తంగా అనే కార్మిక వర్గం ఉద్యోగ వర్గం కర్షకవర్గం ఎదుర్కొంటున్న సమస్యలపై దేశవ్యాప్తమైన అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహించింద న్నారు ట్రేడ్ యూనియన్ రంగంలో ముందువుండి దేశవ్యాప్తంగా అనేక కార్మిక సంఘాలను ఐక్యం చేసి ప్రపంచీకరణ కార్పొరేటీకరణ ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్తమైన సమ్మెలు నిర్వహించడంలో సిఐటియు ముక్షపాత్ర పోషించిందన్నారు




బిజెపి మతోన్మాధ విధానాలను నూతన లేబర్ కోడ్ కు వ్యతిరేకంగా కార్మిక హక్కుల కోసం ఉద్యమేస్తుందన్నారు సమాన పనికి సమాన వేతనం కార్మిక చట్టాలు అమలుకై నిరంతరం శ్రమజీవులు పక్షాన నిలబడుతూ ముందుకు సాగుతుందన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కుక్కలు నాగేశ్వరావు మల్లుల చక్రవర్తి పితాని రవి ఆకన రాము ఎం రమేష్ తదితరులు పాల్గొన్నారు

# డ్రైనేజీ లో ఇసుకతవ్వే పనులు పరిశీలన

## డ్రైనేజీ పూడికతీత పనులను పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి. ప్రసాదరాజు




నరసాపురం. ప్రభాతవార్త : మంగళవారం నరసాపురం పట్టణంలో 7,11 వార్డులలో పారిశుధ్య సిబ్బంది నిర్వహిస్తున్న డ్రైనేజీ పూడికతీత పనులను రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి. ప్రసాదరాజు స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శానిటేషన్ పై స్పెషల్ డ్రైవ్ చేపట్టి ఎప్పటికప్పుడు పేరుకున్న చెత్తను తొలగించడంతో పాటు డ్రైనేజీలో పూడికను తొలగించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. వర్షాకాలం వస్తున్న నేపథ్యంలో వార్డులలో డ్రైన్లు పొంగి మురుగు నీరు రోడ్లమీద ప్రవహించకుండా ముందస్తు చర్యల్లో భాగంగా వార్డులలో డ్రైయిన్ పూడికతీత పనులు చేపట్టినట్లు ఆయన తెలిపారు. రోడ్లపైకి ఎక్కడా మురుగునీరు చేరకుండా పక్కా ప్రణాళిక ప్రకారం వార్డులు , గ్రామాలలో పూడికతీత పనులు చేపడుతున్నామని, మురుగునీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి, మురుగు నిలువ లేకుండా చర్యలు చేపట్టామని అయన తెలిపారు. డ్రైనేజ్ పనులతో పాటు పారిశుధ్య పనులకు కూడా చర్యలు చేపట్టినట్లు ఆయన వివరించారు. చెత్త కుప్పలు ఎప్పటికప్పుడు తొలగిస్తూ వార్డులను సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దుతున్నట్లు అయన తెలిపారు. పట్టణ ప్రజలు తమ వంతు బాధ్యత తీసుకుని తడి పొడి చెత్తను వేరు చేసి పారిశుధ్య సిబ్బందికి అందించాలన్నారు. డ్రైనేజీలో వ్యర్థాలను, ప్లాస్టిక్ కవర్లను వేయవద్దని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద రాజు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ జయరాజు, మున్సిపల్ కమిషనర్ కె వెంకటరావు, కౌన్సిలర్లు వివిధ హోదాలో ఉన్న నాయకులు తదితరులు ఉన్నారు.

# నేడే డైల్ యువర్ డీఎమ్ కార్యక్రమం

తణుకు – అత్తిలి ప్రభాతవార్త : బుధవారం మధ్యాహ్నం 11 గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ డి. యమ్. ప్రోగ్రామ్ జరుగుతుందని తణుకు డిపో మేనేజర్ పిఎన్ విఎం సత్యనారాయణమూర్తి తెలిపారు .తణుకు – తిరుపతి, తణుకు – విజయవాడ సర్వీస్ ల అభివృద్ధి కి తగిన సూచనలు, సలహాలు ఇచ్చి తణుకు డిపో పరిసర ప్రాంత ప్రయాణికులు, విద్యార్థులు, వ్యాపారస్తులు, ఉద్యోగులు,99592 25484 నెంబర్ కి ఫోన్ చేసి మరింత మెరుగైన సేవలు అందించే నిమిత్తం, డిపో అభివృద్ధి కి సహకరించాలని డిపో మేనేజర్ సత్యనారాయణ మూర్తి తెలిపారు.

# పేరుపాలెం బీచ్ లో రిసార్ట్ ప్రాజెక్టులు

ప్రభాతవార్త : మంగళ వారం మొగల్తూరు మండలం పేరుపాలెం సౌత్, కె పి పాలెం సౌత్ లో సుమారు 66 ఎకరాలు పర్యాటక స్థలాన్ని జిల్లా జాయింటు కలెక్టరు పరిశీలించారు. పశ్చిమ గోదావరి జిల్లా తీరప్రాంతం నరసాపురం నియోజక వర్గం మొగల్తూరు మండలం పేరుపాలెం, కె పి పాలెంలలో మూడు ప్రాజెక్టులు బ్లూ ఫ్లాగ్ బీచ్ ప్రాజెక్టు, గోల్డ్ కోస్ట్ బీచ్ రిసార్ట, బీచ్ రిసార్ట్ లు ఏర్పాటుకోసం భూములు సంబధించిన మ్యాపులు, రూటు మ్యాపులు ఆయన పరిశీలించారు. పూర్తి వివరాలను అడిగి తెలుసుకుని, అధికారులకు జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి దిశా నిర్దేశం చేశారు. జిల్లా జాయింటు కలెక్టరు వెంట తహశీల్దారు జి.అనితా కుమారి, మండల సర్వేయర్ ఏ.ధనరాజు, రెవిన్యూ, సర్వే సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# కైకలూరులో చంద్రబాబుకు పాలాభిషేకం


కైకలూరు మే 30 (ప్రభాతవార్త) మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి మంగళవారం కైకలూరు తాలూకా సెంటర్లో టిడిపి నేతలు అంతా కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల మహానాడులో ప్రకటించిన మేనిఫెస్టో మహిళలకు ఆర్థిక స్వావలంబన సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, 18 ఏళ్ల నిండిన ఆడబిడ్డలకు నెలకు పదిహేను వందలు,ప్రతి ఇంటికి కుళాయి, యువకులకు యువగళం నిధి ద్వారా నెలకు 3000,తల్లికి వందనం అనే కార్యక్రమం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి సంవత్సరానికి 15000 అందజేస్తామని ప్రకటించిన నేపథ్యంలో హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు త్రినాధ రాజు, పట్టణ అధ్యక్షులు జానీ, మాజీ జెడ్పిటిసి బొమ్మనబోయిన విజయలక్ష్మి, పోలవరపు లక్ష్మి రాణి, భలే ఏసు రాజు,



జయమంగళ సుబ్బరాజు, వేములపల్లి కారుణ్య, వీరాబత్తిన సుధా,పడమట వాసు, తదితర రాష్ట్ర జిల్లా మండల గ్రామ పార్టీ నాయకులందరూ పాల్గొన్నారు.


# చింతపాడులో సరిహద్దు పేరుతో కొల్లేరు ఆక్రమణ

మండవల్లి మే 30 (ప్రభాతవార్త) ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన కొల్లేరు సరస్సు ప్రపంచ పటంలో కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడింది.కొల్లేరు అంటే వలస పక్షులు,సాంప్రదాయ వేట అని ప్రజలు అనుకుంటూ ఉంటారు. కానీ ఇక్కడ మాత్రం పూర్తిగా నిషేధితమైన కొల్లేరు లో అక్రమ సాగు చేపట్టడంతో పాటు అక్రమ తవ్వకాలకు నిలయంగా మారింది. దొరికిందే సందుగా మండవల్లి అటవీ శాఖ అధికారులు అందనకాడికి ముడుపులు దండుకుని అక్రమార్కులకు కొమ్ముకాస్తున్నారు.వివరాల్లోకి వెళితే మండవల్లి మండలం చింతపాడు రెవెన్యూ పరిధిలోని కొవ్వాడలంక చెక్ పోస్ట్ కు అతి సమీపంలో అక్రమంగా తవ్వకాలు జరుగుతున్నా స్థానిక సిబ్బంది గానీ అధికారులు కానీ ముడుపులు దండుకుని అటువైపు కన్నెత్తి చూడడం లేదు. కొల్లేరు కొల్లగొట్టేందుకు అక్రమార్కులు కొత్త పుంతలు తొక్కుతున్నారు. అదేంటంటే కొల్లేరును ఆనుకుని ఉండే పట్టా చెరువులను మరమ్మత్తుల పేరుతో తవ్వకాలు చేపట్టి ఆ ప్రక్కనే ఉన్న కొల్లేరు ను ఆక్రమించేస్తున్నారు. గతంలో సరిహద్దు పేరుతో చింతపాడు గ్రామంలో దాదాపు 50 ఎకరం వరకు ఆక్రమించేశారు. ఇదే జరిగితే రాను రాను కొల్లేరు సరస్సు కనుమరుగైపోతుందేమోనని పలువురు పర్యావరణ ప్రేమికులు గుసగుసలాడుతున్నారు. దీనిపై సెక్షన్ ఆఫీసర్ రామ్మోహన్ సింగ్ కు ఫోన్ చేసి వివరణ అడగ్గా తన సిబ్బందిని పంపించానని ఆ తవ్వకాలు కాంటూరు లో జరగడంలేదని చేతులు దులుపుకున్నారు. స్థానిక అటవీ శాఖ అధికారులు వేలకు వేలు జీతాలు తీసుకుంటూ కొల్లేరు ను పరిరక్షించాల్సింది పోయి కొల్లేరు ను కొల్లగొట్టేస్తున్న అక్రమార్కులతో చేయి కలిపి కాసులు దండుకుంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సరిహద్దు పేరుతో కొల్లేరును ఆక్రమిస్తున్న అక్రమార్కులపై కొరడా ఝులిపించి, కాసులకు కక్కుర్తి పడిన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.





# రోడ్ ప్రమాదంలో పూజారి మృతి



కైకలూరు మే 30 (ప్రభాతవార్త) :మండలంలోని కొల్లేటికోట శ్రీ పెద్దింట్లమ్మ తల్లి దేవస్థానం ప్రధాన అర్చకులు పరమేశ్వర రావు కుమారుడు తేజ (31)సోమవారం రాత్రి ఆలపాడులో జరిగిన బైక్ యాక్సిడెంట్ లో మృతి చెందారు. సోమవారం రాత్రి కొల్లేటి కోట నుండి కైకలూరు ద్విచక్ర వాహనం పై వెళ్తుండగా వాహనం అదుపుతప్పి మార్గం మధ్యలో అలపాడు వద్ద జాతీయ రహదారి నీ అనుకుని ఉన్న చెట్టుకు బలం గా ఢీ కొట్టి బలమైన గాయాలు కావడం తో అక్కడికక్కడే మృతి చెందారు. బ్రాహ్మణ కుటుంబంలో పుట్టిన తేజ కులాంతర వివాహం చేసుకున్నారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. తేజ మృతి తో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ జయమంగళ వెంకట రమణలు తేజ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## వైకాపా గెలుపు కోసం ప్రతీ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి



పెనుమంట్ర, మే-30, ప్రభాతవార్త: ముఖ్యమంత్రిగా "జగనన్న సంతకానికి" నాలుగేళ్ళు నిండిన సందర్భంగా తూర్పుపాలెం క్యాంపు కార్యాలయంలోమాజీ మంత్రి, జిల్లా పార్టీ అధ్యక్షులు ఆచంట నియోజకవర్గ శాసనసభ్యులు చెరుకువాడ శ్రీ రంగనాథరాజు కేక్ కటింగ్ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ నాయకత్వంలో ఆంధ్ర రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లో మరోసారి గెలుపే లక్ష్యంగా పని చేస్తామని స్పష్టం చేశారు. అదేవిధంగా రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి గెలుపు కోసం రాష్ట్రంలోని ప్రతీ కార్యకర్త యుద్ధానికి సిద్ధపడ్డ సైనికుడిలా కృషి చేయాలి అని అన్నారు. ఆచంట నియోజకవర్గం నుంచి మరోసారి పోటీ చేస్తానని స్పష్టం చేశారు. జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో ప్రజాప్రతినిధులు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## వైకాపా గెలుపు కోసం ప్రతీ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి



పెనుమంట్ర, మే-30, ప్రభాతవార్త: ముఖ్యమంత్రిగా "జగనన్న సంతకానికి" నాలుగేళ్ళు నిండిన సందర్భంగా తూర్పుపాలెం క్యాంపు కార్యాలయంలోమాజీ మంత్రి, జిల్లా పార్టీ అధ్యక్షులు ఆచంట నియోజకవర్గ శాసనసభ్యులు చెరుకువాడ శ్రీ రంగనాథరాజు కేక్ కటింగ్ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ నాయకత్వంలో ఆంధ్ర రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లో మరోసారి గెలుపే లక్ష్యంగా పని చేస్తామని స్పష్టం చేశారు. అదేవిధంగా రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి గెలుపు కోసం రాష్ట్రంలోని ప్రతీ కార్యకర్త యుద్ధానికి సిద్ధపడ్డ సైనికుడిలా కృషి చేయాలి అని అన్నారు. ఆచంట నియోజకవర్గం నుంచి మరో సారి పోటీ చేస్తానని స్పష్టం చేశారు. జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. అభివృద్ధి జరగలేదని ప్రతిపక్షాలు మాట్లాడిన మాటల్లో వాస్తవం లేదని డిబిటి ద్వారా రైతులకు, అక్కచెల్లెళ్లకు, ద్వాక్రా మహిళలకు 11 వందల 53 కోట్లు వాళ్ల ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. అభివృద్ధికి రూ. 601 కోట్లు రూపాయలు వెచ్చించి నాడు-నేడు, సచివాలయాలు, ఆర్ బి కే కేంద్రాలకు, ఇళ్ల స్థలాలుకు, రోడ్డులు పలు అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా నడుస్తున్న ప్రభుత్వం వైసిపి ప్రభుత్వం అని అన్నారు. వాలంటీర్ ,సెక్రటేరియట్ వ్యవస్థ ద్వారా పార్టీలతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైకాపా ప్రభుత్వం అని అన్నారు. జగన్మోహన్ రెడ్డి 4 సంవత్సరాల పాలనను చూసి ప్రతిపక్షాలు, కొన్ని మీడియా సంస్థలు, పత్రికలు వార్వలేకపోతున్నాయని విమర్శించారు. చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టోలో ఏమీ లేదని, జగన్మోహన్ రెడ్డి ఇచ్చే పథకలను తిరగేసి ప్రకటించారని ఎద్దేవా చేశారు.

## విద్యుత్ స్తంభం పైనుంచి పడి వ్యక్తి మృతి



లింగపాలెం( చింతలపూడి) ప్రభాతవార్త 30...పూడి మండలం పట్టాయిగూడెం గ్రామంలో విద్యుత్ ఘాతంతో వ్యక్తి మృతి. మేడిశెట్టి వారి పాలెం గ్రామానికి చెందిన తెల్లమేకల అరవింద్ (22) అను యువకుడు. విద్యుత్ శాఖలో లైన్మెన్ కు సహాయకుడిగా పట్టాయిగూడెం గ్రామంలో విద్యుత్ స్తంభం పై మరమ్మతులు చేస్తుండగా ఒక్కసారిగా విద్యుత్ రావటంతో ప్రమాదం సంభవించింది.

## నిడదవోలు ప్రభుత్వ ఆసుపత్రికి డిజిటల్ ఎక్స్రే బహుకరణ



నిడదవోలు మే 30 ప్రభాతవార్త : నిడదవోలు ప్రభుత్వ ఆసుపత్రికి తొమ్మిది లక్షల రూపాయలు విలువైన డిజిటల్ ఎక్స్రే యూనిట్ను కొవ్వూరు శాంతి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రికి రాజమండ్రి ఓఎన్జిసి (కేజీ పీజీ) అధికారులు అందజేశారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ (జియాలజీ )బి ఎస్ ఎస్ కృష్ణమూర్తి మాట్లాడుతూ నిడదవోలు పరిసర ప్రాంతాల ప్రజానీకానికి ప్రభుత్వాసుపత్రిలోని ఎక్స్రే యూనిట్ ప్రజలందరికీ ఎంతో ఉపయోగపడుతుందని దీనిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ ఏవిఆర్ఎస్ తాతారావు మాట్లాడుతూ ఆసుపత్రిలోని అవసరాలను రోగుల ఇబ్బందులను వాటిని పరిష్కరించే దిశగా ఓ ఎన్ జి సి అధికారులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీజీఎం వి వెంకన్న పి ఎస్ ఆర్ కోఆర్డినేటర్ వి శ్రీనివాసరావు డిస్టిక్ కో ఆర్డినేటర్ హాస్పటల్ సర్వీసెస్ తూర్పుగోదావరి జిల్లా డాక్టర్ సనత్ కుమారి పలువురు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు ఓఎన్జిసి అధికారుల బృందానికి ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ ఏ వి ఆర్ ఎస్ తాతారావు కృతజ్ఞతలు తెలిపారు.

# నాసా స్పేస్ ప్రోగ్రామ్ కు ఎంపికైన కైవల్యా రెడ్డిని అభినందించిన మంత్రి బొత్స




నిడదవోలు మే 30 (ప్రభాతవార్త) : నాసా ఇంటర్నేషనల్ ఎయిర్ అండ్ స్పేస్ ప్రోగ్రాం 2023 కు ఎంపిక కాబడిన తూర్పుగోదావరి జిల్లా నిడదవోలుకు చెందినకైవల్య రెడ్డిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అభినందించారు. ఈరోజు విజయవాడలోని మంత్రి క్యాంప్ కార్యాలయం లో కైవల్య తన తల్లిదండ్రులతో ఆయనను కలవడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ అతిపిన్న వయసులో నాసా భాగస్వామ్య సంస్థ ఏక్స వారు నాసా సౌకర్యాలతో అమెరికా లోని అలబామా లో అందించే ఆస్ట్రోనాట్స్ శిక్షణ ప్రోగ్రామ్ కు ఎంపిక కావడం ఎంతో గర్వకారణమన్నారు. 15 సంవత్సరాల వయసులోనే ఈ అరుదైన ఘనత సాధించిన కైవల్య శిక్షణను పూర్తీ చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే కాక దేశానికే మంచి పేరు తీసుకురావాలన్నారు. అంతేకాకుండా కైవల్య కు ప్రభుత్వం నుంచి సహకారం అందించేందుకు తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ విషయాన్ని తల్లిదండ్రులు నిడదవోలులో ఒక ప్రకటనలో తెలిపారు.

# అంజన్నకు ప్రత్యేక పూజలు



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండలం గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయ స్వామివారి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు స్వామివారికి 108 ప్రదక్షిణలు చేసి, మొక్కుబడులు తీర్చుకుంటున్నారు. అలాగే, స్వామివారికి తమలపాకుల అర్చనలు, అన్నప్రాసనలు, వాహన పూజలు నిర్వహించారు. కాగా, మధ్యాహ్నం 1 గంట వరకు స్వామివారి దేవస్థానానికి వివిధసేవల రూపేణా లక్షా 81వేల 147 రూపాయలు ఆదాయం వచ్చిందని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు. పూజా కార్యక్రమాలను ఆలయ ధర్మకర్తలు మల్నీడి మోహనకృష్ణ (బాబి, పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ, కురగంటి రంగారావు పర్యవేక్షించారని ఆలయ ధర్మకర్తల మండలి చైర్పర్సన్ సరిత విజయభాస్కర్రెడ్డి తెలిపారు.

## రాష్ట్రం బాగుండాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి




జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : రాష్ట్రం బాగుపడాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని టీడీపీ చింతలపూడి నియోజకవర్గానికి చెందిన సీనియర్ టీడీపీ నాయకుడు మండవ లక్ష్మణరావు అభిప్రాయపడ్డారు. మంగళవారం జంగారెడ్డిగూడెం పట్టణంలోని తన నివాసం వద్ద విలేఖర్లతో మాట్లాడారు. చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టో ప్రజలు హర్షించదగినదన్నారు. ప్రజల జీవన విధానం మెరుగుపర్చుకోవడానికి ఎంతైనా ఉపయోగపడే మేనిఫెస్టో అని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజల్ని కోరారు.

# ఘనంగా వైసీపీ ప్రభుత్వ 4 వ వార్షికోత్సవం



.అత్తిలి - ప్రభాత వార్త :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి గా అధికారం చేపట్టి, నాలుగేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర పౌరసరఫరాల, వినియోగదారుల వ్యవహారాలు శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు పర్యవేక్షణ లో అత్తిలి వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పైబోయిన సత్యనారాయణ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంచారు.రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ ప్రజారంజక పాలన చేస్తూ దేశంలోని ముఖ్యమంత్రులలో మేటి ముఖ్యమంత్రి గా గుర్తింపు పొందారని మండల వైసీపీ అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ అన్నారు .అమ్మవడి , రైతు భరోసా , జగనన్న నేస్తం , నాడు నేడు తదితర కార్యక్రమాలు గతంలో ఏ ముఖ్యమంత్రి అమలుచేయలేదనీ అన్నారు. 2024 తర్వాతకూడా ఇదేవిధమైన అభివృద్ధి చేస్తారని , సీఎం గా జగన్ కు మంత్రిగా కారుమూరికి అండగా నిలవాలని కోరారు. అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అత్తిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బుద్ధరాతి భరణిప్రసాద్ ,జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు పెన్మత్స రామరాజు, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు మహ్మద్ హాబీబుద్దీన్ , అత్తిలి ఉప సర్పంచ్ మద్దాల శ్రీనివాస్ ,జిల్లా సోషల్ మీడియా కోకన్వీనర్ బుడితి సుజన్ కుమార్ , మండల బిసి సెల్ అధ్యక్షులు రంభ సూరిబాబు , ఎస్సీ సెల్ అధ్యక్షులు కోరుకొల్లు వెంకట్రావు , సేవదళ అధ్యక్షులు కంకటాల సత్యనారాయణ , యువజన అధ్యక్షులు పంపన బుజ్జి , అత్తిలి పట్టణ అధ్యక్షులు పోలినాటి సూర్య చంద్రరావు , మాజీ ఏయంసి ఛైర్మన్ కందుల సత్యనారాయణ ,దిరిశాల నాగబాబు , గంటా నాగరాజు పాల్గొన్నారు.

## గజ వాహనంపై వరాల వెంకన్న



. అత్తిలి - ప్రభాత వార్త : అత్తిలి మండలం ఈడూరు లో గల వరాల వేంకటేశ్వరస్వామి వారి కల్యాణోత్సవాలు సందర్భంగా స్వామి వారిని గజవాహంపై ఊరేగించారు .మేళతాళాల నడుమ స్వామివారి ఊరేగింపు ఘనంగా జరిగింది .స్వామి వారిని విశేషంగా అలంకరించారు .ఆలయ అర్చకుడు వాడపల్లి శేఖరాచార్యులు ఆధ్వర్యంలో రాత్రి కళ్యాణం వైభవంగా జరుగుతుంది.

## రండి జనసేన ను బలోపేతం చేద్దాం - నాయకర్




నరసాపురం ప్రభాతవార్త : నరసాపురం జనసేన పార్టీ కార్యాలయంలో నరసాపురం పట్టణ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి, సభ్యులు మరియు రాష్ట్ర మత్స్యకార వికాస విభాగ ఛైర్మెన్ బొమ్మిడి నాయకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకర్ మాట్లాడుతూ పట్టణ స్థాయిలో జనసేన పార్టీ మరింత బలోపేతం చేసి రాబోయే ఎన్నికల్లో జనసేన పార్టీ అధికార దిశగా అందరూ ముందుకు వెళ్ళాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చినిమిల్లి సత్యనారాయణ, జక్కం బాబ్జి, మాదంశెట్టి కోటేశ్వరరావు, ఆకన చంద్రశేఖర్, కొల్లాటి గోపికృష్ణ, బందెల రవీంద్ర, ఆకుల వెంకటస్వామి, గుబ్బల మార్రాజు, తోట నాని,బొమ్మిడి సూర్యకుమారి, తోట అరుణ, భారతి సురేష్, పోలిశెట్టి నళిని, అంబటి అరుణ, వాతాడి రమేష్, వలవల సావిత్రి, పిప్పళ్ళ సుప్రజ, పోలిశెట్టి సాంబ, బొమ్మిడి కృష్ణమూర్తి, గణేశ్న శ్రీరామ్, మాట్ల సూర్య మరియు నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## " నీతి కథల బోధన"



ఏలూరు అర్బన్ ప్రభాతవార్త : పశ్చిమ గోదావరి జిల్లా" గ్రంధాలయ సంస్థ, జిల్లా కేంద్ర గ్రంధాలయం ఏలూరు లో వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరం "23 వ రోజు" లో భాగంగా వివిధ పాటశాల ల విద్యార్థిని విద్యార్థులు శిక్షణ తరగతుల్లో ఎంతో ఆసక్తిగా & శ్రద్ధ గా పాల్గొంటున్నారు. ఈ రోజు ఉదయం ముందుగా విద్యా ర్థులకు గ్రంధాలయ సిబ్బంది . టి. సందీప్ కుమార్ "పుస్తక విభాగం" యందు పుస్తక పఠనా శక్తి పై అవగాహన కల్పిస్తూ నీతి కథలను బోధిస్తూ నీతి కథల లోను నీతి ను విద్యార్థుల చేత చదివించి పోటీలు నిర్వహించినారు. అనంతరం రిసోర్స్ పర్సన్. రమాదేవి ప్రముఖ ప్రైవేట్ పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయురాలు విద్యార్థులకు ఆంగ్ల భాషా పై మీ కున్న ఆసక్తి మరియు "ఆంగ్ల భాషా ను సులువు" "గా మాట్లాడటం ఎలా "అనే అంశంపై శిక్షణ కార్యక్రమం కొనసాగింది. మరియు ఎ.నారాయణ రావు విద్యార్థులకు "డ్రాయింగ్ పై శిక్షణ" ఇస్తూ అనేక రకాల డ్రాయింగ్స్ వేసి విద్యార్థుల చేత కూడా డ్రాయింగ్స్ వేయించి శిక్షణ కొనసాగించారు. ఈ శిక్షణ తరగతులను పశ్చిమ గోదావరి జిల్లా గ్రంధాలయ సంస్థ "కార్యదర్శి" ఎం. శేఖర్ బాబు పర్యవే క్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎ. నారాయణ రావు డిప్యూటీ లైబ్రేరియన్, వి. టి. సందీప్ కుమార్ అసిస్టెంట్ లైబ్రేరియన్, ఎండీ. అస్లం పాషా, శ్రీమతి బి వి యస్ లక్ష్మీ , విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## నేడు నర్సాపురం కౌన్సిల్ సమావేశం



ప్రభాతవార్త నరసాపురం : నరసాపురం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం బుధవారం ఉదయం 11 గంటలకు జరుగు తుందని చైర్పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ తెలిపారు. ఈ సమావేశంలో అజెండా చర్చించి అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తారు పట్టణంలోని సమస్యలపై కౌన్సిలర్లు చర్చిస్తారు

# పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం




నిడమర్రు, మే 30, ప్రభాతవార్త : పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం కాగలవని సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు నారపల్లి రమణారావు అన్నారు. సీఐటీయు 53వ ఆవిర్భావ దినోత్సవాన్ని నిడమర్రు ప్రజా సంఘాల కార్యాలయం ఆవరణలో మంగళవారం నిర్వహించారు. తొలుత సీఐటీయు జెండాను ఆవిష్కరించారు. బువ్వనపల్లి గ్రామంలో భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో గోకా సూరిబాబు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పిల్లా హరి కుమారి, కంచం వరప్రసాద్, కోనా శ్రీనివాస్,వెలగలేటి మోహన, అలుమోలు బాలయ్య, కోసూరి ఏసు, చల్లా రాంబాబు, దారాబత్తుల ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

# విస్తృతంగా మజ్జిగ పంపిణీ కార్యక్రమం



నిడమర్రు, మే 30, ప్రభాతవార్త : జనసేన నియోజకవర్గ ఇన్ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజు ప్రారంభించిన మొబైల్ వ్యాన్ ద్వారా మజ్జిగ పంపిణీ కార్యక్రమం విస్తృతంగా జరుగుతోంది. దీనిలో భాగంగా మంగళవారం ఉంగుటూరు మండలం నారాయణపురం, కైకరం, పూళ్ళ, కురెళ్ళగూడెం, భీమడోలు జంక్షన్, పాతూరు గ్రామాల్లోని బస్టాప్ల వద్ద పాదచారులకు, ప్రయాణీకులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు లింగంపల్లి శ్రీనివాసరావు, లింగంపల్లి మణికంఠ, శానం రాజేష్, జనసైనికులు పాల్గొన్నారు.

## పాలకోడేరులో చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం.



పాలకోడేరు: ప్రభాతవార్త: ఒక్కొక్కరు 100కు ఓట్ల టార్గెట్ గా పనిచేయాలి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఠాగూర్ కోటేశ్వరరాజు అన్నారు. మహానాడులో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పలు సంక్షేమ పథకాలు ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ పాలకోడేరు మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, మహిళలు ఆధ్వర్యంలో చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కోటేశ్వరరాజు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం తోటే మహిళల అభ్యున్నతి మొదలైంది అన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలకు నాంది తెలుగుదేశం అన్నారు. ప్రతి మహిళ తెలుగుదేశం పార్టీకి అండగా నిలబడితే రానున్న రోజుల్లో భవిష్యత్తు బంగారంగా మారుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నర్సాపురం పార్లమెంట్ బిసి సెల్ అధికార ప్రతినిధి క్రొవిడి దుర్గ, నియోజకవర్గ తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు దొంగ భారతి, తెలుగు మహిళ మండలం ప్రధాన కార్యదర్శి ఆరేపల్లి నాగలక్ష్మి , మాజీ జెడ్పిటిసి నేతల బేబీ, మండల తెలుగు యువత అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్, ఉండి నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు దొంగ కృష్ణ, నాయకులు గుడిపల్లి సత్యనారాయణ, చలంకి సత్యనారాయణ, బలే నాగరాజు, మాధవరావు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రంధాలయంలో చిత్రలేఖన పోటీలు



అత్తిలి - ప్రభాత వార్త : చిన్నారులలో మేధస్సు కు పదును పెంచేలా ఆహ్లాదం కలిగించేలా శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అత్తిలి శాఖా గ్రంధాలయాధికారి డి .కృష్ణారావు అన్నారు. గ్రంధాలయంలో వేసవి శిక్షణలో భాగంగా చిత్ర లేఖన పోటీలు నిర్వహించారు .పుస్తక పఠనం , నీతికథలు చెప్పటంపై శిక్షణ ఇచ్చారు .ఉపాధ్యాయుడు సీహెచ్ .విజయకుమార్ కె .కోమలి , బండి పావని , ఎం .శ్రీదేవి , ఏ .బాలాజీ , పి .వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు .

# సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం



.తణుకు - ప్రభాత వార్త: సమస్యలు పరిష్కారానికి పోరాటమే మార్గమని సిఐటియు నాయకులు కామన మునిస్వామి అన్నారు. సిఐటియు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మున్సిపల్ కార్యాలయం సమీపంలో సిఐటియు జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కార్మికుల పక్షాన్న పోరాటాలు, ఉద్యమాలు చేసి, వారి సమస్యలు పరిష్కారం చేసే సంఘం సిఐటియు అన్నారు. నేడు కేంద్ర లో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 44 కార్మిక చట్టాలను మార్చి వేసిందని అన్నారు .ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటు రంగంగా మార్చుటకు మోడీ కృషి చేస్తున్నాడని అన్నారు. ఎన్నికల ముందు సంవత్సరానికి నాలుగు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మోడీ ఉన్న ఉద్యోగాలను ఊడదీస్తూ కార్మికులను వారి కుటుంబాలను రోడ్డు మీద పడవేస్తున్నారని మునిస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో లీలాపు ఆదినారాయణ, అట్టపర్తి దు, ఎల్లపు మందులయ్యా, నీలపు అనంతలక్ష్మి, ఏ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిలో చెత్త వేయడం దారుణం

## సిపిఎం నిరసన



నరసాపురం ప్రభాతవార్త : వశిష్టగోదావరిలోకి మున్సిపాలిటీ చెత్త వెసి కాలుష్యం చేయవద్దని మున్సిపాలిటీ డ్రైనేజీ మురుగునీరు వేములదీవి పంట కాలవలోకి వదల వద్దని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కె వెంకటేశ్వరరావు కి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కవురు పెద్దిరాజు పట్టణ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు విరువూరు నాయకులు మాట్లాడుతూ నరసాపురం మున్సిపాలిటీకి శాశ్వతమైన డంపింగ్ యార్డ్ లేకపోవడం వల్ల రోజు మున్సిపాలిటీలో సేకరించిన టన్నులు కొలది చెత్తను యదేచగా గోదావరిలో వెసి పవిత్రమైన వశిష్ట గోదావరి నీ కాలుష్యం చేసేస్తున్నారన్నారు తద్వారా గోదావరిని నమ్ముకుని జీవనం సాగిస్తున్న మత్స్యకారులు వలలో చేపలకు బదులుగా చెత్తాచెదారం పడుతునయరన్నారు మరొకపక్క గోదావరిపై ఆధారపడిన ఆక్వా సాగు చేస్తున్న రైతులు కూడా గోదావరి కలుషిత నీరు వల్ల నష్టపోతున్నారు అన్నారు తక్షణ మున్సిపాలిటీకి శాశ్వతమైన డంపింగ్ యార్డ్ ని ఏర్పాటు చేయాలన్నారు నరసాపురం మున్సిపాలిటీలో డ్రైనేజీ మురుగనీరు 10 గ్రామాలకు సాగునీరు తాగునీరు అందిస్తున్న వేముల దీవి పంట కాలవలోకి వదిలి వేయడం వల్ల దిగువనున్న గ్రామాలకు త్రాగునీరు అందించే లక్ష్మనేశ్వరం కుళాయి చెరువులోకి ఇదే నీరును పంపింగ్ చేసి గ్రామాల ప్రజలకు తాగునీరు అందించడం వల్ల ఆయా గ్రామాల ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారు అన్ని గుర్తుతు చెసారు తక్షణం యుద్ధ ప్రాతిపదికన నరసాపురం డ్రైనేజీ మురుగునీరును వేములదీవి పంట కాలువలోకి విడుదల చెయకుండ చర్యలు తీసుకోవాలని అన్నరు ఇ సందర్భంగా సిపిఎం పార్టీ నా యకులు పొన్నాడ రాము నొముల కొండ గుత్తుల శ్రీ రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు

# చంద్రన్న మ్యానిఫెస్టోతో మహిళలకు మహాశక్తి



పోదూరు....ప్రభాతవార్త : ఈ రోజు ఆచంట నియోజక వర్గం పోదూరు మండలంలో ఆచంట టిడిపి ఇంచార్జ్ పీతాని సత్యనారాయణ ఆదేశాల మేరకు రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు మరియు జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డా. రాజ్యలక్ష్మి శిరిగినీడి ఆధ్వర్యం లో మాజీ ముఖ్యమంత్రి వర్యులు , తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా డా. రాజ్యలక్ష్మి మాట్లాడుతూ మహానాడు సందర్భంగా మహాశక్తి పథకంతో మహిళా సాధికారతకు చంద్రన్న మరోసారి పట్టం కట్ట బోతున్నారని ఇది చంద్రన్న ఆడపడుచులకు ఇచ్చిన కానుక అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో జిల్లా మహిళా అధికార ప్రతినిధి ఆచంట సత్యవతి, మాజీ పి హెచ్ సి ఛైర్మన్ సుజాత, నర్సాపురం నియోజక వర్గ అధ్యక్షురాలు తిరుమాని శశిదేవి , బోరా చిన్నాయమ్మ, మాజీ ఎమ్ పి టి సి లు దొంగా రామలక్ష్మి, కనకదుర్గ, జిల్లా ద్వాక్రా అనుబంధ సంస్థ అధ్యక్షురాలు గోటేటి కనకదుర్గ మరియు మహిళా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# చంద్రన్నకు తమ్ముళ్లు పాలాభిషేకం

నరసాపురం ప్రభాతవార్త : నరసాపురం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కార్యాలయం నందు నర్సాపురం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు ఆధ్వర్యంలో రాజమండ్రి మహానాడులో ప్రవేశపెట్టిన మొదటి విడత మేనీ పేస్ట్ ను మహానాడు వేదిక పై ప్రకటించినందుకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు అనంతరం ప్రెస్ మీట్ నిర్వహించి ప్రతి కుటుంబానికి మూడు గ్యాస్ సిలిండర్ను ఉచితం అలాగే యువతకు తెలుగుదేశం పార్టీ ఐదు ఏళ్లకు యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తారని రైతులకు సంవత్సరానికి 20వేల రూపాయలు బీసీలకు రక్షణ కు ప్రత్యేక చట్టం పేదలను ధనికులుగా మార్చేందుకు పూర్ టు రీచ్ అలాగే 18 నుంచి 59 ఏళ్ల ఆడపడుచులకు ఇంట్లో ఎంతమంది ఉన్నా ఒక్కొక్కరికి నెలకు 1500 రూపాయలు చదువుకుంటున్న పిల్లల తల్లులకు సంవత్సరానికి 15 వేల రూపాయలు ప్రకటించినందుకు హర్షం వ్యక్తం చేశారు .తెలుగుదేశం పార్టీ అంటేనే బడుగు బలహీనుల మహిళల పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడారు సిరిగినీడి రాజ్యలక్ష్మి తిరుమణి శశిదేవి గుడాల సునీత కొప్పాడ రవీంద్ర నాథ్ ఠాగూర్ వాతాడ ఉమా హేశ్వరరావు కొల్లు పెద్దిరాజు తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జక్కం శ్రీమన్నారాయణ పాలూరి బాబ్జి తుమ్మలపల్లి లక్ష్మీనారాయణ శంకరపు వెంకటేశ్వర్లు అందే రామకృష్ణ బస్వాని నాగవేణి శంకు భాస్కర్ నాయుడు గుత్తుల రాధాకృష్ణ పొన్నాల నాగబాబు మల్లాడి మూర్తి తిరుమని హేమంత్ కొప్పాడ నరేష్ తాడివాడ రమేష్ జక్కం కాశి కోరాడ పాపారావు గల్లా బాబ్జి, షేక్ హుస్సేన్ కటకం శెట్టి పెద్దిరాజు పార్థసారథి దొంగ పద్మారావు తదితరులు పాల్గొన్నారులి



# చంద్రబాబు విమర్శలపై కవురు నిరసన



పాలకొల్లు ప్రభాతవార్త : జగనన్న పేద ప్రజలకు ఇచ్చిన ఇంటి స్థలాలపై నోరు పారేసుకున్న చంద్రబాబు నాయుడు వ్యాఖ్యలను ఖండిస్తూ పాలకొల్లు పట్టణంలో బైక్ ర్యాలీ ద్వారా నిరసన వ్యక్తం చేసిన కవురు శ్రీనివాస్ . ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆంధ్ర రాష్ట్ర పేద అక్క చెల్లెమ్మలకు అందజేసిన ఇంటి స్థలాలను స్మశాన వాటికతో పోలిస్తూ కించపరిచే విధంగా మాట్లాడిన చంద్రబాబు నాయుడు వ్యాఖ్యలకు ఖండిస్తూ జడ్పీ చైర్మన్,ఎమ్మెల్సీ మరియు పాలకొల్లు నియోజకవర్గ వైసీపీ ఇంఛార్జ్ కవురు శ్రీనివాస్ అధ్వర్యంలో పాలకొల్లు మండల,పట్టణ పరిధిలో బైక్ ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పాలకొల్లు హైస్కూల్ ప్రాంగణంలో సభా కార్యక్రమం ఏర్పాటు చేసి నిరసన వ్యక్తం చేశారు కవురు శ్రీనివాస్ మాట్లాడుతూ చంద్రబాబు ప్రజలను మోసగించేందుకు ఎన్నో ఎత్తులు వేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనంద్ ప్రకాష్ ,వైసీపీ నాయకులు గుణ్ణం నాగబాబు ,మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు , చైర్మన్ యడ్ల తాతాజీ ,ఎంపీపీ లు రావూరి వెంకటరమణ బుజ్జీ, చిట్టూరి కనకలక్ష్మి,ఏడుకొండలు గారు,సుమంగళి జెడ్పీటీసీ లు నడపన. గోవిందరాజులు నాయుడు,మండల,పట్టణ అధ్యక్షులు చందక సత్తిబాబు గారు,మైఖేల్ రాజు గారు,పొత్తూరి బుచ్చిరాజు గారు,గణపతి రాజు గారు,నియోజకవర్గ పరిధిలో వున్న సర్పంచ్ లు,ఎంపీటీసీ లు, గ్రామ పార్టీ అధ్యక్షులు,వార్డు ఇంఛార్జి లు,మహిళ నాయకులు,నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు,పార్టీలో వివిధ హోదా కలిగిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వివాదాలకు తావిచ్చే ఫ్లెక్సీలు తొలగించండి

## జనసేన నాగరాజు డిమాండ్ ...

ఉండి .మే.30. ప్రభాతవార్త .: వివాదాలకు తావిచ్చే విధంగా ఉన్న ఫ్లెక్సీలనువెంటనే తొలగించాలని ఉండి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ జుత్తుగ నాగరాజు డిమాండ్ చేశారు. పెత్తందారులకు,పేదవాళ్లకు యుద్ధం అనే ఫ్లెక్సీ ని తొలగించాలని కోరుతూ జుత్తిగ నాగరాజు ఆధ్వర్యంలో జన సైనికులు, వీర మహిళలు ఆకివీడు సీఐ గీతా రామకృష్ణకు బుధవారం వినతి పత్రం అందజేశారు .వినపత్రంపై స్పందించిన సీ.ఐ .ఆకివీడు నగర పంచాయతీకి ,సచివాలయానికి ,తెలియజేస్తామన్నారు .ఫ్లెక్సీ తొలగింపు కుచర్యలు చేపడతామన్నారు .ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ వివాదాలకు తావిచ్చే ఫ్లెక్సీలు ఏర్పాటు చేయటం వల్ల సమాజంలో అనేక సమస్యలు తలెత్తుతాయని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజలంతా సామ్రాస్యంగా ,ఉండాలని ఆకాంక్షించారు .పెత్తందారులకు పేదలకు యుద్ధం ఫ్లెక్సీ వల్ల సంఘ విద్రోహ సమస్యలు తలెత్తుతయని వాపోయారు .అధికారంలో ఉన్న పార్టీ పెత్తందారుల లేక ప్రతిపక్షంలో ఉన్న వాళ్ళు పెత్తందారులు అని ప్రశ్నించారు .అధికార పార్టీ వాళ్ళు పేదవాళ్ళు అనే అర్థం వచ్చేలాఫ్లెక్సీ ఏర్పాటు చేయడం తగదు అన్నారు .వెంటనే ఫ్లెక్సీ తొలగించే విధంగా చర్యలు చేపట్టాలనినాగరాజు డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో ఆకివీడు పార్టీ అధ్యక్షులు గంధం తాతాజీ ,కోటికలపూడి వెంకటరత్నం ,ఎర్ర రవి,జిమ్ అనిల్ ,వీర మహిళలు, జన సైనికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .



# రాబోయే ఎన్నికలో వైసీపీదే గెలుపు



పోడూరు, మే 30, ప్రభాత వార్త : రానున్న ఎన్నికల్లో మళ్ళీ వైసీపీ ప్రభుత్వం గెలుపొంది రాష్ట్రాన్ని మేలు చేస్తుందని మాజీ మంత్రి, శాసనసభ్యులు చెరుకువాడ శ్రీ రంగనాథరాజు అన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి 4 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా మంగళవారం తూర్పు పాలెం క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకొన్నారు. ఈ సందర్బంగా మాజీ మంత్రి శాసనసభ్యులు శ్రీ రంగనాథరాజు మాట్లాడుతూ రాష్టం లో అభివృద్ధి జరగలేదని ప్రతిపక్షాలు మాట్లాడిన మాటల్లో వాస్తవం లేదు అన్నారు.డిబిటి ద్వారా రైతులకు, అక్కచెల్లెళ్లకు, డ్వాక్రా మహిళలకు 11 వందల 53 కోట్లు వాళ్ల ఖాతాలో జమ చేయడం జరిగింది అని..అభివృద్ధికి 601 కోట్లు రూపాయలు వెచ్చించి నాడు నేడు, సచివాలయాలు, ఆర్ బి కే కేంద్రాలకు, ఇళ్ల స్థలాలుకు,రోడ్డులు పలు అభివృద్ధి పనులు చేయడం జరిగింది అన్నారు..అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా నడుస్తున్న ప్రభుత్వం వైసిపి ప్రభుత్వం వాలంటీర్ ,సెక్రటేరియట్ వ్యవస్థ ద్వారా పార్టీలతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తుంది. టీడీపి ప్రకటించిన మేనిఫెస్టోలో ఏముంది, జగన్మోహన్ రెడ్డి ఇచ్చే పథకలను తిరగేసి ఇవ్వడమేనా మేనిఫెస్టో క్లారిటీ లేదు. చంద్రబాబుకి చెప్పింది చేయడంఅసలు అలవాటు లేదు. చెప్పింది చేయాలంటే జగన్మోహన్ రెడ్డికే సాధ్యం అన్నారు..ఈ పథకాల వల్ల మరో శ్రీలంక అయిపోతుంది రాష్ట్రం అప్పులు కురిపోతుంది అన్నా చంద్రబాబు..మళ్లీ ఇదే పథకాలు వాలంటీర్ వ్యవస్థను కంటిన్యూ చేస్తానని.. గేరు మార్చి మాట్లాడటం సరికాదు అని తెలిపారు.రాబోయే రోజుల్లో మళ్లీ వైసీపీ ప్రభుత్వం రావాలంటే... ఇచ్చిన హామీలను నెరవేర్చాలని దృఢ సంకల్పం జగన్మోహన్ రెడ్డి దే హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో మండల జడ్పిటిసిలు గుంటూరు పెద్దిరాజు, కర్రీ గౌరీ సుభాషిని వేణు, ఎంపీపీ లు సబ్బితి సుమంగళి సాగర్ , కర్రీ వెంకటనారాయణ రెడ్డి (వాసు), పూతినీడి వెంకటేశ్వరరావు (పెద్ద). పెనుగొండ ఏఎంసీ చైర్మన్ వెలగల వెంకటరమణ (మిస్సమ్మ) వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, పెనుమత్స విశ్వనాథరాజు, ఆచంట సర్పంచుల ఛాంబర్స్ అధ్యక్షులు, సుంకర సీతారాం,ఆచంట ఏఎంసి వైస్ చైర్మన్ గుబ్బల వీరబ్రహ్మం, ఏపీ సీడ్స్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుమూడి, రామచంద్రరావు, నాలుగు మండలాల గ్రామ సర్పంచులు, కన్వీనర్లు గృహ సారథులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇది ట్రైలర్ మాత్రమే...

## ఫైనల్ మేనిఫెస్టోతో వైసిపి గల్లంతు. - పాలకొల్లులో రామానాయుడు

పాలకొల్లు ప్రభాతవార్త : పాలకొల్లు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు డా. నిమ్మల రామానాయుడుహో టిడిపి మహానాడులో ప్రకటించిన పీపుల్స్ మేనిఫెస్టో లోని అంశాలపై విలేకరుల సమావేశం ఏర్పాటచేశారు. ఈ సమావేశంలో డా.నిమ్మల మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు మహానాడులో అన్న నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఇచ్చినటువంటి భవిష్యత్తు గ్యారెంటీ పీపుల్స్ మేనిఫెస్టో రాష్ట్రంలోని పేద మధ్యతరగతి, బీసీ, ఎస్సీ ,ఎస్టీ, మైనారిటీ వర్గాలనుండి, ప్రత్యేకించి మహిళల నుండి బ్రహ్మాండమైన సానుకూల స్పందన వస్తోంది అన్నారు. మహిళలు అభివృద్ధి చెందకుండా ఈ రాష్ట్రం అభివృద్ధి చెందదనే ఉద్దేశంతో ఆనాడు ఎన్.టి.రామారావు గారు ఆస్తిలో మహిళలకు సమాన హక్కు కల్పించడం గాని, చంద్రబాబు నాయుడు గారు మహిళలు తమ కాళ్ళపై తాము నిలబడాలి, స్వసక్తితో ఎదగాలి అనే ఉద్దేశంతో , మహిళా సాధికారత సాధించాలనిహా మహిళలకు ఆర్థిక సాధికారత కల్పించాలని ఉద్దేశంతో డ్వాక్రా సంఘాలను తీసుకువచ్చారు. వంటింట్లో వంట చేసే మహిళలు కట్టెల పొయ్యలతో అనారోగ్యం పాలవుతున్నారని దీపం పథకం ప్రవేశపెట్టి గ్యాస్ అందించడం, ఆడపిల్లలు చదువుకోవాలి, ఆడపిల్లలు చదువుకుంటే అమ్మ చదువుకున్నట్లే అని ఆడపిల్లలకు ఉచితంగా సైకిళ్లు అందించడం గాని ఇలా తెలుగుదేశం పార్టీ అనేక సంక్షేమ పథకాలు మహిళలకు అందించిన పార్టీ. మహానాడులో ప్రకటించిన పీపుల్స్ మేనిఫెస్టోలో మహిళలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, ప్రత్యేకించి 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకూ, ఒక ఇంట్లో ఎంతమంది మహిళలు ఉంటే అంతమందికి కూడా ఒక్కొక్కరికి 1500 రూపాయలు చొప్పున ఇస్తానని ప్రకటించారు, ఒక ఇంట్లో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం పేరుతో సంవత్సరానికి 15000 రూపాయలు ఇస్తానని ప్రకటించారు. ఈరోజు గ్యాస్ సిలిండర్ రేట్లు రోజురోజుకీ పెరిగిపోతూ గ్యాస్ సిలిండర్ కొనలేని పరిస్థితుల్లో, సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తానని చంద్రబాబునాయుడు గారు ప్రకటించారు. పేద, మధ్యతరగతి వారి వాహనమైన ఆర్టీసీలో



మహిళలకు జిల్లా పరిధిలో ఉచిత ప్రయాణం కల్పించడం పేద మధ్యతరగతి మహిళలకు ఎంతగానో ఉపయోగపడుతుంది. రాబోయే రోజుల్లో చంద్రబాబు నాయుడు గారి సారధ్యంలో అభివృద్ధి సంక్షేమానికి సార్థకత చేకూరుతుందని తెలియజేసారు.. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన ఈ 4 సం.లలో రైతు ద్రోహిగా, రైతు వ్యతిరేకిగా రైతులకు అన్యాయం చేస్తున్న పరిస్థితుల్లో, ఇందుకు విరుద్ధంగా భవిష్యత్తులో రైతులకు భద్రత , భరోసా ఇచ్చే విధంగా ప్రతి రైతుకు పెట్టుబడి వ్యయంగా ప్రతి సంవత్సరం 20 వేల రూపాయలు పెట్టుబడి సాయం ఇవ్వాలని పీపుల్స్ మేనిఫెస్టోలో చేరుస్తున్నట్టుగా ప్రకటించారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేనటువంటి యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే కాక, ఆ ఉద్యోగాలు వచ్చేంతవరకు నిరుద్యోగులకు నెలకు 3000 రూపాయలు చొప్పున నిరుద్యోగ భృతి చెల్లిస్తానని ప్రకటించారు. సమాజంలో సగంహా ఉన్నటువంటి బీసీలపై జగన్మోహన్ రెడ్డి అధికారంలో వచ్చాక 26 వేల అక్రమ కేసులు పెట్టి, బీసీలపై అక్రమ కేసులు, వేధింపులు జరుగుతున్న పరిస్థితుల్లో బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకువస్తానని ప్రకటించారు. గ్రామాల్లో త్రాగునీరు సైతం కొనుక్కుని తాగే పరిస్థితుల్లో ప్రతి ఇంటికి కూడా సురక్షితమైన త్రాగునీరు ప్రతి ఇంటికి ఇస్తానని, ప్రజల ఆరోగ్యం కాపాడుతానని మేనిఫెస్టోలో చెప్పడం జరిగింది. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలలో ప్రతి పేదవాడిని ధనవంతుని చేయాలని విధంగా ఈ 6 అంశాలు భవిష్యత్ గ్యారెంటీగా పీపుల్స్ మేనిఫెస్టోలో పెట్టడం ప్రజలందరూ కూడా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ప్రజలంతా జగన్మోహన రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర అసహనంతో వ్యతిరేకతతో ఉన్నారు. రేపు దసరా రోజున ప్రకటించబోయేహా ఫైనల్ మేనిఫెస్టోతో వైసిపి పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గల్లంతయ్యే పరిస్థితి ఉంది.జగన్మోహన్ రెడ్డి సంక్షేమం కోతలు, రద్దులతో జరుగుతోంది, కానీ చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం వస్తే సంపదను సృష్టిస్తారు. ఆ సంపదతో వచ్చే ఆదాయాన్ని సంక్షేమం ద్వారా పేదలకు అందిస్తారు. 2019లో జగన్మోహన్ రెడ్డి, కెసిఆర్ ఇద్దరు ఒకేసారి అధికారులకు వచ్చినా, తెలంగాణ ఆదాయం 36 వేల కోట్లు పెరిగితే, ఆంధ్రప్రదేశ్ ఆదాయం మాత్రం తగ్గినటువంటి పరిస్థితి. అదే చంద్రబాబు నాయుడు లాం టి సమర్థవంతమైన నాయకుడు ఆంధ్రప్రదేశ్లో అధికారంలో ఉంటే, సంపదను సృష్టిస్తారు. ఆ వచ్చిన సంపదను సంక్షేమం రూపంలో ప్రజలకు అందిస్తారని అన్నారు.

# జంగారెడ్డిగూడెం మున్సిపల్ కార్యాలయ భవన నామకరణం మారనుందా...?

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం నూతన పురపాలక సంఘ కార్యాలయ భవనానికి గల పేరు మారనుందా ? స్థానిక పురపాలక సంఘ సాధారణ సమావేశం ఈ నెల 31వ తేదిన ఉదయం 11.30 గంటలకు చైర్పర్సన్ బత్తిన నాగలక్ష్మి అధ్యక్షతన జరగనున్నది. ఈ సమావేశానికి రూపొందించిన అజెండాలో 52వ అంశంగా నూతన పురపాలక సంఘ కార్యాలయ భవనానికి డాక్టర్ వైఎస్.రాజశేఖర్రెడ్డి పురపాలక సంఘ కార్యాలయంగా నామకరణం చేయవలసినదిగా చైర్పర్సన్ ఆదేశించారు. అందుపై పురపాలక సంఘ కార్యాలయ భవనానికి డాక్టర్ వైఎస్.రాజశేఖర్రెడ్డి పురపాలక సంఘ కార్యాలయంగా నామకరణం చేయడానికి కౌన్సిల్ ఆమోదం కోసం అజెండాలో ప్రతిపాదించారు. అజెండా కాపీలను మున్సిపాల్టీ పాలకవర్గ సభ్యులకు పురపాలక సంఘ కార్యాలయం వారు పంపించడం జరిగింది. మేజర్ పంచాయతీగా ఉన్న జంగారెడ్డిగూడెంను ఆనాటి రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ నెం.394 ద్వారా నగర పంచాయతీగా అప్గ్రేడ్ చేశారు. నగర పంచాయతీగా మారిన అనంతరం జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించింది. 2014 నుంచి టీడీపీ కౌన్సిలర్ బండారు శివలక్ష్మి, చైర్పర్సన్ గాను, టీడీపీ కౌన్సిలర్లు, నాల్గవ వార్డు నుంచి బండారు లక్ష్మణరావు కాంగ్రెస్ పార్టీ బలపర్చిన ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఐదవ వార్డు నుంచి ముప్పిడి వీరాంజనేయులు, 10వ వార్డు నుంచి తాతకుంట్ల వెంకటనాగలక్ష్మిలు ఎన్నికయ్యారు. చైర్పర్సన్ బండారు శివలక్ష్మి పాలకవర్గం పాత మున్సిపల్ కార్యాలయంలోనే సమావేశాలు నిర్వహించుకునే వారు. అనంతరం ప్రత్యేకంగా నూతనంగా పురపాలక సంఘ కార్యాలయం భవనానికి ఏర్పాటు చేయాలనే సంకల్పంతో ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వంలో ఆనాటి రాష్ట్ర మంత్రి పీతల సుజాత నగర పంచాయతీకి నూతన భవనం నిర్మాణానికి రూ.165లక్షలు నిధులు మంజూరు చేయించారు. డాక్టర్ నందమూరి తారక రామారావు పురపాలక సంఘ కార్యాలయంగా రాష్ట్ర మంత్రి పీతల సుజాత 2016 ఆగస్టు 27న శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన శిలాఫలంకలో ఎన్టీ.రామారావు పేరు ఉదహరించడం కూడా జరిగింది. అనంతరం ఆనాటి చింతలపూడి శాసనసభ్యురాలు పీతల సుజాత 2019 ఫిబ్రవరి 13లో ఈ నూతన భవనాన్ని ప్రారంభించారు. ఆనాడు ఏర్పాటు చేసిన శిలాఫలకంలో డాక్టర్ నందమూరి తారక రామారావు పురపాలక సంఘ కార్యాలయం అనే పేరుతోనే నామకరణం చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం కూడా ఆనాటి టీడీపీ నగర పంచాయతీ పాలకవర్గంలోనే జరిగింది. అనంతరం నూతన భవన ప్రారంభోత్సవ సంబరాల్లో నూతన భవనానికి డాక్టర్ నందమూరి తారక రామారావు పురపాలక సంఘ కార్యాలయం అనే పేరుతో ఫ్లెక్సీని ఏర్పాటు చేసి, టీడీపీ పాలకవర్గం ఆనందాన్ని పంచుకున్నారు. నగర పంచాయతీ మున్సిపాల్టీగా అభివృద్ధి చెందింది. తర్వాత జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో వైసీపీ 29వ వార్డుల్లో 25 వార్డుల్లో విజయం సాధించి అధికారం కైవసం చేసుకుంది. 2021వ సంవత్సరంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బత్తిన నాగలక్ష్మి చైర్పర్సన్గా ఎన్నికయ్యారు. వీరితో పాటు గత టీడీపీ పాలకవర్గంలో వైసీపీ కౌన్సిలర్ అయిన ముప్పిడి వీరాంజనేయులు (అంజి) తిరిగి 8వ వార్డు నుంచి ఎన్నికై, వైస్చైర్మన్ పదవిని అలంకరించారు. 14వ వార్డు నుంచి



తాతకుంట్ల వెంకటలక్ష్మి తిరిగి వైసీపీ కౌన్సిలర్గా ఎన్నికయ్యారు. గత టీడీపీ పాలకవర్గంలో వీరు ఇరువురే వైసీపీ పార్టీ కౌన్సిలర్లుగా ఉన్నారు. ఆనాటి భవన శంకుస్థాపనలో గాని, ప్రారంభోత్సవంలో గాని వీరిరువురు వ్యతిరేకించిన సంఘటనలు చోటు చేసుకోలేదు. ఈ రోజు జరిగే పురపాలక సంఘ సాధారణ సమావేశంలో 52వ అంశమైన కార్యాలయ నామకరణంపై ఏకగ్రీవంగా సమావేశం ఆమోదించనున్నారో ? టీడీపీ చెందికి చెందిన ముగ్గురు కౌన్సిలర్లు,మరొక జనసేన కౌన్సిలర్ నలుగురు డిసెంట్ పెడతారో ? లేదా పూర్వపు పేరునే కొనసాగించమని కోరతారో ? సమావేశం నుంచి బాయ్కాట్చ చేస్తారో వేచి చూడవలసిందే ! గత పాలకవర్గంలో నూతన భవనానికి ఎన్టీ రామారావు పేరు ఉంచాలని తీర్మానించారో ? లేదో ? కూడా రికార్డులను పరిశీలిస్తారో ? చూడవలసిందే ? పురపాలక సంఘ భవనానికి రాజశేఖర్రెడ్డి పేరే పాలకవర్గం ఉంచడానికి తీర్మానిస్తారని తెలుస్తోంది. ఏది ఏమైనా ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి అవిరళ కృషి చేసి ప్రముఖ చలన చిత్ర నటుడిగా ఉన్న ఎన్టీ రామారావు పేరును ఇటీవల ఏర్పడిన 26 నూతన జిల్లాల్లో ఒక జిల్లాకు ఎన్టీఆర్ జిల్లాగాపేరు పెట్టి ఆయనకు సముచిత గౌరవాన్ని కల్పించి రాష్ట్ర ప్రజల ఆదరాభిమానాలను పొందారు. బుధవారం జరగనున్న జంగారెడ్డిగూడెం పురపాలక సంఘ సాధారణ సమావేశంలో కార్యాలయానికి నామకరణం మారితే స్వర్గీయ ఎన్టీఆర్ శత జయంతి కానుకగా ఇచ్చినట్లుగా జంగారెడ్డిగూడెం ప్రజలు భావిస్తారని, ఎన్టీఆర్ అభిమానులు భావిస్తున్నారు. ఏ పేరు నామకరణం ఈ భవనానికి జరగనున్నదో...?

# జగనన్న సంతకానికి నాలుగేళ్లు

కైకలూరు మే 30 (ప్రభాతవార్త) జగనన్న సంతకానికి నాలుగేళు నిండిన సందర్భంగా ప్రభుత్వం సాధించిన అత్యున్నత విజయాలకుగాను కైకలూరు శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు (డిఎన్నార్ ) ఆధ్వర్యంలో నియోజకవర్గం స్థాయిలో రైల్వేస్టేషన్ రోడ్ వద్ద గల ఎమ్మెల్యే కార్యాలయం మంగళవారం నిర్వహించిన కార్యక్రమమునకు శాసన మండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ తో కలిసి పాల్గొని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేకును నాయుకుల సమక్షంలో కట్ చేసి ముఖ్య మంత్రి వర్యులు జగన్ మోహన్ రెడ్డి కి అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్య క్రమములో ఎంపీపీలు అదవి వెంకట కృష్ణ మోహన్, పెద్దిరెడ్డి శ్రీరామ దుర్గ ప్రసాద్, చందన ఉమామహేశ్వరరావు, కైకలూరు మండల వ్యవసాయ మార్కెట్ అధ్యక్షురాలు దండే పుష్పలత, సర్పంచ్ దానం మేరి నవరత్న కుమారి పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

